
Pubilshed from Kakinada
PRGI NO : APTEL/25/A1471

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




కాకినాడ KAKINADA | సంపుటి : 01 | సంచిక : 268 | గురువారం | నవంబర్ 13, 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ
Vol.No : 01 | Issue No :268 | Thursday | 13 November 2025 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## ముస్తాబైన విశాఖ..
# మారబోతున్న భవితవ్యం



### సముద్ర తీరాన సీఐఐ సమ్మిట్

- సదస్సు వేదికగా సమావేశాలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- ఈనెల 14, 15 తేదీల్లో ఏపీ ప్రభుత్వం
- సీఐఐ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహణ
- దేశ, విదేశాల నుంచి హాజరు కానున్న వివిధ సంస్థల ప్రతినిధులు
- పెట్టుబడిదారులతో భేటీ కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- నాలుగు రోజుల పాటు విశాఖలోనే సీఎం చంద్రబాబు
- ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా సదస్సుకు భారీ ఏర్పాట్లు
- రాష్ట్రంలో పెట్టుబడులు, యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా భాగస్వామ్య సదస్సు
- ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చేతుల ఎల్లుండి ప్రారంభం కానున్న సదస్సు




**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :** రాష్ట్ర ప్రభుత్వం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (CII) సంయుక్తంగా నిర్వహిస్తున్న 30వ 'సి.ఐ.ఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్-2025' కోసం విశాఖ సన్నద్ధం అయ్యింది. సదస్సు ను విజయవంతంగా నిర్వహించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తునారు. అందుకు తగినట్టుగా అధికార యంత్రాగాన్ని సన్నద్ధం చేశారు. 'ఇన్వెస్ట్ ఇన్ ఆంధ్రప్రదేశ్' అనే సందేశాన్ని ఈ సమ్మిట్ ద్వారా ప్రపంచానికి చాటి చెప్పాలని ముఖ్యమంత్రి సంకల్పించారు. గ్రీన్ ఎనర్జీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, స్పేస్, డిఫెన్స్, టూరిజం రంగాల్లో భారీగా పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు విశాఖపట్నంను భారత తూర్పు తీరంలో గ్లోబల్ ట్రేడ్ గేట్‌వే గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు.

2 లో



### ఢిల్లీ పేలుడు బాధితుల్ని పరామర్శించిన మోడీ

**ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ :** సోమవారం ఎర్రకోట సమీపంలో సంభవించిన భారీ పేలుడు 13 మంది చనిపోయారు. 20 మందికి పైగా గాయాలపాలయ్యారు. ఈ పేలుడులో గాయాలైన వారు ఢిల్లీలోని లోక్‌నాయక్ జైప్రకాశ్ నారాయణ్ (ఎల్ఎన్‌జిపి) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

- మిగతా 2లో..



### మాదకద్రవ్యాలు వద్దు.. జీవితమే ముద్దు

- మత్తులో యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు
- అభ్యుదయ సైకిల్ ర్యాలీలో మూడు కిలోమీటర్లు సైకిల్ తొక్కిన హెూం మంత్రి
- మన భవిష్యత్ -మన చేతుల్లోనే ఉందిహెూం మంత్రి అనిత

**ప్రజాభూమి ప్రతినిధి,పాయకరావుపేట:** మాదకద్రవ్యాల నిర్మూలన కోసం విశాఖపట్నం రేంజ్ పరిధిలోని ఐదు జిల్లాల్లో అభ్యుదయం సైకిల్ ర్యాలీని పోలీసులు నిర్వహించారు. పాయకరావుపేటలో సైకిల్ ర్యాలీని హెూం మంత్రి అనిత ప్రారంభించారు.

- మిగతా 2లో..

### రాష్ట్ర గవర్నర్‌కి ఆత్మీయ స్వాగతం

**ప్రజాభూమి ప్రతినిధి, కర్నూలు :** కర్నూలు జిల్లా పర్యటనలో భాగం గా ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ కి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ కి బుధవారం ప్రజా ప్రతినిధులు ఆత్మీయ స్వాగతం పలికారు. విజయవాడ ఇంటర్నేష నల్ ఎయిర్పోర్ట్ నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరి కర్నూలు ఎయిర్పోర్ట్ కి ఉదయం 11



గంటలకు విచ్చేసిన గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి లు కర్నూలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ కర్నూలు ఎయిర్పోర్ట్ నుండి రాయలసీమ యూనివర్సిటీకి బయలుదేరారు.



### డిఎంకె పార్టీపై విజయ్ విమర్శలు

**ప్రజాభూమి ప్రతినిధి, చెన్నై :** తమిళగ వెట్రి కజగం (టివికె) పార్టీ అధ్యక్షుడు విజరు పరోక్షంగా తమిళనాడు సిఎం స్టాలిన్‌పై విమర్శించారు. అధికార పార్టీ డిఎంకె తన పార్టీపై నిరాధార ఆరోపణలు చేస్తోందని విజయ్ మండిపడ్డారు.

'ఇటీవలి కాలంలో ప్రజలు తిరస్కరించబడే అంచును ఉన్న ఒక రాజకీయ పార్టీ అపవాదులను వ్యాప్తి చేసే రాజకీయాలను ఆశ్రయించింది. నేను ఏ పార్టీ గురించి ప్రస్తావిస్తున్నానో మీకు తెలుసా? ఇతరులను అవమానించడం తన ప్రధాన రాజకీయ సూత్రంగా చేసుకున్న ఏకైక రాజకీయ పార్టీ అదే అయినప్పుడు దాని పేరు చెప్పాల్సిన అవసరం ఉందా? ఈరోజుల్లో వారి ఏకైక లక్ష్యం టివికెని విమర్శించడం'

2 పేజీలో..

### విద్యలో సంస్కరణలు జరగాలి

**డిగ్రీలతోపాటు నైపుణ్యాలపై యువత దృష్టి సారించాలి**

- స్కిల్ అంతరాలను భర్తీచేసేందుకే ఏపీలో నైపుణ్య గణన
- ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్ లక్ష్యం
- పెట్టుబడుల సదస్సులో మరో ఖ120 డాలర్ల పెట్టుబడులు
- సీఐఐ - విట్ ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ లో మంత్రి లోకేష్



**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :** భారతదేశం త్వరలోనే ఖ5 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థకు చేరుకుంటుంది, దేశాన్ని ఖ30 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దాలన్నది ప్రధాని నరేంద్ర మోడీ విజన్, ఆ లక్ష్యాన్ని వేగంగా చేరుకోవడానికి ఉన్నత విద్యారంగంలో సంస్కరణలు చేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సీఐఐ సదరన్ రీజియన్ - విట్ ఏపీ సంయుక్తంగా అమరావతిలో నిర్వహించిన హయ్యర్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ - 2025కు మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

- మిగతా 2లో..

### మంచిని చూడండి

**కులం, మతం, ప్రాంతం వద్దు**



- 2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిల్లు
- వచ్చే ఉగాది రోజున 5.90 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తాం
- ఇల్లు లేని పేదల గుర్తింపు ప్రక్రియ డిసెంబర్ 1వ తేదీ నాటికి పూర్తి
- ఇళ్ల నిర్మాణం నిమిత్తం ముస్లింలకు అదనంగా రూ. 50 వేలు
- గత పాలకులు ఇళ్లను రద్దు చేశారు..బిల్లులు పెండింగ్ పెట్టారు
- అన్నమయ్య జిల్లా, దేవగుడిపల్లె ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల గృహప్రవేశాలు.. వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం
- దేవగుడిపల్లిలో లబ్ధిదారులతో కలిసి సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి

వివరాలు లోపల పేజీలో

### ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా గృహప్రవేశ వేడుకలు

- తొండవాడ ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో పులివర్తి సుధా రెడ్డి చేతుల మీదుగా గృహప్రవేశం
- రాష్ట్ర వ్యాప్తంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా నిర్మించిన 3 లక్షల ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలు
- ముఖ్య అతిథిగా పులివర్తి సుధా రెడ్డి





**ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి (తురక అమరనాథ్) - తిరుపతి**
చంద్రగిరి మండలం పరిధిలోని తొండవాడ ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మంజూరైన ఇండ్లను బుదువారం గృహప్రవేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అందజేశారు. ముందుగా స్థానిక ప్రజలు, లబ్ధిదారులు, అధికారులు, కూటమి నాయకులు సుధా రెడ్డిని ఘనంగా సత్కరించి ఘన స్వాగతం పలికారు.

2 లో

# ప్రజాభూమి

గురువారం, నవంబర్ 13, 2025




# సంపాదకీయం

## ఉగ్రమూకల ఏరివేత తక్షణ కర్తవ్యం !



ఉగ్రవాదులను అణచివేయడంలో కఠినంగా వ్యవహరించాల్సిందే. అలాంటి వారిని ఏరిపారేయాల్సిందే. ఇంతకాలం పాక్ నుంచి ఉగ్రవాదులు వచ్చి దాడులు చేస్తూ ఉండేవారు. సరిహద్దుగుండా వచ్చి దాడులకు తెగించేవారు. తాజాగా ఢిల్లీ ఎర్రకోట ఘటనతో ఇక్కడి వారినే ఎంపిక చేసుకుని శిక్షణ ఇస్తున్నట్లుగా తేలిపోయింది. ఇలాంటి ఉగ్రవాద సంస్థలను గుర్తించి వాటిని లేపేయాలి. అలాగే ఇక్కడ ఉగ్రవాదులుగా తయారవుతున్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిని ఖండఖండాలుగా నరికి కాకులకు గద్దలకు వేయాలి. అమయాకుల ప్రాణాలు తీస్తున్న వారు ఎవరైనా నడిరోడ్డుపై ఉరితీయాల్సిందే. ఎందుకంటే ఎర్రకోట పేలుడు ఘటనతో పాటు, ఫరీదాబాద్ వ్యవహారంలో మనదేశానికి చెందిన వారే ఉండడం, అందులో ఓ లేడీ డాక్టర్ కూడా ఉండడం ఆందోళన కలిగించే విషయం. పాక్‌లోని ఉగ్రమూకలకు నాయకత్వం వహిస్తున్న వారు ఇక్కడి వారిని ఇస్లామిక్ టెర్రరిజంలోకి లాగి విధ్వంస రచన చేస్తున్నారు. ఇలాంటి వారిని గుర్తించి అంతమొందించాల్సిందే. ఇక్కడ చట్టం ముందు నిలబెడతామంటే కదురదు. ఇలాంటి వారికి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి వెనువెంటనే ఉరితీతలు అమలు చేయాలి. అప్పుడే ఉగ్రమూకల్లో చేరాలనుకునే వారికి భయం కలుగుతుంది. పహల్గామ్ హత్యాకాండ తరవాత పాక్‌పై దాడి చేసి ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసినా వారిలో మార్పు కానరావడం లేదు. సరికదా మరింతగా రెచ్చి పోతున్నారన డానికి తాజా ఎర్రకోట పేలుడు ఘటనను చూడాలి. ఢిల్లీలో చోటుచేసుకున్న ఈ దురాగతం వెనుక కశ్మీర్ నుంచి వచ్చిన ఉగ్రవాదుల హస్తం ఉన్నదని తేలింది. ఈ ఉగ్రవాద సంఘటన సాయంత్రం జరిగితే ఆ సమయానికి కొద్ది గంటలముందే ఢిల్లీ సరిహద్దుల్లోని ఫరీదాబాద్‌లో రెండు ఇళ్లపై భద్రతాబలగాలు దాడి చేసి అక్కడ 2900 కిలోల పేలుడు సామగ్రి, రైఫిళ్లు, పిస్టళ్లు స్వాధీనం చేసుకు న్నాయి. ఈ రెండు సంఘటనల వెనుక పాకిస్థాన్‌లో ఉన్న అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలు జైషే మహమ్మద్, అన్సర్ ఘజ్వవత్ ఉల్ హింద్ ప్రమేయం ఉన్నదని తేలింది. అయితే ఇందులో కశ్మీర్‌కు చెందిన విద్యాధికులైన వైద్యులు ఉగ్రవాదులుగా ప్రత్యక్షమయ్యారని హోంశాఖ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇది ఆందోళన కలిగించే విషయం. ఈ క్రమంలో ఆపరేషన్ కగార్ లాంటిదే కశ్మీర్‌లో చేపట్టాలి. నిరంతరం అక్కడ ఇల్లిల్లూ గాలించాలి. నిఘా పెంచాలి.

1999లో భారత విమానం హైజాక్‌కు గురైన తర్వాత భారత్ విడుదల చేసిన ఉగ్రవాది మసూద్ అజర్ స్థాపించిన సంస్థే జైషే మహమ్మద్ ద్వారా మసూద్ అజర్ పాకిస్థాన్ నుంచి భారత్ వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తూనే ఉన్నాడు. 2001లో పార్లమెంటు పైన, 2019లో పుల్వామాలో సైనికులు ప్రయాణిస్తున్న బస్సుపైన దాడుల వెనుక మసూద్ హస్తం ఉన్నది. అతడి ఉగ్రవాద చర్యల పాక్ ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తోంది. ఇప్పుడు ఆయన సోదరి సదియా సైతం మహిళా విభాగాన్ని నెలకొల్పి ఉగ్రవాద మహిళలను మన దేశంలో ప్రవేశపెట్టిందని వార్తలు వస్తున్నాయి. ఇందుకు తాజా ఉదాహరణ మనవద్ద ఓ మహిళా డాక్టర్ పట్టుబడడమే. అంతేగాకుండా ఉగ్రవా చర్యలకు ఆమె విరాళాలు సేకరించడం కూడా ఆందోళన కలిగిస్తోంది. పహల్గామ్ సంఘటన తర్వాత కూడా జమ్మూ కశ్మీర్‌లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగుతున్నాయనడానికి తాజా ఘటనే నిదర్శనం. కాశ్మీర్ నుంచి ఉగ్రవాదులు పేలుడు సామగ్రిని భారీ ఎత్తున సరఫరా చేయగలుగుతున్నారని ఎర్రకోట, ఫరీదాబాద్ సంఘటనలు నిరూపిస్తున్నాయి. ఢిల్లీ, ముంబై, గుజరాత్‌తో పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ జారీ చేశారు. అప్రమత్తంగా ఉండాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సందేశం పంపారు. దేశ వ్యాప్తంగా అనేక రైల్వే స్టేషన్లలో తనిఖీలు కూడా ప్రారంభ మయ్యాయి. మన భద్రతా దళాలు గతంలో కంటే ఎక్కువగా గూఢచార సమాచారం సేకరించి అనేక మంది ఉగ్రవాదులను హతమార్చి, ఎన్నో దాడులు చేస్తూనే ఉన్నాయి.అయినా ఉగ్రమూకులు చెలరేగిపోతూనే ఉన్నాయి. ఈ ఘటన తరవాత ఎవర్నీ వదిలి పెట్టబోమని భూటాన్ పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి మోడీ ప్రకటించారు. హోంమంత్రి అమిత్ షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా అత్యసవర సమీక్షలు చేసి గట్టిగానే హెచ్చరికలు చేశారు. మంగళవారం ఉదయం నుంచి అమిత్ షా, ఎన్ఐఏ అధికారులు, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సమావేశాలు నిర్వహించారు. ఉగ్రవాద దాడుల్లో సైనికులు, ప్రజలు మరణించినప్పడల్లా ఇలాంటి భద్రతా సమావేశాలు జరుగుతూనే ఉంటాయి. ఉగ్రవాదుల్ని వదిలిపెట్టబోమని మన నేతలు హెచ్చరికలు జారీ చేస్తూనే ఉంటారు. అయితే భారత్‌లో పాక్ ఉగ్రవాదానికి అడ్డుకట్ట వేయడంలో ఎలాంటి మీనమేషాలు లెక్కించరాదని ప్రజలు కోరుకుంటున్నారు. పాక్‌పై గతంలో ఆపరేషన్ సిందూర్ అర్ధంతరంగా నిలిపి వేయడంపైనా ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. పహల్గామ్ సంఘటన తర్వాత భారత పాకిస్తాన్‌ల మధ్య నాలుగు రోజుల పాటు యుద్ధం లాంటి దాడి జరిగింది. యుద్ధం తీవ్రమవుతున్న దశలో అనూహ్యం గా కాల్పుల విరమణ జరిగింది. కాల్పుల విరమణ తర్వాత ప్రధాని మోదీ దేశ ప్రజలనుద్దేశించి అత్యంత కీలకమైన ప్రకటన ఒకటి చేశారు. 'భారతదేశం తన సైనిక చర్యను కేవలం తాత్కాలికంగా నిలిపివేసింది. భవిష్యత్‌లో పాకిస్తాన్ ఎటువంటి దాడి చేసినా భారత్ తిరిగి తీవ్రమైన ప్రతీకారం తీర్చుకుంటుంది. ఎవరి ప్రమేయం లేకుండా భారత్ స్వంత నిర్ణయం తీసుకుని పాక్‌కు బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. అణు హెచ్చరికలతో బెదరించలేరని కూడా అన్నారు. తాజాగా రాజధాని ఢిల్లీలోనే పాక్ ప్రేరిత ఉగ్రవాదులు దాడులు చేశారు. కాబట్టి ఎలాంటి చర్యలు ఉంటాయన్న విషయంలో ప్రజల్లో చర్చ సాగుతోంది. అందువల్ల ఉగ్రవాదులకు బుద్ధి చెప్పే విషయంలో కఠిన వైఖరితోనే ఉండాలి. భారత్ గడ్డపై ఉగ్రవాద చర్యలకు పాల్పడితే అంతే సంగతులు అన్న హెచ్చరిక ఉండాలి. భారత్‌తో పెట్టుకోలేమని గట్టిగా బుద్ధి చెబితే తప్ప ఈ రాక్షసకాండ ఆగదు. పాక్ విషయంలో మనం నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిందే. ఇస్లామిక్ తీవ్రవాదంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిందే.

## ముస్తాబైన విశాఖ.. మారబోతున్న భవితవ్యం



విశాఖలోని ఆంధ్ర విశ్వ విద్యాలయ ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా సదస్సు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ %-% ఇండియాస్ రోడ్ మ్యాప్ టు వికసిత్ భారత్-2047' థీమ్‌తో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. 100కి పైగా విదేశీ ప్రతినిధులు పాల్గొనే అవకాశంతో పాటు పెట్టుబడులకు సంబంధించి 30కి పైగా అవగాహనా ఒప్పందాలు జరగనున్నాయి. బుధవారం నుంచి సదస్సు ముగిసే శనివారం వరకు వివిధ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అవుతారు. రాష్ట్రంలో ప్రాంతాల వారీగా వివిధ రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి ఈ వేదిక నుంచి వారికి వివరించనున్నారు. అలాగే రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్రధాన థీమ్ సెషన్లు నిర్వహిస్తారు. పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

**నవంబర్ 12, బుధవారం :** బుధవారం ముఖ్యమంత్రి విశాఖ చేరుకున్న అనంతరం భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ అమిత్ కళ్యాణితో సమావేశం అవుతారు. తర్వాత భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సీఐఐ ప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షిస్తారు.

**నవంబర్ 13, గురువారం :** గురువారం విశాఖలోని నొవటెల్‌లో 'పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ ఇండియా యూరప్ కోపరేషన్ ఫర్ సస్టెయినబుల్ గ్రోత్' అంశంపై జరిగే ఇండియా యూరోప్ బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. గ్రీన్ షిఫ్ట్, సస్టైనబుల్ ఇన్నోవేషన్, యూరోపియన్ పెట్టుబడులపై చర్చలు జరుపుతారు. మధ్యాహ్నం తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతినిధులతో ముఖ్య భేటీలు ఉన్నాయి. ఎస్పీపీ పంప్స్ లిమిటెడ్, రెన్యూ పవర్, బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్, మురుగప్ప గ్రూప్, జూల్ గ్రూప్, హీరో ఫ్యూచర్ ఇంజినీర్స్ ప్రతినిధులతో సీఎం సమావేశమై చర్చిస్తారు. సాయంత్రం 'వైజాగ్ ఎకనమిక్ రీజియన్' కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 'స్పెషల్ మీటింగ్ ఆఫ్ సీఐఐ నేషనల్ కౌన్సిల్'కు హాజరవుతారు.

**నవంబర్ 14, శుక్రవారం :** శుక్రవారం 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సును భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించనున్నారు. ఏపీ పెవిలియన్ ప్రారంభోత్సవంలో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ కూడా పాల్గొంటారు. యూసుఫ్ అలీ, బాబా కళ్యాణి, కరణ్ అదానీ వంటి విశిష్ట అతిథులు దీనికి హాజరు కానున్నారు. సదస్సు ప్రారంభ కార్యక్రమం తర్వాత 'టెక్నాలజీ, ట్రస్ట్, ట్రైడ్' సెషన్ జరగనుంది. మధ్యాహ్నం జరిగే 'ఏఐ ఫర్ వికసిత్ భారత్' సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. ఆర్టిఫీషియల్ ఇంటిజెన్స్ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధికి ఏ విధంగా దోహద పడుతుందో సీఎం తన ప్రసంగంలో వివరిస్తారు. సింగపూర్ నుంచి విజయవాడకు నేరుగా విమాన సర్వీసులు నడిపేలా రాష్ట్ర ప్రభుత్వం సింగపూర్ ప్రతినిధులతో ఒప్పందం చేసుకోనుంది. సాయంత్రం రాష్ట్ర ఆర్థిక శాఖ నిర్వహించే 'రీఇమేజినింగ్ పబ్లిక్ ఫైనాన్స్ సమ్మిట్'లో సీఎం పాల్గొంటారు. సంజీవ్ గోయింకా గ్రూప్ వైస్ చైర్మన్‌తో సమావేశమై అనంతరం విశాఖలో లులూ నిర్మించే నూతన మాల్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారు. రాత్రికి వివిధ కంపెనీలు ప్రభుత్వ ప్రతినిధులు, ఆహ్వానితుల గౌరవార్థం ఇచ్చే గాలా డిన్నర్‌లో పాల్గొంటారు.

**నవంబర్ 15, శనివారం :** సదస్సు రెండో రోజు శనివారం... ఉదయం బ్లూమ్‌బెర్గ్ మీడియా ఇంటరాక్షన్‌లో సీఎం పాల్గొంటారు. తర్వాత రేమండ్, శ్రీసిటీ, ఇండోసోల్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. అలాగే... బహ్రెయిన్, న్యూజిలాండ్, కెనడా, జపాన్ ప్రతినిధులతో భేటీ అవుతారు. మధ్యాహ్నం వరల్డ్ ఎకనమిక్ ఫోరానికి చెందిన 'సెంటర్ ఫర్ ఫ్రంటయిర్ టెక్నాలజీస్'ను ప్రారంభిస్తారు. అనంతరం గూగుల్ సంస్థ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం ఎవోయూల మార్పిడి కార్యక్రమం నిర్వహించనున్నారు. సదస్సు చివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహిస్తారు. భాగస్వామ్య సదస్సుతో సాధించిన ఫలితాలను వివరిస్తారు.

**రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు అవకాశం :** సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించడం ద్వారా రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వస్తాయని, ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు జరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ సదస్సును విజయవంతం చేసేందుకు ఇప్పటికే సింగపూర్, యూఏఈ, యూకే వంటి దేశాల్లో పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తూ ముఖ్యమంత్రి రోడ్ షోలు, పర్యటనలు నిర్వహించారు. అటు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా పలువురు ఇతర మంత్రులు దేశ, విదేశాల్లో పెట్టుబడుల కోసం పలు సంస్థల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారు. భాగస్వామ్య సదస్సు ద్వారా పెద్ద ఎత్తున పరిశ్రమలు రాష్ట్రంలో ఏర్పాటుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది.

## ఢిల్లీ పేలుడు బాధితుల్ని పరామర్శించిన మోడీ

ప్రధాని మోడీ భూటాన్ పర్యటన ముగించుకుని భారత్‌కి బుధవారం తిరిగి వచ్చారు. ఆయన స్వదేశానికి తిరిగి రాగానే ఢిల్లీ పేలుళ్లలో క్షతగాత్రుల్ని వారిని పరామర్శించేందుకు ఎల్ఎన్‌జిపి ఆసుపత్రికి వెళ్లారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితి వైద్యులు మోడీకి వివరించారు.

## డిఎంకె పార్టీపై విజయ్ విమర్శలు

అని విజరు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో డిఎంకెను విమర్శిస్తూ విజయ్ పోస్టు చేశారు.

డిఎంకె రాజకీయాలపై తమ పార్టీ ఇంకా పూర్తి స్థాయి విమర్శలను ప్రారంభించనప్పటికీ.. అధికార పార్టీ మాత్రం.. టివికెపై నిరాధారమైన ఆరోపణలు చేస్తోందని విజరు అన్నారు. ప్రజలను మోసం చేయడానికి తమిళ భాష, తమినాడు, తమిళ గుర్తింపును తమ సైద్ధాంతిక సూత్రాలుగా ప్రకటించారు. వారు అధికారంలో లేనప్పుడు తమిళ భాష, తమిళుల గురించి మాట్లాడతారు. వారు అధికారంలోకి వచ్చిన తర్వాత అధికార స్థానాల్లో స్థిరపడతారు. వారు రాజ్యాంగపరమైన ప్రయోజనాల్ని పొందుతూనే దాని పరిమితులను నిందిస్తారు. రాష్ట్రానికి అలా చేయడానికి అధికారం లేదని నిరాధారమైన సాకుతో వారు కుల ఆధారిత సర్వే నిర్వహించకుండా తప్పించుకున్నప్పుడు, సామాజిక న్యాయం పట్ల వారి నిబద్ధత ఎక్కడికి పోయింది? అని విజయ్ డిఎంకె పార్టీ అధినేత స్టాలిన్‌ను ప్రశ్నించారు. డిఎంకె నేతలు పెరియార్, అన్నాదురై ఆదర్శాలను మరచిపోయి.. ఇప్పుడు లౌకిక సామాజిక న్యాయ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న టివికెను నిరాశతో సైద్ధాంతికంగా బలహీనమైనదిగా పిలుస్తారు అని విజరు మండిపడ్డారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా జరిగిన నిరసన కార్యక్రమంలో కూడా అధికారపార్టీ టివికెను విమర్శించాలనే ఉద్దేశంతో ఉన్నారని ఆయన ఆరోపించారు. డిఎంకె పాలనా వైఫల్యాలను ప్రజల ముందు బయటపెడ8తూనే ఉంటాం. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ అపవాదులకు ప్రజల నిజమైన శక్తి ఏమిటో తెలుసుకునేలా చేస్తాము అని విజయ్ అన్నారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా గృహప్రవేశ వేడుకలు







**పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ**

కార్యక్రమంలో పులవర్తి సుధారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది అని మన ఎమ్మెల్యే పులివర్తి నాని గెలుపొందిన నాటి నుంచి నియోజకవర్గ అభివృద్ధికోసం రాత్రింబవళ్లు కృషి చేస్తున్నారు అని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు ఇవ్వడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు. అంతేకాకుండా, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఇళ్లు లేని కుటుంబాలకు పక్కా ఇళ్లు మంజూరు చేయడం ద్వారా లక్షలాది కుటుంబాలకు స్థిర నివాసం కల్పిస్తున్నామన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ అభివృద్ధికి 12 కోట్ల రూపాయల వ్యయంతో 40 అడుగుల వెడల్పు రోడ్లు ఇరువైపుల కాలువలు ఏర్పాటు చేసినట్లు సుధా రెడ్డి తెలిపారు. స్థానికులు స్టోర్ బియ్యం, పింఛన్లు, వీధిలైట్లు వంటి సమస్యలను వివరించగా, ఆమె వెంటనే స్పందించి అధికారులను సంప్రదించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీల అభివృద్ధి కొరకు ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించినట్లు తెలిపారు. అంతే కాకుండా ఆధార్ కార్డుల్లో అడ్రస్ మార్పు చేసుకుంటే ప్రభుత్వ పథకాలు మీ ఇంటి వద్దకే సులభంగా అందుతాయని ప్రజలకు సూచించారు. కొత్తగా ఏర్పడిన హౌసింగ్ కాలనీ కావడంతో విడతల వారీగా అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గత వైసిపి ప్రభుత్వం కాలంలో ప్రభుత్వ భూములను అన్యాయంగా కుంటలు, కాలువలు, ప్రభుత్వ భూములు ఆక్రమించారు. ప్రభుత్వ భూములు లేకపోవడంతో పలు ఫ్యాక్టరీలు నియోజకవర్గం నుండి తరలిపోయాయని ఆమె పేర్కొన్నారు. గార్మెంట్ ఫ్యాక్టరీ ఉంటే వందల మందికి ఉపాధి లభించేది. కానీ పూర్వ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా చంద్రగిరి అభివృద్ధి ఆగిపోయింది అని విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ చంద్రగిరిని పరిశ్రమల కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తున్నారని ఆమె వివరించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని ఎప్పటికప్పుడు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లతో చర్చించి చంద్రగిరి అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నట్లు సుధా రెడ్డి తెలిపారు. అధికారులు పలు సమస్యలను మానవత్వంతో పరిష్కరించాలని, ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వమే నిజమైన ప్రజా ప్రభుత్వం. అధికారులు, నాయకులు ప్రజలకు సేవ చేయడమే తమ బాధ్యతగా పనిచేయాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు వద్దు జీవితమే ముద్దు

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పాల్గొన్నారు.

విశాఖపట్నం రేంజ్ పరిధిలోని అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో మొత్తం 30 రోజుల పాటు, సుమారు 800 కిలోమీటర్లకు పైగా సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా అవగాహన కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాయకరావుపేటలో విద్యార్థులతో ఫ్లాష్‌మాబ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంతగానో అలరించింది. 'మాదకద్రవ్యాలు వద్దు - జీవితమే ముద్దు' అంటూ ఫ్లాష్‌మాబ్‌లో విద్యార్థులు పిలుపునిచ్చారు. విద్యార్థులతో మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు హెూం మంత్రి అనిత. అనంతరం మంత్రి స్వయంగా గౌతమ్ థియేటర్ నుండి సైకిల్ తొక్కి ర్యాలీలో పాల్గొని శ్రీప్రకాశ్ కాలేజ్ వరకు నడిపారు. స్థానిక ప్రజలు, విద్యార్థులు అడుగడుగునా ర్యాలీకి హర్షధ్వానాలు చేశారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ ఎన్డియే ప్రభుత్వంలో గంజాయిపై ఉక్కుపాదం మోపామని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వంలో ఈగల్ అనే ఒక వ్యవస్థను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు చట్టాలపై అవగహన కల్పించాలని సూచించారు. గంజాయి మత్తులో యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని మార్గనిర్దేశం చేశారు. మన భవిష్యత్ - మన చేతుల్లోనే ఉందన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం విశాఖపట్నం రేంజ్ పరిధిలోని ఐదు జిల్లాల్లో సైకిల్ ర్యాలీ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని చెప్పుకొచ్చారు. యువత భవిష్యత్ చాలా ముఖ్యమని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ఎన్డీపీఎస్ యాక్ట్ కఠినంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం పోలీస్ శాఖ ఎంతో కృషి చేస్తోందని ప్రశంసించారు. డ్రగ్స్‌పై ఏపీలో నిఘా పెరిగిందని.. కఠినతరమైన శిక్షలు, చట్టాలు ఉన్నాయని హెచ్చరించారు. గంజాయి రవాణా చేసిన, గంజాయి సేవిస్తున్నా వెంటనే 1972 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. సమాచారం అందగానే పోలీసులు వస్తారని, చట్టపరంగా చర్యలు తీసుకుంటారని హెూంమంత్రి వంగలపూడి అనిత అన్నారు.

## విద్యలో సంస్కరణలు జరగాలి

ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... భారతదేశాన్ని $5 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు ఉన్నత విద్యను పునః రూపకల్పన చేయడం" అనే థీమ్ తో కాంక్లేవ్ ఏర్పాటుచేశారు, ఈ అంశంపై నేను ఏకీభవించడం లేదు, భారత్ త్వరలోనే $5 ట్రిలియన్ ఆర్థిక లక్ష్యాన్ని చేరుకుంటుంది, $30 ట్రిలియన్ డాలర్ ఎకానమీకి ఎలా చేరుకోవాలన్నదే ఇప్పుడు మన ముందున్న ప్రశ్న. మానవవనరులు, మేధోసంపద లేకుండా ఆర్థికవృద్ధి సాధ్యం కాదు. ఈ మహెూన్నత లక్ష్యఛేదనకు ఉన్నతవిద్యా రంగం వ్యూహాత్మక మూలస్థంభం.

**ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు లక్ష్యం :** గత 17నెలల్లో స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాల కారణంగా ఏపీకి $120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి. త్వరలో జరగబోయే పెట్టుబడుల సదస్సులో మరో $120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రానున్నాయి. 2029 నాటికి ట్రిలియన్ డాలర్ పెట్టుబడులు మా లక్ష్యం, రాష్ట్రాలు బలంగా ఉంటే దేశం బలోపేతమవుతుంది. రాష్ట్రాలు పోటీ పడితే భారతదేశం గెలుస్తుంది. పెట్టుబడుల ఆకర్షణకు వేగం ముఖ్యం. మనం మార్పులను అందరికంటే ముందుగా స్వీకరించాలి. అమరావతిలో రాబోయే మూడేళ్లలో మీరంతా అద్భుతాలను చూడబోతున్నారు. యువత కలల సాకారానికి చిత్తశుద్ధితో కృషిచేయాలి. ఏపీలో ఎన్నో ప్రాజెక్టులు గ్రౌండ్ అవుతున్నాయి. కరిక్యులమ్ మార్పులు అంత ఈజీకాదు, అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా ఉన్నత విద్యారంగంలో మార్పు అనివార్యం. ఆ దిశగా ఉన్నత విద్యారంగంలో సంస్కరణల అమలుకు ఉన్నత విద్యారంగ నిపుణులు కృషిచేయాలి.

**డెమొగ్రాఫిక్ డివిడెండ్ మన సొంతం :** భారత జనాభాలో 54 శాతం మంది 25 సంవత్సరాలలోపు వయస్కులు ఉన్నారు. ప్రపంచంలోనే అత్యంత బలీయమైన యువశక్తి మనకు మాత్రమే సొంతం, ఇది మనకు డెమోగ్రాఫిక్ డివిడెండ్. అయితే యువతను భవిష్యత్తుకు అవసరమైన విద్య, ఉద్యోగ యోగ్యమైన ప్రతిభావంతులుగా తీర్చిదిద్దినపుడే వారు మనకు వాస్తవిక డివిడెండ్ అవుతారు. భారతదేశపు పని యోగ్య జనాభాలో కేవలం 34.7 శాతం మందికి మాత్రమే అధికారిక నైపుణ్య శిక్షణ ఉంది. దక్షిణ కొరియాలో 96%, జపాన్‌లో 80%, జర్మనీ 75% తో పోలిస్తే భారత్ లో చాలా తక్కువ. మన ఉన్నత విద్యలో గ్రాస్ ఎన్ రోల్ మెంట్ రేషియో కేవలం 28.4 శాతం మాత్రమే ఉంది.



**నైపుణ్యాలపై దృష్టి సారించాలి :** ఆర్థిక సర్వే 2023-24 ప్రకారం మన గ్రాడ్యుయేట్లలో కేవలం 51 శాతం మాత్రమే ఉద్యోగయోగ్యులు. ఇది మేధస్సు లోపం కాదు. మనం బోధించే అంశాలు, మార్కెట్ అవసరాల మధ్య అసమతుల్యత దీనికి ప్రధాన కారణం. మన ఉన్నత విద్యాసంస్థల్లో 3-4 సంవత్సరాల కోర్సులు పూర్తిచేసినా ఉద్యోగావకాశాలు రావడంలేదు. కానీ అమీర్ పేటలో కోచింగ్ సెంటర్లు కేవలం 3-4 నెలల శిక్షణతోనే అవకాశాలు కల్పిస్తున్నాయి. ఈ అంతరాన్ని భర్తీచేసేందుకు ఉన్నత విద్యారంగంలో ప్రాథమికంగా మార్పురావాలి. యువత డిగ్రీ పొందడంతోపాటు క్రియాశీల నైపుణ్యాలపై దృష్టిసారించాలి. ప్రస్తుతం మనముందున్న ప్రధాన సవాలు నైపుణ్యలేమి. విద్యారంగం, పరిశ్రమల మధ్య స్థిరమైన అంతరం ఉన్నదనేది కఠోర సత్యం. ఈ సమస్యను అధిగమించేందుకు వేగవంతంగా సంస్కరణలు అమలు చేయాల్సి ఉంది. పరిశ్రమల్లో సాంకేతికతలపై ఫ్యాకల్టీ అధ్యయనం, టెక్నాలజీకి అనుగుణంగా డైనమిక్ కరిక్యులమ్, అభ్యాస అనుభవాన్ని ఇచ్చే స్ట్రక్చర్డ్ ఇంటర్న్‌షిప్‌లు, విద్యార్థులకు మెంటర్‌షిప్, కెరీర్ మార్గదర్శకత్వం వంటివాటిపై దృష్టిసారించాల్సి ఉంది.

**స్కిల్ గ్యాప్ భర్తీకే స్కిల్ సెన్సస్ :** ఆంధ్రప్రదేశ్ లో 16నెలల క్రితం కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్కిల్ సెన్సస్ అనే కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో రాష్ట్రంలోని ప్రతి పౌరుడి ప్రొఫైల్ లోని నైపుణ్యాన్ని అంచనా వేసి, లోటుపాట్లను గుర్తిస్తాం. ఈ కార్యక్రమాన్ని నా సొంత నియోజకవర్గం మంగళగిరి నుంచే ప్రారంభించాం. యువతకు అవసరమైన స్కిల్ ట్రైనింగ్ అందించి పరిశ్రమ అవసరాల మేరకు వర్క్ ఫోర్స్ ను తయారు చేయడమే స్కిల్ సెన్సస్ లక్ష్యం. దీంతోపాటు 'నైపుణ్యం పోర్టల్' పేరిట కృత్రిమ మేధస్సు ఆధారిత డిజిటల్ ప్లాట్‌ఫారాన్ని తయారుచేశాం. త్వరలో ఈ పోర్టల్ ను ప్రారంభించబోతున్నాం. ఇది స్కిల్స్, ఉపాధి మధ్య అంతరాన్ని తొలగించేందుకు ప్రత్యేకంగా రూపొందించబడింది. మన యువత సానుకూల దృక్పథం, క్రమశిక్షణలో ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచారు. ఐటీ రంగంలో ఈరోజు తెలుగువారు ప్రపంచ వ్యాప్తంగా ప్రధాన ఐటి కంపెనీల్లో కీలకస్థానాల్లో ఉన్నారు.

**$ 2.4 ట్రిలియన్ ఎకానమీ మా లక్ష్యం**

ఉన్నత విద్యారంగంలో మార్పును తెచ్చే ఐఐటీ - తిరుపతి, ఐఐఎం - విశాఖపట్నం, ప్రభుత్వ విశ్వవిద్యాల యాలు, ట్రిపుల్ ఐటీలు , VIT-AP వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు ఏపీలో ఉండటం మాకు గర్వకారణం. ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు నెక్స్ట్ జనరేషన్ జాబ్స్, స్టార్టప్స్ కు సిద్ధంగా ఉంది. డేటా సెంటర్లు, క్వాంటమ్, ఇన్నోవేషన్స్ లో ఏపీ ముందు వరుసలో ఉంది. ప్రధాని వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా మేం విజన్ -2047 డాక్యుమెంట్ "స్వర్ణ ఆంధ్ర" తో ముందుకు సాగుతున్నాం. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ను %వి%2.4 ట్రిలియన్ ఆర్థికవ్యవస్థగా తీర్చిదిద్దడం మా లక్ష్యం.

**మార్పునకు 5 అంశాలు కీలకం :** ఈ ప్రయాణంలో విద్యే మూలస్తంభం కాగా, ఐదు రంగాలు పరివర్తన అనుబంధ స్తంభాలు. ఏపీ ఉన్నత విద్యారంగాన్ని నాలెడ్జి అండ్ ఇన్నోవేషన్ హబ్ గా మార్చడానికి ఇవి దోహదపడతాయి. 1.కరిక్యులమ్ టు కెరీర్: పుస్తకాల్లోని పాఠాలే కాకుండా నైపుణ్యం, సమస్య - పరిష్కారాలతో కూడిన విద్యాబోధన. ఇందుకోసం పరిశ్రమతో కలిసి సిలబస్ రూపొందించి, ఉద్యోగాలకు సరిపడా సమతుల్యత సాధించాలి. 2. రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్: ప్రతి యూనివర్సిటీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇంక్యుబేషన్ హబ్‌లు, పేటెంట్ సెల్‌లు, స్టార్టప్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. కనీసం 25 శాతం విశ్వవిద్యాలయ సంస్కరణలు కార్యరూపంలోకి రావాలి. 3. డిజిటల్ భవిష్యత్ నైపుణ్యాలు: ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీ కండక్టర్స్, గ్రీన్ టెక్నాలజీ %డ% రోబోటిక్స్ కోర్సులు విస్తరించాలి. ప్రతి గ్రాడ్యుయేట్ డిజిటల్ నైపుణ్యం కలిగి, ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగాలు సాధించగలిగేలా చూడాలి. 4.అంతర్జాతీయీకరణ: ప్రపంచస్థాయి యూనివర్సిటీలతో పరస్పర డిగ్రీలు, పరిశోధన భాగస్వామ్యాలు ఏర్పాటు చేయాలి. భారతదేశంలో విద్యను సాఫ్ట్ పవర్ ఎగుమతిగా అభివృద్ధి చేయాలి. 5. ప్రాంతీయ సమతుల్యత, వ్యాప్తి: వేగవంతమైన పారిశ్రామికీకరణకు క్లస్టర్ బేస్డ్ విధానాన్ని రూపొందించాలని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. సీఐఐ సదరన్ రీజియన్ చైర్మన్ అశ్విన్ మహాలింగం, విట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జీవీ సెల్వం, ఫస్ట్ జెన్ ఫౌండర్ %డ% సీఈవో ఫిలిప్ ఆస్మస్, ఏపీ ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ కె.రత్నషీలామణి, సిఐఐ ఏపీ వైస్ చైర్మన్ శరణం నరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు పోరుబాట

## జగ్గయ్యపేట లో వైసిపి ప్రజా ఉద్యమ ర్యాలీలో వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధాకర్ బాబు, తన్నీరు నాగేశ్వరరావు

ప్రజాభూమిప్రతినిధి,జగ్గయ్యపేట

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విషయాన్ని కూటమి ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట కొనసాగు తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు టి జె సుధాకర్ బాబు, జగ్గయ్యపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు లు అన్నారు. వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయటానికి నిరసిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జగ్గయ్యపేటలో బుధవారం ప్రజా ఉద్యమ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డి జే సుధాకర్ బాబు ర్యాలీలో పాల్గొన్నారు.మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్సీపీ ప్రజా ఉద్యమం అవగాహన ర్యాలీ చేపట్టడం జరిగిందని వైయస్ఆర్ సీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు.

బుధవారం జగ్గయ్యపేట పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయం నుండి ప్రజా ఉద్యమం ర్యాలీని నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ శ్రేణులతో కలిసి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు టి.జె సుధాకర్ బాబు పాల్గొన్నారు, ఈ ర్యాలీ కోదాడ రోడ్డులోని పార్టీ కార్యాలయం నుండి పాత మున్సిపల్ ఆఫీస్ , నెహ్రూ చౌక్ , కన్యాకుమారి పాన్ షాప్ సెంటర్, సాయిబాబా ఆలయం, ఆర్.సి.యం చర్చి మీదగా తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం జగ్గయ్యపేట తహశీల్దార్ కార్యాలయం నందు అధికారులకు వినతిపత్రం అందజేశారు._ఈ సందర్భంగా నేతలుమాట్లాడుతూ గత ప్రభుత్వంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు 17 మెడికల్ ఈకాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టి, వాటిలో 5 కాలేజీలను వైసీపీ ప్రభుత్వంలోనే ప్రారంభించారన్నారు. తద్వారా 750 ఎంబీబీఎస్ సీట్లను మన విద్యార్థులకు అదనంగా సమకూర్చారని, ప్రజలకు చేరువలో మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వాస్పత్రులను బోధనాస్పత్రులుగా బలోపేతం చేశారన్నారు. ఆ తర్వాత గత ఏడాది చంద్రబాబు గద్దెనెక్కడంతో వైద్య కళాశాలలకు చంద్రగ్రహణం పట్టుకుందని తెలిపారు. లక్ష కోట్ల విలువైన సంపద లాంటి ప్రజల ఆస్తులను పచ్చ కార్పొరేట్ గద్దలకు దోచిపెట్టడం కోసం చంద్రబాబు పీపీపీ పేరుతో కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. దీనిపై వైయస్ఆర్సీపీ ప్రజా ఉద్యమం పేరుతో ఉద్యమ కార్యాచరణ చేపట్టడం జరిగిందని అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న)జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు, కార్యకర్తలు, పార్టీలో వివిధ అనుబంధ విభాగాల నాయకులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## వార్డుల్లో సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి

### మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, అధికారులకు14 వ వార్డు పర్యటనలో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ ఆదేశాలు

ప్రజాభూమిప్రతినిధి, జగ్గయ్యపేట



పట్టణంలోని ప్రతి వార్డులో శానిటేషన్ ,మంచినీటి సరఫరా, వీధిలైట్లు నిర్వహణలో ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని అవసరమైతే మున్సిపల్ శాఖ మంత్రితో మాట్లాడి అదనపు పైపులైను నిధులు కూడా సమకూర్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు.జగ్గయ్యపేట 24వ వార్డులో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తో కలిసి ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వార్డ్‌లోని నీటి సరఫరా, డ్రైనేజ్, లైటింగ్ మరియు పరిశుభ్రత అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ,"ఈ వేసవిలో జగ్గయ్యపేట పట్టణంలోని ఏ ఇంటికీ నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవడంతో నీటి ఎద్దడి తలెత్తలేదని అన్నారు. అవసరమైతే అద నపు నిధులు సమకూర్చి నీటి సరఫరా సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తాము," అని తెలిపారు. అలాగే వార్డ్‌లో అవసరమైన చోట లైట్లు మరియు డ్రైనేజ్ పనులను వెంటనే మంజూరు చేయాలని, అలాగే స్వచ్ఛ జగ్గయ్యపేట లక్ష్యాన్ని కొనసాగించేందుకు సానిటేషన్ పనులను మరింత బలోపేతం చేయాలని సూచించారు.అవసరమైతే మున్సిపల్ మంత్రితో మాట్లాడి అదనపు పైప్‌లైన్ నిధులు కూడా సమకూర్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే రాజగోపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా , వార్డ్ కౌన్సిలర్ శ్రీ సదుపాటి రాజు , మున్సిపల్ కౌన్సి లర్లు, వార్డ్ నాయకులు, మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణారావు, మరియు మున్సిపల్ సిబ్బం ది పాల్గొన్నారు.



## ప్రైవేటీకరణ ఆపేంతవరకు పోరాడుతాం

### - వైసీపీ మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



టిడిపి కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ నుంచి ఆపేంతవరకు పోరాడుతామని వేంపల్లె మండలం వైసీపీ కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి అన్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం పులివెందులలో ప్రైవేటీకరణకు నిరసనగా ప్రజా ఉద్యమ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో 17 నూతన వైద్య కళాశాలల ఏర్పాటుకు మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేశారన్నారు. వీటిలో ఏడింటిని పూర్తి చేసి, ఐదింట్లో తరగతులు కూడా ప్రారంభించారన్నారు. మిగిలిన కళాశాలలను నిర్మాణ దశల్లో ఉంచారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేసేందుకు కుట్ర పన్నిందని, దీనికి అనుకూలంగా పిపిపి విధానాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. వీటికి వ్యతిరేకంగా వైసీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించిందని, అధిష్టానం ఆదేశాల మేరకు ప్రజా ఉద్యమ ర్యాలీ చేపట్టి, సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా గత వైసీపీ ప్రభుత్వం వైద్యం, ఆరోగ్యం, విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించిందన్నారు. కూటమి ప్రభుత్వం అందుకు విరుద్ధంగా కార్యచరణ రూపొందిస్తూ వీటి పట్ల అశ్రద్ధ చూపిస్తోందన్నారు. ప్రైవేటీకరణ ద్వారా పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం, విద్యార్థులకీ వైద్య విద్య దూరమయ్యే అవకాశం ఉందన్నారు. వీటిని వైసీపీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని విరమించు కోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు మునీర్, కావలి క్రిష్ణతేజ, పోతిరెడ్డి శ్రావణ్, పోతిరెడ్డి సుధాకర్, వెంకట్, రమేష్, హనుమంత్, బికారి తదితరులు పాల్గొన్నారు.

## గోవులను వధిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలి

ప్రజాభూమి పోరుమామిళ్ల :

గోవులను వధిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని హిం దు త్వ సంస్థ ప్రతిని ధులు మండిపడ్డాయివిశాఖపట్నం లో జరిగిన సంఘటనలతో భారతదేశంలో ఉన్న ప్రజలు హృద యాలు హిందు త్వ సంస్థల ప్రతినిధులు తల్లడిల్లి పోయా రు. సుబ్రమణ్యం గుప్తా గోవులను గోమాం సముగా తయారుచేసి విదేశాలకు ఎగుమతి చేస్తున్నారని తెలుసుకొని అతని గోడౌన్లను చెక్ చేస్తే 189 టన్నులు గోమాంసం దొరికినది. మన భారత దేశంలో గోవులను గోమాతగా మనం పిలుస్తాము. ఒక సనాతన ధర్మంలో పుట్టిన సుబ్రహ్మణ్యంని కఠినంగా శిక్షించి ఇలాంటి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి అతని కఠినంగ శిక్షించాలని హిందుత్వ సంస్థల ప్రతినిధులు బెల్లంకొండ ఫణి రావు, ఉండేలా శ్రీనివాస్ రెడ్డి, బాల రంగయ్య, రాఘవరెడ్డి, కిరణ్, సుమంత్ రెడ్డి పాల్గొన్నారు.




## వైఎస్ జగన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్సీడిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సురేంద్ర రెడ్డి

### రెడ్ల సమస్యలను జగన్ కు వివరించిన సురేంద్ర రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మాజీ ము ఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని రెడ్డి క మ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి బుధ వారం మర్యాదపూర్వకంగా కలసి పుష్పగు చ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యా ప్తంగా రెడ్డి కమ్యూ నిటీ ఎదుర్కొంటున్న విద్య, ఉపాధి, ఆర్థిక , సామాజిక సమస్యలు, పేద రెడ్డి కుటుంబాల పరిస్థితి, యువతకు అవకాశాల లోపం వంటి అంశాలపై విస్తృతంగా ఆయనతో చర్చించారు. అదేవిధంగా రెడ్డి కమ్యూనిటీ ఐక్యత, సొసైటీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, భవిష్య త్తు ప్రణాళికలు వంటి అంశాలపై కూడా పరస్పర చర్చ చర్చించినట్టు తెలిపారు.ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందిం చి, రెడ్డి కమ్యూనిటీ అభివృద్ధి కోసం తాము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని తెలిపారు.రెడ్డి కమ్యూనిటీ సర్వతోముఖ అభివృద్ధి కోసం సొసైటీ మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి తెలిపారు.





## కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు శ్లాఘనీయం

### కళ్ళే లలిత వీధిలో 48నెలలు నుండి ప్రతి నెల నిత్యాన్నదానం..

### పేదలకు అన్నదానం చేస్తున్న ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వర రావు, కుటుంబ సభ్యులు

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ



పాయకాపురం కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు శ్లాఘనీయమని పలువురు ప్రశంసలు కురిపించారు. అజిత్ సింగ్ నగర్కళ్ళే లలిత వీధిలో 48నెలలు నుండి ప్రతి నెల నిత్యాన్నదానం పేదలకు నిర్వహిస్తున్నామని కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.సింగ్ నగర్ ప్రాంతంలో స్వర్గీయ కళ్ళే లలిత జ్ఞాపకార్థం, కళ్ళే లలిత వీధిలో బుధవారం పేదలకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు, డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మి ,జయదుర్గ,మేఘవాణి పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కళ్ళే నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 48నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. తమకు కలిగిన ఆర్థిక స్థోమత బట్టి పేదలకు ఆహారాన్ని అందజేయడం జరిగిందని అన్నారు.కళ్ళే లలిత బ్రతికి ఉన్న రోజులలో పేదల ఆకలి తీర్చాలని తెలపడం జరిగిందని అందుకే ప్రతి నెల పేదలకు బోజనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.రానున్న రోజులలో కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు ద్వారా పేదలకు మరింత సహాయ సహకారాలు అందిస్తామని ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.ట్రస్ట్ డైరెక్టర్ ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## అనుమతి పొందని గృహ నిర్మాణాలను కూల్చి వేస్తాం

ప్రజాభూమి,పులివెందుల రూరల్



పులివెందుల మున్సిపాలిటీలో గృహాలు నిర్మించే యజమానులు తప్పనిసరిగా మున్సిపల్ అనుమతులు పొందాలని, అనుమతులు పొందకుండా గృహాలు నిర్మిస్తే వాటిని కూల్చివేస్తామని మున్సిపల్ కమిషనర్ రాముడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భవన నిర్మాణ నియమాలు 2017 ను సరళీకరించి, భవన యజమానులు సులభతరంగా ప్లాన్ అనుమతి పొందే అవకాశం కల్పించడం జరి గిందన్నారు.కావున పురపాలక పరిధిలో నిర్మించే భవన యజమానులు ప్రతి ఒక్కరు నిర్మాణాలకి అనుమతి పొందిన తర్వాతనే నిర్మాణము చేపట్టవలెనని, పురపాలక వారి అనుమతి పొందకనే నిర్మాణాలు చేపట్టిన లేదా అనుమతి పొందిన ప్లాన్ కు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలను కూల్చివేయ బడతాయని హెచ్చరించారు. అలాగే అనుమతి లేని లేఔట్ లో ప్లాట్లు కొని, భవన నిర్మాణ అనుమ తులు, బ్యాంకు లోను రాక ఇబ్బందులు పడుతున్న యజమానులు అనధికార లే-అవుట్ల క్రమబద్ధీక రణ పథకము- 2020 ద్వారా అటువంటి ప్లాట్ల ను,లే-అవుట్లను 23.01.2026 లోపు దరఖాస్తు చేసుకొని క్రమబద్ధీకరణ చేసుకోవలని ఆయన కోరారు

## పేదవాడికి వైద్య విద్యను దూరం చేయవద్దు : వెలంపల్లి

### భారీగా పాల్గొన్న వైకాపా శ్రేణులు

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ




ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణ ను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నా కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం నాడు స్థానిక పశ్చిమ నియోజకవర్గ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భవానీపురం బ్యాంక్ సెంటర్ వద్ద నుంచి కోళ్లఫారం రోడ్, ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ మీదగా ఎమ్మార్వో కార్యాలయం వరకు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పశ్చిమ నియోజకవర్గ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పిఎసి సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు నిరసన ప్రదర్శన నిర్వహించి అనంతరం పశ్చిమ మండల ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ పీపీపీ పేరుతో 10 మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని విరమించాలన్నారు. నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలు కూడా పూర్తిచేసి, ప్రభుత్వమే స్వయంగా నిర్వహించాలని డిమాండ్ చేసారు. దేశంలో ఎక్కడా మెడికల్ కాలేజీల్లో పీపీపీ విధానం అనేది లేదన్నారు. ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి అడుగులు వేసిందన్నారు. వైయస్ జగన్ ప్రభుత్వ హయాంలోనే వాటిలో 7 కాలేజీల నిర్మాణం పూర్తి కాగా, 5 కాలేజీల్లో అడ్మిషన్లు కూడా ప్రారంభం అయ్యాయన్నారు. వైద్య విద్య అభ్యసించాలన్న పేద విద్యార్థుల ఆశపై ప్రభుత్వం నీళ్లు జల్లుతుందన్నారు. 50 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఒక్కో మెడికల్ కాలేజీ ఉండగా, ఎకరా రూ.100కే వాటిని ప్రైవేటుకు ధారా దత్తం చేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వ నిర్వాకం వల్ల ఉచిత వైద్య సేవలు దూరమై పేద రోగులు, మెడికల్ సీట్లు కోల్పోయి విద్యార్థులు నష్టపోతున్నారన్నారు.ప్రభుత్వ మెడికల్ కాలేజి రావడం వల్ల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయన్నారు. దీన్ని గట్టిగా నమ్మిన శ్రీ వైయస్ జగన్, రూ.8,480 కోట్ల అంచనా వ్యయంతో ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణం మొదలుపెట్టారని తెలిపారు. కొత్త మెడికల్ కాలేజీల కోసం ఏటా రూ.1000 కోట్ల చొప్పున 5 ఏళ్లు వ్యయం చేస్తే చాలు. <



కానీ, ప్రభుత్వం ఆ దిశలో ఆలోచన చేయకుండా, పీపీపీ పేరుతో ప్రైవేటీకరణ పై ఏకపక్ష నిర్ణయన్నీ వైయస్ ఆర్ సిపి వ్యతిరేకిస్తుందన్నారు. మరోవైపు రాష్ట్రం పెద్ద సంఖ్యలో మెడికల్ సీట్లు కోల్పోతుందన్నారు. గత ఏడాది 750 ఎంబీబీఎస్ సీట్లు సమకూరాల్సి ఉన్నా, చంద్రబాబు ప్రభుత్వ కక్షపూరిత విధానాలతో, 700 సీట్లు కోల్పోయామన్నారు. 2025 – 26 లో 1,750 సీట్లు.. అలా మొత్తం 2,450 మెడికల్ సీట్లు మన పిల్లలు కోల్పోతున్నారని తెలిపారు. వీటన్నింటి నేపథ్యంలో ప్రభుత్వం తక్షణం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలు కూడా పూర్తిచేసి, అన్నింటినీ ప్రభుత్వమే నిర్వహించాలని వైయస్సార్‌సీపీ డిమాండ్ చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు ఎండి రుహుల్లా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అసిఫ్, పశ్చిమ వైసిపి కార్పొరేటర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమ గోదావరి

గురువారం 13 ,నవంబర్ 2025



# ఫలిస్తున్న ఎంపీ కృషి.. తరలి వస్తున్న పరిశ్రమలు

- ఫుడ్ ప్రాసెసింగ్ హబ్ గా ఏలూరు జిల్లా పట్టుబట్టి సాధిస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్.
- రైతులకు గిట్టుబాటు ధర, యువతకు ఉపాధి కల్పనే ధ్యేయం
- బహుళ ప్రయోజనంగా ఫుడ్, ఎంఎస్ఎంఈ పార్కులు



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ఏలూరు జిల్లాను పరిశ్రమల కేంద్రంగా, ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్ హబ్ గా తీర్చిదిద్దాలనే ధ్యేయంతో ముందుకు వెళ్తున్నామన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఎంఎస్ఎంఈ పార్కుకు ప్రారంభోత్సవం, మంత్రుల చేతుల మీదుగా రెండు పరిశ్రమలకు శంకుస్థాపన జరిగిన సందర్భంగా ఆనందం వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. రైతులకు మేలు చేయడంతో పాటు, యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనే లక్ష్యంగా తాను, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటు కోరుతూ గత ఏడాది నవంబర్ లో తాను కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శి అనిత ప్రవీణ్ ను కలిసి విజ్ఞప్తి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ గుర్తు చేశారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి సహకరించాలని, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా కోరుతూ ఈ ఏడాది ఏప్రిల్ లో నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లిలో జీరో పావర్టీ- పీ4 ప్రారంభోత్సవ ప్రజావేదిక కార్యక్రమంలో తాను ముఖ్యమంత్రి చంద్రబాబుకి విజ్ఞప్తి చేసిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గుర్తు చేశారు.

తాజాగా మంగళవారం నాడు చింతలపూడి మండలం పట్టాయగూడెంలో 65 ఎకరాలలో ఏర్పాటు చేస్తున్న ఎంఎస్ఎంఈ పార్కుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు శంకుస్థాపన చేయటం సంతోషం కలిగించిందన్నారు. అదే సమయంలో నూజివీడు మండలం మొర్సపూడి గ్రామం వద్ద రమణ్ సింగ్ మెగా ఫుడ్ పార్కుకు మంత్రి కొలుసు పార్థ సారథి, ద్వారకాతిరుమల మండలం సిహెచ్. పోతేపల్లిలో గోద్రెజ్ ఆగ్రో వెట్ పామాయిల్ డౌన్ స్ట్రీమ్ ప్రాజెక్టుకు మంత్రి నాదెండ్ల మనోహర్ శంకుస్థాపన చేయడం జిల్లా రైతాంగానికి, యువతకు సంతోషకరమైన సందర్భంగా పేర్కొన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఏలూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో వ్యవసాయ ఉత్పత్తుల విలువ గణనీయంగా పెరగడమే కాకుండా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవటానికి దోహదం చేస్తుందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతాంగం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఇటువంటి ఆహార శుద్ధి, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటు వలన జిల్లా రైతాంగానికి మేలు చేకూరుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా వరి, గోధుమ, మొక్కజొన్న, చెరకు, మామిడి, కోకో, పామాయిల్, కొబ్బరి, నిమ్మ, కూరగాయలు వంటి పంటలు ఎక్కువగా సాగు చేస్తుండటం వల్ల ఈ ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయటం రైతులకు ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. వీటి వలన రైతులు తమ ఉత్పత్తులను స్థానికంగానే విక్రయించుకునే వెసులుబాటు లభించడంతో పాటు గిట్టుబాటు ధర పొందడానికి వీలుందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. అంతేగాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని స్థానికులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పెరుగుతుందని, తద్వారా గ్రామీణ ప్రాంత యువత వలస వెళ్ళడాన్ని తగ్గిస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

జిల్లాకు అన్ని రకాల పరిశ్రమలు తీసుకురావడంతోపాటు, ఏలూరు పార్లమెంటు నియోజకవర్గాన్ని ప్రత్యేకంగా ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా మార్చడానికి తాను పూర్తి స్థాయిలో కృషి చేస్తానన్నారు ఎంపీ. నేవీ డిపో కల కూడా త్వరలోనే సాకారమవుతుందన్నారు. ఈ సందర్భంగా తన విజ్ఞప్తులు మన్నించి జిల్లాకు పరిశ్రమలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, ప్రత్యేకంగా మొర్సపూడి మెగా ఫుడ్ పార్కు రావడానికి కారణమైన యువ నేత నారా లోకేష్ గారికి, పరిశ్రమల స్థాపనకు అన్ని విధాలా సహకరిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తన తరపున, ఏలూరు పార్లమెంటు నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

## పంచాయతీ ఆదాయ వనరులపై
# పంచాయతీ సిబ్బందికి శిక్షణ తరగతులు



**ప్రజాభూమి ప్రతినిధి-కామవరపుకోట**

ప్రిన్సిపల్, డీపీర్క్ , ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా మరియు ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, ఏలూరు జిల్లా, ఏలూరు వారి ఆదేశానుసారం గ్రామ పంచాయతీల సొంత ఆదాయ వనరుల పెంపుదలలో భాగముగా ది.11 ది.12.న కామవరపుకోట మండలంలోని అందరూ సర్పంచులకు, అందరూ గ్రామపంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్ (I టోవి ), వారికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, కామవరపుకోట వారి అధ్యక్షతన రెండు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించవలసినదిగా ఆదేశించియున్నారు.కావున సదరు శిక్షణా కార్యక్రమము నకు అందరూ సర్పంచ్లు, అందరూ గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్ (I తో వి), మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసులుడిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.సరళకుమారి, పరిపాలనాధికారి యస్.యన్.బి సత్యవేణి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశాల ప్రారంభించిన శాసనసభ్యులు బాలరాజు



**ప్రజాభూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**

రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ "అందరికీ ఇల్లు" పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన మూడు లక్షల ఇళ్ల గృహప్రవేశ మహోత్సవంలో భాగంగా, జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం గ్రామంలో నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రారంభించారు.తాటియాకులగూడెం గ్రామంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ మహోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే సంకల్పంతో "అందరికీ ఇల్లు" పథకాన్ని అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ పథకం ద్వారా వేలాది కుటుంబాలు సొంత గృహ స్వప్నాన్ని సాకారం చేసుకుంటున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుకు రవికుమార్, ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, తాటియాకులగూడెం సర్పంచ్ వనమ రాంబాబు, గ్రామ టిడిపి అధ్యక్షులు గంధం వెంకటేశ్వర, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపెల్లి సత్యనారాయణ రాజు, అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, కూటమి నాయకులు పద్దం వెంకటకృష్ణ, తమ్మన సాంబశివరావు, దుర్గారావు, బండారు అనిల్ కుమార్, పానుగంటి శ్రీనివాస్, కట్టుపల్లి రాజా, హౌసింగ్ అధికారులు, తహసిల్దార్, మిగతా శాఖాధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల భవిష్యత్తుతో చంద్రబాబు ఆటలు ఆపాలి
### -కారుమూరి సునీల్ కుమార్




**ప్రజాభూమి ప్రతినిధి-కామవరపుకోట**

నాడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలు తీసుకొస్తే 40 ఏళ్ల అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెడికల్ కాలేజీలను పీపీపీ అంటూ బూటకపు ప్రతిపాదన తో కాలేజీలను వారి మనుషులకు కట్టబెట్టి పేద విద్యార్థుల కల ను తుడ చేసి వారి భవిష్యత్తు ను తాకట్టు పెట్టారు..మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ చింతలపూడి నియోజకవర్గం కామవరపుకోట మండల పరిధిలో చింతలపూడి నియోజవర్గం సమన్వయకర్త కుంభం విజయరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో కారుమూరి సునీల్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు రివర్స్ పాలన తో అన్ని వర్గాల ప్రజలను కష్టాలపాలు చేస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నారు.కాబట్టి ఇప్పటికైన ప్రభుత్వం కళ్లు తెరిచి మెడికల్ కాలేజీలను ప్రైవేట్ విధానాన్ని వెనక్కి తీసుకొని ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని లేనిపక్షంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ ఆదేశాల మేరకు మరింత బలంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి వైఎస్ఆర్సిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రసాదరావునీ (మంకిన పెళ్లి కరణం) మండలి చైర్మన్ మోషేన్‌రాజు పరామర్శ

**ప్రజాభూమి ప్రతినిధి-కామవరపుకోట**



మండల కేంద్రమైన కామవరపుకోటకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఎంబీజేఆర్ ప్రసాదరావును (మంకెనపల్లి కరణం) బుధవారం ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న ఆయనను మోషేన్‌రాజు ఆయన స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఇద్దరూ గతంలో కాంగ్రెస్ లో కలిసి పనిచేయడంతో నాటి అనుభవాలు గుర్తు చేసుకున్నారు. మోషేన్‌రాజు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు, ప్రసాదరావు ఉపాధ్యక్షుడిగా ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్



**ప్రజాభూమి ప్రతినిధి-పోలవరం**

పోలవరం మండలంలో పట్టిసీమ, కొత్త పట్టిసీమలో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ట్రైకార్ చైర్మన్ మాట్లాడుతూ ఖరీఫ్ 2025 సీజన్ కు సంబంధించి ధాన్యం మద్దతు ధర క్వింటాకు కామన్ 2369 ,గ్రేడ్ ఏ 2389 రూపాయలుగా నిర్ణయించడమైనదని అన్నారు. మండలంలో మొత్తం ఆరు ధాన్యం కొనుగోలు కేంద్రాలు పోలవరం-1 , పోలవరం -3, పట్టిసీమ, ప్రగడపల్లి, గూటాల, కొత్త పట్టిసీమ ఏర్పాటు చేయడం జరిగినది అన్నారు.మండలంలో 8150 ఎకరాల వరి విస్తీర్ణం గాను ఆరు లక్షల గోనె సంచులు పెట్టడం జరిగినదని, రైతులకు నాణ్యమైన గోని సంచులు సరఫరా ఉచితంగా చేయడం జరుగుతుందని అన్నారు.ప్రతి రైతు నాణ్యత ప్రమాణంలో భాగంగా తేమ శాతం 17% లోపు ఉండాలని,దీంతో పాటు అదనంగా క్వింటాకు హమాలీలు చార్జి కింద 22 రూపాయలు , మరియు రవాణా ఖర్చులు కూడా ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉదయం 8 గంటల నుండి రాత్రి 7:00 వరకు ప్రతిరోజు పనిచేయడం జరుగుతుందని అన్నారు. రైతులకు ట్రక్ షీట్ చేసిన తదుపరి బండి ట్రాన్సర్ ఆర్డర్ కూడా జనరేట్ చేసి రైతులకు అందించడం జరుగుతుందని అన్నారు. రైతులకు 24 గంటల్లో వారి ఖాతాలలో డబ్బులు జమ కాబడతాయని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ముఖ్యంగా ఈ పంట ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందని, వరి సాగు చేసిన రైతులందరూ కూడా ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి కె. రాంబాబు, సివిల్ సప్లై డి టి, పాత పట్టిసీమ, కొత్త పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు నునకాని రాంబాబు, పూడి వెంకట్రావ్, కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, తెలుగు దేశం పార్టీ నాయకులు వలవల శ్రీనివాస్, నల్లా రాంబాబు, రైతు భరోసా కేంద్ర సిబ్బంది, కూటమి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


## ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సంఘం ఎన్నిక



**ప్రజాభూమి ప్రతినిధి- దెందులూరు**

ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా ప్రశాంతంగా ముగిశాయి. భీమడోలు సర్కిల్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఎన్నిక సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులుగా చల్ల చింతలపూడి గ్రామానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ చీకటి ప్రభువు చౌదరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా శ్రీనివాసరావు, కోశాధికారిగా శివరామకృష్ణ, ఉపాధ్యక్షులుగా చిన్ని లీలా కృష్ణలను ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా పలువురు జిల్లా ఫోటోగ్రాఫర్ యూనియన్ నాయకులు వారిని అభినందించారు.

## ఎస్ టి కమిషనర్‌ని కలిసిన శాప్ డైరెక్టర్ కొవ్వాసి జగదీశ్వరి



**ప్రజాభూమి ప్రతినిధి-పోలవరం**

ఆంధ్ర ప్రదేశ్ గిరిజన కమిషనర్ సదా భార్గవిని ఎపి శాప్ డైరెక్టర్ కొవ్వాసి జగదీశ్వరి మర్యాద పూర్వకంగా కలిసారు. జగదీశ్వరి దంపతులు గిరిజన కమిషనర్ కి పుష్ప గుచ్ఛం ఇచ్చి దుస్సాలువాతో సత్కరించారు. రాష్ట్రంలో గిరిజన అభివృద్ధికి కమిషనర్ తో చర్చించారు. ముఖ్యంగా పోలవరం నియోజకవర్గంలో గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయాలని, గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని,రోడ్డు సదుపాయాలు కల్పించాలని కోరారు. కమిషనర్ ని కలిసిన వారిలో తెలుసుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టి సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్, తెలుగు దేశం నాయకులు ఉన్నారు.

# దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కలపాల శ్రీహరి

**ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు**






దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి సంక్షేమానికి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ సహాయ సహకారాలతో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని సత్యనారాయణపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నేత, దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కలపాల శ్రీహరి అన్నారు. బుధవారం దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధాన వైద్యులు డాక్టర్ సుందరబాబు ఆధ్వర్యంలో అభివృద్ధి కమిటీ చైర్మన్ కలపాల శ్రీహరి ఆసుపత్రి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ దెందులూరు పాత పీహెచ్సీ ఆసుపత్రిని సిహెచ్సి ఆసుపత్రిలో విలీనం చేసి అప్ప చెప్పాలని తీర్మానం చేయడం జరిగిందని. అలాగే ఇప్పటికే ఆసుపత్రి రోగులకు సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దీంతోపాటు ఆసుపత్రిలో వచ్చే రోగులకు వారి సహాయ కులకు అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి సుమారు 50 మంది వరకు భోజ నాన్ని అందించే విధంగా చర్యలు తీసు కుంటున్నామని శ్రీహరి తెలిపారు. రోగులు వారిని తీసుకొచ్చే సహాయకులు నిలబడ కుండా కూర్చునేందుకు ఆసుపత్రిలో కుర్చీల ఏర్పాటును చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కలపాల శ్రీహరి తెలిపారు.

# అడుగడుగునా పోలీసులు పహారా!

- నిరసనకు అనుమతి లేదంటూ పోలీసులవరోధాలు?
- వేలాదిగా తరలివచ్చిన వైఎస్ఆర్సిపి నాయకులు!



**ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట**

మెడికల్ కాలేజీలు ప్రైవేట్ చేయడంతో వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి నియోజవర్గ స్థాయిలో కామవరపుకోట మండలంలో చేపట్టారు.ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, చింతలపూడి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ కంభం విజయ రాజు నాయకత్వంలో కామవరపుకోట మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో గవర్నమెంట్ మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా వైయస్సార్సీపి ప్రజా ఉద్యమం కార్యక్రమం చేపట్టారు . అడుగడుగునా పోలీసులు పహారకాసారు. ముందుగా అనుకున్నట్లు స్థానిక రహదారి బంగ్లా నుండి కార్యకర్తలతో చెక్ పోస్ట్ నుండి పాత సినిమా హాల్ మీదుగా ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. దీంతో పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున దారి పొడవున ఫ్లెక్సీలతో హోరెత్తించారు. పోలీస్ 30 యాక్ట్ అమలు చేస్తున్నామని, ర్యాలీలకు పర్మిషన్ లేదని, పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేయడంతో కార్యకర్తలు కార్యకర్తలు వెనుతిరుగక, స్థానిక చవితిన సెంటర్ నుండి పంచాయతీ ఆఫీస్ వరకు అభిమానులతో నిండిపోయింది. స్థానిక పంచాయతీ ఆఫీస్ వద్ద జిల్లాస్థాయి అధికారులు పోలీసు బందోబస్తు, రూప్ పార్టీలు, డాగ్ స్క్వాడ్లు కార్యకర్తలను అభిమానులను నివారించారు. పోలీసులు ఎంత రెచ్చగొట్టిన వైఎస్ఆర్సిపి పార్టీ అభిమానులు సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహింప చేశారు. పోలీసులను అనుమతించిన నాయకులు తోనే దానికి రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి నిరంకుశత్వం ఈ పోలీసుల పహారాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంటరీ ఇంచార్జ్ కారుమూరి సునీల్ కుమార్, వైఎస్ఆర్సిపి ఏలూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు సరిత విజయభాస్కర్ రెడ్డి, కామవరపుకోట వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు ర్యాంకుల సత్యనారాయణ, వైఎస్ఆర్సి వైఎస్ఆర్సిపి జిల్లా డాక్టర్ల అధ్యక్షులు డాక్టర్ కప్పుగంతుల రామకృష్ణ అవధానులు, కామవరపుకోట టౌన్ అధ్యక్షుడు బిఎస్ఎన్ నారాయణ, చింతలపూడి నియోజవర్గ వైఎస్ఆర్సిపి చేనేత అధ్యక్షులు తమ్మిశెట్టి గిరిజ, యూత్ అధ్యక్షులు సుబ్రమణ్యం, నానాది సాగర్, వైఎస్ఆర్సి నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

యావత్ భారతదేశాన్ని ఏకం చేయడంలో

# కీలకపాత్ర పోషించిన సర్దార్ వల్లభాయ్ పటేల్




**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

స్వాతంత్ర్యం తర్వాత భార తదేశాన్ని ఏకం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పోషిం చిన కీలక పాత్రకు గౌరవంగా ఆయన పుట్టిన రోజున జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపు కోవడం ఆనవాయితీగా వస్తుందని స్థానిక పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ బాలయోగి అన్నారు. బుధవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని పురస్కరించుకుని రన్ ఫర్ యూనిటీ ర్యాలీని ఎస్ కే బి ఆర్ కళా శాల నుండి గడి యారపు స్తంభం వరకు ప్రజాప్రతినిధులు అధికా రులు విద్యార్థిని విద్యా ర్థులతో నిర్వహించారు. ఈ సందర్భం గా పార్లమెంట్ సభ్య లు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయి పటేల్ వర్ధంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం దేశవ్యాప్తంగా సం ఘ బలాన్ని ప్రదానం చేయడానికీ, ఆయన అందించిన ఐక్యతాపరం పరను యాదృశ్చి కంగా స్మరించుకునేం దుకు నిర్వ హించ బడు తుందన్నారు.రన్ ఫర్ యూనిటీ పోటీ సర్దార్ వల్లభాయి పటేల్ వర్ధంతి రాష్ట్రీయ ఏకతా దివాస్ గా కేంద్ర ప్రభుత్వం ప్రకటిం చిందన్నా రు. దేశ ఐక్యత, సమైక్యత కోసం ప్రజలకు శాంతి సందేశం ఇవ్వడం ఈ కార్య క్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న "రన్ ఫర్ యూనిటీ" కార్యక్ర మం నిర్వ హించబడుతుందన్నారు. కొన్ని సార్లు ప్రత్యేక కారణాల వల్ల తేదీ మారవ చ్చునన్నారు. దేశ ఐక్యతా అఖండత పరి రక్షణకు ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ప్రసంగిస్తూ సర్దార్ వల్ల భాయి పటేల్ భారతదేశాన్ని 500కి పైగా దేశిక సంస్థానాల సమ్మేళనంతో ఐక్య భారతం గా నిర్మించడంలో ప్రముఖ పాత్ర పోషించార న్నారు.ఆయన సేవను స్మరించుకుంటూ రన్ ఫర్ యూనిటీ ద్వారా మనందరం ఐక్య తకు, సమైక్యతకు అంకి తమవుదామనే సందేశాన్ని ఇచ్చారన్నారు.జిల్లా కేంద్ర మైన అమలా పురం లో పోలీస్ ఇతర ప్రభుత్వ విభాగాల ఆధ్వ ర్యంలో యూనిటీ ఫర్ రన్, జ్ఞాపికా ర్యాలీ, నిర్వహించడం జరి గిందన్నారు.సర్దార్ వల్ల భాయి పటేల్ ఐక్యతా గొప్పతనాన్ని, దేశ సమై కృతకు తీసుకున్న ప్రతిజ్ఞను రన్ ఫర్ యూనిటీ ద్వారా ప్రతిధ్వనించాలన్నారు. అక్టోబర్ 31న భారత దేశంలో జాతీయ ఐక్యతా దినోత్సవం రాష్ట్రీయ ఏక్తాదివస్ జరుపు కోవడం ఆనవా యితీగా వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి నిర్మల్ కుమార్ నాయకులు సిహెచ్ గణేష్, మోకా సుబ్బారావు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పథకంలో భాగంగా నిర్మించిన గృహాన్ని

# ప్రారంభోత్సవం చేసిన రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

**ప్రజాభూమి ప్రతినిధి- మలికిపురం**

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పథ కం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 3 లక్షల ఇళ్ల గృహ ప్రవేశాలలో భాగంగా రాజో లు నియోజకవర్గం నందు మలికిపురం మం డలం మలికిపురం గ్రామంలో చొప్పల గ్రూపు నందు నల్లి శ్రీనివాసరావు గృహాన్ని శాసన సభ్యులు దేవ వరప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల గృహ ప్రవేశాలు జరుగుతున్నాయని అందులో భాగంగా రాజోలు నియోజకవర్గంలో 1057 ఇళ్లు గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయని అన్నారు. నూతనంగా ఇళ్ళు కట్టుకొనే వారికి 1.80 వేల రూపాయలు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభు త్వాలు సబ్సిడీ అందిస్తున్నాయి అన్నారు. లబ్ధిదారులందరికీ ఈ సందర్భంగా శుభాకాం క్షలు తెలియచేసారు.రాష్ట్ర ప్రభుత్వ ఆర్ధిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్న హామీ ఇచ్చిన



ప్రతి మాటను ఒక్కొక్కటిగా నెరవేర్చుతుందని తెలిపారు.అదే విధంగా శంకరగుప్తం లో 132/33 KV సబ్ స్టేషన్ మంజూరుకు ముఖ్య కార్యదర్శి అంగీకారం తెలిపారని అన్నారు.శంకరగుప్తం డ్రెయిన్ పూడిక తీయడానికి మరియు గట్లు బలోపేతానికి 20.62 కోట్లు ఆర్థిక శాఖకు పంపిస్తున్నట్లు జలవనరుల శాఖ సలహాదారుడు శ్రీ వెంకటేశ్వరరావు తెలిపారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

- పేదల సొంతింటి కల నెరవేరింది.
- రాష్ట్రంలో 3,00,192 పేద కుటుంబాలకు సొంతింటి కల సాకారం.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఎన్డీఏ కూటమితోనే సాధ్యం



**ప్రజాభూమి ప్రతినిధి- వి.ఆర్.పురం**

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి న తర్వాత అంచెలంచెలుగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనీ, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఎన్డీఏ కూటమి తోనే సాధ్యమని టీడీపీ మండల అధ్య క్షుడు బొర్రా నరేష్ కుమార్ అన్నారు. రాష్ట్రం లో సొంత ఇల్లు లేని పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నేడు నెరవేర్చింది, అధికారంలోకి వచ్చిన 17నెలల వ్యవధిలోనే రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసి లబ్ధిదా రులకు అప్పగిస్తోంది, ఇందులో భాగంగానే బుధవారం మండల పరిధిలోని గుల్లేటివాడ గ్రామంలో కూటమి ప్రభుత్వం మండల పరిధి లోని గుల్లేటివాడ గ్రామంలో స్తానిక గిరిజను లకు నిర్మించిన పక్కా గృహాలను, బుధవారం స్తానిక తహసిల్దార్ వై సరస్వతి చేతుల మీదుగా ప్రారంభించి, లబ్ధిదారులకు ఇంటి తాళాలను అందించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు, ఎన్డిఏ కూటమి నాయకులు, అధికారులు ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈసందర్భంగా పలువురు కూటమి నాయ కులు మాట్లాడుతూ నేడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభిస్తున్న గృహ ప్రవేశాలు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై-బీఎల్సీ) పథకం కింద నిర్మించినవి 2,28,034 ఇళ్లు, పీఎంఏవై-గ్రామీణ్ పథకం కింద మరో 65,292 ఇళ్లు, పీఎంఏవై-జన్మన్ పథకం కింద 6,866 ఇళ్లు కలిపి మొత్తంగా 3,00,192 ఇళ్లలో లబ్ధిదారులు బుధవారం సామూహిక గృహ ప్రవేశాలు చేస్తున్నారనీ తెలిపారు. రాష్ట్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రతీ ఒక్కరికీ న్యాయం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కారం లక్ష్మీ, టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, జనసేన మండల అధ్యక్షుడు మూలకాల సాయికృష్ణ, బీజేపీ మండల అధ్య క్షుడు ముత్యాల రాంబాబు, సి పి ఎం మండల కార్యదర్శి విపులి సంతోష్ కుమార్, మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, గొంది చంద్ర య్య, బిరక ప్రకాశరావు, అంజనరావు, సోయం చినబాబు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం 3లక్షల మంది లబ్ధిదారులు సామూహిక గృహ ప్రవేశాలు చేయనున్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం దేవగుడిపల్లి గ్రామంలో జరిగే ఈ కార్యక్రమంలో సిఎం చంద్రబాబునాయుడు పాల్గొని వర్చువల్గా ప్రారంభించనున్నారు. లబ్దిదారులకు ఇంటి తాళాలను అందించనున్నారు. ప్రధానమంత్రి ఆవాస్యోజన- బిఎల్సి కింద నిర్మించిన 2,28,034ఇళ్లు, పిఎంఎవై గ్రామీణ్ పథకం కింద 65,292, పిఎంఎవై జన్మన్ కింద మరో 6,866 ఇళ్లలో లబ్దిదారులు గృహ ప్రవేశాలు చేయనున్నారు. రాష్ట్రం మొత్తం మీద 3,00,192 ఇళ్ళకు సామూహిక గృహ ప్రవేశాలు జరుగనున్నాయి. 2014 తర్వాత టిడిపి ప్రభుత్వం వివిధ విభాగాల్లో 8లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసింది. గత 17 నెలల కాలంలో 3లక్షల ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసింది. గత పాలకులు పేదల సొంతింటి కలల్ని కూల్చివేశారని, 4.73లక్షల మంది ఇళ్ళను రద్దు చేశారని ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ప్రభుత్వం పేర్కొంది.

# నిరుపేద వర్గాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

20 మందికి 20,56,000 చెక్కులు పంపిణీ చేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్.



**ప్రజాభూమి ప్రతినిధి-జగ్గం పేట**

కాకినాడ జిల్లాజగ్గంపేట. కూటమి అధికారం లోకి వచ్చాక అర్హులైన వారందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందుతుందని, దీనితో నిరుపేద, మధ్యతరగతి వర్గాలకు అండ లభిస్తుందని జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ వ్యాఖ్యానించారు.బుధవారం స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో జరిగిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జగ్గం పేట నియోజకవర్గం లోని జగ్గంపేట మండ లం 5, కిర్లంపూడి 4, గోకవరం7, గండేపల్లి మండలం 4 మొత్తం 20 చెక్కులు 20 లక్షల 56 వేల రూపాయలు చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటు ఎన్టీఆర్ ఆరోగ్య సేవ, ఇటు ఇన్సూరెన్స్ లభించని రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో తోడ్పాటు అందిస్తుందన్నారు అని నవీన్ అన్నారు. ము ఖ్యంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులు ఎక్కువ మొత్తం లో జగ్గంపేట నియోజకవర్గానికి తీసుకు రావ డానికి ఆయన చాలా కష్టపడుతున్నారని అన్నా రు. జగ్గంపేట నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అర్హులందరికీ పారదర్శకంగా చెక్కుల పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, బస్వా వీరబాబు, అడబాల భాస్కరరావు, దేవరపల్లి మూర్తి, చదరం చంటిబాబు, బుర్రి సత్తిబాబు, దిడ్డి శ్రీను, పీల మహేష్, బస్వా చిన్నబాబు, రాయి సాయి , తూము కుమార్, కుర్ల చిన్నబాబు, వెలమాటి కాశి, సూరిశెట్టి వెంకట శివ, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు .

## సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యత అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలి ఎంపీ హరీష్ బాలయోగి




**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐఖ్యత స్ఫూర్తితో అందరూ ముందుకు సాగాలని అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి పిలుపు నిచ్చారు.పట్టణాలలోని ఎస్ కె బీ ఆర్ కాలేజీ నుండి గడియార స్తంభం సెంటర్ వరకూ జరిగిన రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో ఎంపీ హరీష్,కలెక్టర్, అధి కారులు కూటమి నాయకులు,విద్యార్థులు భారీగా పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం గడియార స్తం భం వద్ద జరిగిన సమావేశంలో హరీష్ మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ పుట్టిన రోజున జాతీయ ఐక్యతా దినోత్సవం జరుపు కోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. దేశ ఐఖ్యతను ప్రపం చానికి చాటేందుకే ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమాన్ని చేపట్టారని అదే ఐఖ్యతను చాటేందుకు రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ చాటుతున్నారన్నారు. 500కి పైగా సంస్థానా లను ఏకం చేసి దేశ ఐక్యతను నిలప డంతో పటేల్ ప్రత్యేక భూమిక పోషించారన్నారు. అదే స్ఫూర్తితో యువత, విద్యార్థులు తీసుకుని వారి గమ్య స్థానాలకు చేరుకోవాలన్నారు. ఇందుకోసమే కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీ హరీష్ బాలయోగి అన్నారు.

## తెలుగుదేశం పార్టీ ప్రమాణ స్వీకరాల పండుగ

-ఎమ్మెల్యే ఆనందరావు




**ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పులగుప్తం**

ఉప్పలగుప్తంలో తెలుగుదేశం పార్టీకి చెందిన వివిధ స్థాయిలలో ఉన్న పదవులకు ప్రమాణ స్వీకారాలు అంగరంగవైభవంగా జరిపించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు

ఉప్పలగుప్తం మండల తెలుగుదేశం పార్టీ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం గొల్లవిల్లి కళ్యాణ మండపంలో అత్యంత వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్ని కమిటీలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లా డుతూ పార్టీ సిద్ధాంతా లకు కట్టుబడి ఉండాలని, స్థానిక ఎన్నికలలో పార్టీ విజయానికి కృషి చేసే లా ఇప్పటి నుంచే కార్యా చరణ రూపొందించు కోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూడా ముఖ్యమంత్రిగా చంద్ర బాబు నాయుడును చేసేందుకు సిద్ధం గా ఉండాలన్నారు.పార్టీ శ్రేణులంతా ఐక్యంగా ఉండాలని పిలుపు నిచ్చారు. సోషల్ మీడియాలో వచ్చే విష ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్ర మంలో డి సిఎం ఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి,నియోజకవర్గ పరిశీలకులు పెచ్చెట్టి బాబు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటల రామం, రాష్ట్ర అగ్నికుల క్షత్రియుల కార్పొరేషన్ డైరెక్టర్ లంకె భీమరాజు,ఆక్వా కార్పొరేషన్ డైరెక్టర్ దేశం శెట్టి లక్ష్మీనారాయణ, పొలమూరి ధర్మపాల్, ఉప్పలగుప్తం మండల టిడిపి అధ్యక్షులు అరిగెలా నానాజీ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గోలగోటి చిన్న, మాజీ ఏ ఎం సి చైర్మన్ నిమ్మ కాయల సూర్యనారా యణ, పండు వెంకటేశ్వర రావు,అయితాబత్తుల రాజశేఖర్,నాగిరెడ్డి సత్తిబాబు,చీకట్ల ఏసు, గుత్తుల నాగేశ్వరరావు, నిమ్మకాయల చెల్లయ్య నాయుడు,పెమ్మిరెడ్డి సత్యనారాయణ,నల్లా వెంకటేశ్వ రరావు,ఆకుల వెంకటరమణ మరియు టిడిపి మండల,క్లస్టర్, యూనిట్, గ్రామ,బూత్ కమిటీల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైఎస్ఆర్సిపి పోరుబాట




**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "శాంతియుత నిరసన ర్యాలీ" నేడు అమలా పురం నియోజకవర్గంలో కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ నిరసన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారా యణ రావు.ఎమ్మెల్సీ బొమ్మి ఇశ్రాయేల్ .చింతా అనురాధ యస్ ఈ సీ మెంబెర్స్ కుడుపూడి బాబు ,కుడుపూడి భారతభూషణ్,మరియు జెడ్పీటీసీ సభ్యులు పందిరి శ్రీహరి మండల అధ్యక్షులు అమలాపురం ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి బాబు ,అల్లవరం మండల ఎంపీపీ ఇళ్ల శేషా రావు ,సర్పంచ్లు, ఎంపీటీసీ లు,మరియు రాష్ట్ర, జిల్లా మరియు మండల కమిటీ సభ్యులు,స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు,అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు,కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేసారు.

సామాజిక ఆత్మ గౌరవాన్ని అందించడంలో

# ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కీలక భూమిక పోషిస్తుంది

## ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు



**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

పేద వర్గాలకు సొంత, గృహాలు ప్రభుత్వ పరంగా నిర్మించి అందించడం ద్వారా జీవిత ప్రమాణాల పెంచడం సామాజిక ఆత్మ గౌర వాన్ని అందించడంలో క ప్రధాన మంత్రి ఆవా స్ యోజన పథకం కీలక భూమిక పోషి స్తుందని స్థానిక శాసనసభ్యులు అయితా బత్తుల ఆనంద రావు తెలిపారు. బుధవారం మండల పరిధిలో పాల గుమ్మి, జనుపల్లి గ్రామాలలో నిర్మాణాలు పూర్తయిన గృహాలను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జిల్లా జాయింట్ కలెక్టర్ నిషాంతిలతో కలిసి శాసన సభ్య ప్రారంభించి లబ్ధిదారులకు అప్పగిం చా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజనక్రిం ద గృహ నిర్మాణాలు చేపట్టి ఆర్థికంగా బలహీ న వర్గాలు, తక్కువ ఆదాయ వర్గాలు తమ సొంత గృహాన్ని కట్టుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రుణాలపై పెద్ద మొత్తంలో సబ్సిడీనీ అందించి పేదవాడి సొంత ఇంటి కల ను సాకారం చేస్తున్నాయన్నారు. ఇంటి నిర్మా ణానికి ఎదురయ్యే ఖర్చును తగ్గించి, లోన్ తీసుకోవడాన్ని సులభతరం చేస్తున్నాయన్నారు. అర్హత గల పేదలకి రూ. 1.5 లక్షల వరకు కేంద్ర సహాయం, రాష్ట్రం మరో లక్ష వరకు సహకారం అందిస్తుందన్నారు. మొత్తం యూని ట్ నిర్మాణవ్యయం రూ 2.50 లక్షలకు పెంచు తూ పట్టణ గృహ నిర్మాణం మరింత సులభం చేశారన్నారు పేదల జీవిత ప్రమాణాలను మెరుగుపర్చడమే కాకుండా, మహిళలకూ ఆస్తి యాజమాన్యంలో ప్రాధాన్యత ఇచ్చి సామాజిక స్థాయిని పెంచడం జరుగు తుందన్నారు పట్ట ణంలో నివసించే పేదలకు, గ్రామీణ ప్రాం తాల్లో నివసించే పేదలకు రెండు విధాలుగా సహాయం అందుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లా డుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో మం జూరు కాబడిన 3 లక్షల గృహాల నిర్మాణాలు పూర్తిగా పడ్డాయని వీటిలో కోనసీమ జిల్లాకు సంబంధించి 8876 గృహాల నిర్మాణాలు పూర్త య్యాయని తెలిపారు వీటిని ఆయా నియో జకవర్గాల శాసనసభ్యుల ద్వారా లబ్ధిదారులకు అందించడం జరుగుతుందన్నారు. బుధ వారం రామచంద్రపురం నియోజవర్గం వెల్ల గ్రామం లో రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ కూడా గృహాలను ప్రారం భించి లబ్ధిదారులకు అందజేశారన్నారు. జిల్లా లోని 4 పట్టణ ప్రాంతాలలో పి ఎం ఏ వై 2.0 కింద 475 గృహాలు మంజూరు కాబట్టే అని వీటికి కేంద్రం 1.50 లక్షలు రాష్ట్రం మరో లక్ష 2.50 లక్షలు కేటాయిస్తారన్నారు. జనుపల్లి గ్రామంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి, డిఆర్ఓ కే మాధవి గృహాలు ప్రారం భించి లబ్ధిదారులకు అప్పగిం చారన్నారు. ఈ కార్య క్రమంలో గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు ఎంవి నరసింహారావు కార్యనిర్వ హక ఇంజనీర్ జె సత్యనారాయణ ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ వివాహ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు





ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ భార్య నిర్మలమ్మ వివాహ వార్షికోత్సవం వేడుకలను ఆయన అభిమానులు బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పట్టణంలోని చెరువు కట్ట వద్ద వెలసిన శ్రీ కాశీ విశాలాక్షి సహిత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవాలయంలో అర్చకులు బ్రహ్మశ్రీ కైప ద్వారకనాథ శర్మ మాజీ ఎమ్మెల్యే గోనుగుంట సూర్యనారాయణ కుటుంబ సభ్యుల పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూరి అభిమానులు మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే గొనుగుంట్ల సూర్యనారాయణ ధర్మవరం పట్టణ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. పట్టణంలో చెరువుకు నీరు, ఫ్లైఫ్లైఓవర్, రోడ్డు పనులను, కార్యకర్తలకు ఆపదలో ఉంటే వారికి అండగా ఉండి ఆర్థిక సహాయం చేసిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. అనంతరం దేవాలయం ఆవరణంలో ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సాహెబ్బీ, ఏలుకుంట్ల అప్పస్వామి, నాగలూరు రామ్మూర్తి నాయుడు, బొడిగల గిరి, రాప్తాటి రాము, నారాయణస్వామి యాదవ్, చిప్ప మల్లికార్జున, పూజారి మల్లికార్జున, గంధమనేని నారాయణస్వామి, గణేష్, రంగా దర్శినమల నాగరాజు, పోతుకుంట మధు, శీనా, రామకృష్ణ, సూరి, నడిమిగడ్డపల్లి శేఖర, జయశంకర్, రంగా, జగదీష్, ఓంటికొండ రాము, డైవర్ శీనా, పోతలయ్య, ఓబులనాయుని పల్లి మురళి, రామకృష్ణ, గొట్లూరు వీరనారప్ప, మలకాపురం సూరి, బాబయ్య, సుబ్బారావుపేట గంగాధర్, తేజ, హిమామ్ సాబ్, రాజశేఖరరెడ్డి, నారా గంగాధర్, షెక్షావలి, అనిల్, మల్లేనిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు కుర్చీలు వితరణ



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు దాత ప్రముఖ సన్ ఫీస్ట్ కంపెనీ ప్రతినిధి కె. సూర్య నారాయణ 15 కుర్చీలను తన వంతు సాయంగా బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్. వనిత వాణి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ తరుపున బండి వేణుగోపాల్,అధ్యాపక సిబ్బంది సునీత, మునుస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు. బాలికలు అందరూ బాగా చదువుకుని ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు మంచి పేరు తేవాలని దాత సూర్య నారాయణ పేర్కొన్నారు. వీరికి కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్. వనిత వాణి కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పరిశుభ్రతా పనులు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

మండల పరిధిలోని మణే సముద్రంలో సప్తగిరి డిగ్రీ, పీజీ కళాశాలల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా బుధవారం గ్రామంలో వాలంటీర్లు పరిశుభ్రత పనులు నిర్వహించారు. వాలంటీర్లతోపాటు సప్తగిరి డిగ్రీ, పీజీ కళాశాలల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి, పరిపాలనాధికారి బి.గంగిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, వాలంటీర్లు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి మురికి కాలువలో చెత్తాచెదారం, ప్లాస్టిక్ తదితర వస్తువులను వేయరాదని సూచించారు. చెత్తను చెత్త బండికి ఇవ్వాలని, కాలువ శుభ్రంగా ఉంటే మురికి నీరు నిలబడకుండా, వాసన రాకుండా, దోమలు పెరగకుండా ఉంటాయని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మురికి కాల్వలను శుభ్రపరిచి కాలువకు ఇరువైపులా సున్నం, బ్లీచింగ్ పౌడర్ చల్లారు. అదే విధంగా మంచినీటి ట్యాంకు పరిసర ప్రాంతాలను శుభ్రపరచి బ్లీచింగ్ చేశారు. సున్నం చల్లడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏ.కేశవరెడ్డి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సుబ్బరాయ సాగర్ నుండి పుట్లూరు చెరువుకు నీరు విడుదల చేయనున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి



ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండలంలోని సుబ్బరాయ సాగర్ నుండి పుట్లూరు, కోమటికుంట్ల, గరుగు చింతలపల్లి గ్రామాల చెరువులకు గురువారంనీటిని విడుదల చేస్తున్నట్లు సింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. ఉదయం 9 గంటలకు జల హారతి ఇచ్చి నీటిని విడుదల చేయడంతో పాటు 29వ డిస్ట్రిబ్యూటర్ కాలువలకు నీటిని సరఫరా చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని వరకు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నీటి ద్వారా పుట్లూరు కోమటికుంట్ల గరుగు చింతలపల్లి గ్రామస్తులకు తాగునీటి సమస్య ఎక్కువగా ఉన్నందున ఈ నీరు విడుదల ద్వారా వారికి తాగునీటి సమస్య తీరుతుందని ఆమె తెలిపారు.

## ఢిల్లీ బాంబు పేలుళ్లకు నిరసనగా శాంతిర్యాలీ




ప్రజాభూమి, హిందూపురం టౌన్

దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన బాంబు దాడిని నిరసిస్తూ బుధవారం పట్టణంలో టిడిపి ఆధ్వర్యంలో విద్యార్థుల శాంతి ర్యాలీ నిర్వహించారు. చిన్న మార్కెట్ పొట్టి శ్రీరాములు విగ్రహం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగింది. అంబేద్కర్ సర్కిల్ లో జాతీయ జెండాలు ప్రదర్శిస్తూ మానవహారంగా ఏర్పడి ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ ప్ల కార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి సమన్వయకర్త పావులూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఢిల్లీలో జరిగిన ఘటన చాలా దురదృష్టకరమన్నారు. 12 మంది అమాయకులు ప్రాణాలకు కోల్పోవడం జరిగిందని, ఇలాంటి సంఘటన మళ్లీ పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## అందరికీ సొంత ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

అర్హత ఉన్న పేదలందరికీ సొంత ఇంటి కలను సాకారం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన పథకం కింద ముద్దిరెడ్డిపల్లి, మార్కండేయ నగర్ లో నూతన గృహ నిర్మాణానికి భూమిపూజ చేసి నూతన గృహాలను లబ్ధిదారులతో గృహ ప్రవేశాలను చేయించారు. ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య తో పాటు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత ప్రభుత్వం తక్కువ, మధ్య ఆదాయ వర్గాలకు అవసరమైన గృహాలను అందించడానికి ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన పథకం అమలు చేయడం జరుగుతోందన్నారు. ఈ పథకంలో అర్హత కలిగిన వారికి గృహ రుణంపై సబ్సిడీ ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హత ప్రమాణాలు, వ్యక్తి ఆదాయం, నివాస స్థలం, సొంత ఇల్లు లేని వారు ఈ పథకం కింద నూతన గృహాలను నిర్మించుకోవచ్చని చెప్పారు. దేశంలోని మురికివాడలను నిర్మూలన చేసి అన్ని పట్టణ గృహాలకు పక్కా ఇల్లు అందించడమే ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన పథకం లక్ష్యమని తెలియజేశారు. అనంతరం అర్హత కలిగిన లబ్ధిదారులకు 450 మందికి గృహ రుణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు హరీష్ కుమార్, ఉప్పర చంద్ర, హౌసింగ్ ఏ.ఈ. ఫణిరాజ్, హౌసింగ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# టిడిపికి కార్యకర్తలే బలం

-అందరూ బాధ్యతాయుతంగా పని చేయాలి -నియోజకవర్గ సమన్వయకర్త పావులూరి శ్రీనివాసరావు






ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి పెట్టని కోటగా ఉందంటే అందుకు కార్యకర్తలే ముఖ్య కారణమని ఆ పార్టీ హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త పావులూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. పదవులు పొందిన నాయకులు పార్టీ అభ్యున్నతి కోసం అంకితభావంతో పని చేయాలన్నారు. బుధవారం శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షులు వడ్డే అంజనప్ప ఆధ్వర్యంలో ఇటీవల పార్టీలో వివిధ పదవులు పొందిన నాయకులు, క్లస్టర్, బూత్ ఇన్చార్జిల ప్రమాణ స్వీకారం మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఎమ్మెల్యే బాలకృష్ణ నాయకత్వంలో కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. నీతి, నిజాయితీతో పనిచేసే కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో ఉండడం పార్టీ చేసుకున్న అదృష్టమన్నారు. రాష్ట్రంలోనే తెలుగుదేశం పార్టీలో హిందూపురం నియోజకవర్గానికి ప్రత్యేకమైన గుర్తింపు, గౌరవం ఉందని, దాన్ని కాపాడుతుండేది ముమ్మాటికీ కార్యకర్తలేనని హర్షధ్వానాల నడుమ తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో ఎన్నో పోరాటాలు చేశారని, వారందరికీ గుర్తింపు తప్పకుండా ఉంటుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, నియోజకవర్గ వ్యాప్తంగా అధిక స్థాయిలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ధర్మవరం యువతకు కొత్త దిశగా ఉచిత బ్యాంక్ కోచింగ్ కార్యక్రమం ప్రారంభం

- విద్యార్థుల భవిష్యత్తు కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత - మంత్రి సత్యకుమార్ యాదవ్
- విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణమే నా లక్ష్యం - మంత్రి సత్యకుమార్ యాదవ్
- సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో శిక్షణకు రూ.1.83 లక్షల సహాయం : మంత్రి చేతుల మీదుగా చెక్కు ప్రదానం





ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం నియోజకవర్గంలోని ప్రతి విద్యార్థి ఉద్యోగం సాధించేలా కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి అనుగుణంగా వివిధ శిక్షణా కార్యక్రమాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు. గత నెల 16వ తేదీన సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ సహకారంతో పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో “శిక్షణ అర్హత పరీక్ష” నిర్వహించబడింది. ఈ పరీక్షకు మొత్తం 120 మంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో ప్రతిభ ఆధారంగా ఎంపికైన 12 మంది విద్యార్థులు గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్‌లో ఉచితంగా శిక్షణ పొందే అవకాశం కల్పించబడింది. ఎంపికైన విద్యార్థులను నంద్యాలకు ప్రత్యేక బస్సులో విజయవంతమైన శిక్షణ కోసం పంపించే కార్యక్రమం బుధవారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరై, విద్యార్థులను ప్రత్యేక బస్సు ద్వారా స్వయంగా జండా ఊపి పంపించారు. ఈ సందర్భంలో మంత్రి మాట్లాడుతూ.. “ధర్మవరం నియోజకవర్గంలోని ప్రతి విద్యార్థి ఉద్యోగం పొందే స్థాయికి ఎదగడం మన అందరి బాధ్యత. చదువుతో పాటు ఉద్యోగానికి దారితీసే శిక్షణలు చాలా అవసరం. ఈ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందే విద్యార్థులు భవిష్యత్తులో ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాల్లో ఉత్తమ స్థాయిలో నిలవాలని ఆశిస్తున్నాను,” అని అన్నారు. అలాగే బ్యాంకింగ్ శిక్షణా కార్యక్రమం నిర్వహణకు సహకరించిన సంస్కృతి సేవా సమితి తరపున రూ. 1,83,600 చెక్కును మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి సేవా సమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమంపై వైకాపా బైక్ ర్యాలీ

- అనుమతి లేదంటూ అడ్డుకున్న పోలీసులు
- పాదయాత్రగా ర్యాలీ చేపట్టిన దీపిక, పార్టీ శ్రేణులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలని కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైయస్సార్సీపి ఆధ్వర్యంలో బుధవారం హిందూపురం పట్టణంలో ప్రజా ఉద్యమం పేరిట ర్యాలీ నిర్వహించారు. వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త దీపిక ఆధ్వర్యంలో ప్రైవేట్ మెడికల్ కళాశాలకు వ్యతిరేకంగా చేపట్టి బైక్ ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు వైసీపీ కార్యాలయం చేరుకుని బైక్ ర్యాలీ కాకుండా నడుచుకుంటూ ర్యాలీ చేయాలని వైసిపి సమన్వయకర్తతో చర్చించారు. వైసీపీ సమన్వయకర్త దీపిక తదితర పార్టీ శ్రేణులు స్థానిక వైసీపీ కార్యాలయం నుండి జై జగన్, కూటమి ప్రభుత్వం డౌన్ డౌన్, కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ ఆపాలి అంటూ నినాదాలు చేస్తూ రిలయన్స్ పెట్రోల్ బంక్ సర్కిల్, గుర్నాథ్ సర్కిల్, సద్భావన సర్కిల్ మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు, వందలాదిమంది కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బైఠాయించారు. సమస్యలతో కూడుకున్న వినతిపత్రం ఇవ్వడానికి దాదాపు అర్ధగంట పాటు వేచి ఉన్నప్పటికీ తహసిల్దార్ వెంకటేష్ అందుబాటులో లేకపోవడంతో వైసిపి నాయకులు, కార్యకర్తలు రెవెన్యూ సిబ్బందిని వ్యతిరేకిస్తూ ప్రధాన రహదారిలో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బాలకృష్ణ డౌన్ డౌన్, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరి నశించాలి అంటూ నినాదాలు చేస్తూ దాదాపు గంటపాటు బైఠాయించారు. దీంతో రాకపోకలు స్తంభించిపోయాయి. పోలీసులు రోడ్డుపై వాహనాలు ఎక్కువగా నిలిచిపోయాయని రోడ్డుపై ధర్నా చేయడంతో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులతో చర్చించి సమస్యను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ హారతి నిరసన కార్యక్రమం వద్దకు చేరుకొని వినతి పత్రం స్వీకరించారు. అనంతరం సమన్వయకర్త దీపిక మాట్లాడుతూ, ప్రైవేట్ మెడికల్ కళాశాలలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనగా బైక్ ర్యాలీ చేపడితే పోలీసులు కూడా అడ్డుకోవడం తగదన్నారు. తహసిల్దార్ కార్యాలయం వద్దకు విచ్చేసి వినతి పత్రం సమర్పిస్తామంటే అక్కడ ఒక అధికారి కూడా లేకపోవడం చూస్తే ప్రజా పరిపాలన ఏ విధంగా ఉందో ఇట్టే అర్థమవుతుందని విమర్శించారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా వైసీపీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా వైకాపా నాయకులు, కార్యకర్తలు, సంస్థాగత నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయచోటిలో సీఎం చంద్రబాబు పర్యటన -ఒంటిమిట్ట టిడిపి నాయకుల కొమర వెంకట నరసయ్య



ప్రజా భూమి ఒంటిమిట్ట:
రాయచోటి నియోజకవర్గ పరిధిలోని చిన్నమండెంలో ప్రభుత్వం నిర్మించిన గృహాలను ప్రారంభించేందుకు ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు విచ్చేశారు ఈ సందర్భంగా ఒంటిమిట్ట మండల టిడిపి నాయకులు పెద్ద ఎత్తున రాయచోటికి తరలివెళ్లి, ముఖ్యమంత్రిని కలుసుకున్నారు. సభా వేదిక వద్ద ముఖ్యమంత్రి రాక కోసం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఉత్సాహంగా వేచి ఉన్నారు. భారీగా మహిళలు, యువకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనడంతో కార్యక్రమ ప్రాంగణం జనసందోహంగా మారింది ఒంటిమిట్ట మండల పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య ఆధ్వర్యంలో మండల సీనియర్ నాయకులు, యూనిట్ ఇన్‌చార్జ్ మామిళ్ల ఈశ్వరయ్య, గంగపేరూరు గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి, మాధవరం గ్రామ పంచాయతీ యువ నాయకులు నాగార్జున, మటం రాజు తదితరులు ముఖ్యమంత్రిని కలసి వివిధ అభ్యర్థనలు సమర్పించారు అలాగే రాజంపేట పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీమతి వాణి రాజు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రిని కలిశారు ఒంటిమిట్ట మండల ప్రజలకు మౌలిక సదుపాయాల మెరుగుదల, అభివృద్ధి పనుల వేగవంతం వంటి అంశాలపై ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసినట్లు టిడిపి నాయకులు తెలిపారు.

# పేదవాడి కల నెరవేరుస్తావా చరిత్రహీనునిగా మిగిలిపోతావా

**● ప్రభుత్వం ఒక మంగళవారం రోజు చేసే అప్పుతో మెడికల్ కళాశాలలు పూర్తి ● ఐదువందల కోట్ల మెడికల్ కళాశాల ఆస్తికి ఏడాదికి ఐదువేల బాడుగ. ● ప్రజా సమస్యలపై వైసీపీ నిరంతరం పోరాటం ● ఆది.. సోది నారాయణరెడ్డి మర్యాదగా మాట్లాడు : ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి**







ప్రజాభూమి,పులివెందుల
పేదవాడి కల నెరవేరుస్తావా చరిత్ర హీనునిగా మిగిలిపోతావా ముఖ్యమంత్రి చంద్రబాబూ నువ్వు రాష్ట్రానికి ఒక శనిలా దాపురించావని,ప్రభుత్వం ఒక మంగళవారం రోజు చేసే అప్పుతో మెడికల్ కళాశాలలు పూర్తి పూర్తి అవుతాయని పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు చేపడుతున్న రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రజా ఉద్యమానికి విశేష స్పందన లభించింది. పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి నాయకత్వం లో స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలతో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ఉద్యమంలో అవినాష్ రెడ్డితో పాటు మునిసిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి , వైయస్ మదన్ మోహన్ రెడ్డి , ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి లు పాల్గొన్నారు.ర్యాలీ అనంతరం ఆర్డీవో కార్యాలయం లో ఏవో రవీంద్రారెడ్డికి ప్రభుత్వ మెడికల్ కళాశాల ల ప్రైవేటీకరణ ఆపాలంటూ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటికరణ కాకుండా ఆపాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థు లకు, ప్రజలకు విద్య, వైద్యం దూరం అవుతుంద న్నారు.ప్రభుత్వం వారంలో చేసే అప్పులో ఒక మంగళవారం రోజు చేసే అప్పుతో మెడికల్ కళాశాలలను పూర్తి చేయవచ్చున్నారు. కూటమి నాయకులకు లబ్ధి చేసేందుకు ఐదు కోట్ల మెడికల్ కళాశాల ఆస్తికి ఏడాదికి ఐదువేల బాడుగ నిర్ణయించారన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డి మాట్లాడు తూ రాష్ట్రంలో దోపిడీ రాజ్యం నడుస్తుందని,జేబులు నింపుకోవడంలో కూటమి నాయకులు ముందున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రెండు లక్షల 25 వేల కోట్ల రూపాయలు అప్పు చేశారని ధ్వజమెత్తాడు. గత ప్రభుత్వంలో రాష్ట్రం లోని 17 మెడికల్ కళాశాల నిర్మాణాల కోసం ఐదువేల కోట్లు నిధులు మంజూరు చేశారని ఆయన గుర్తు చేశారు 3500 కోట్లు నిధులు మందు మంజూరు చేస్తే రాష్ట్రంలో 17 కళాశాలల నిర్మాణాలు పూర్తి అయితాయన్నారు. కానీ కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలు పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. ప్రైవేటీకరణ ఉపసంహరించేవరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.బాబు రాష్ట్రానికి పట్టిన శని లా దాపురించాడని,ప్రజా సమస్యలపై వైసీపీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు.

**ఆది... సోది నారాయణరెడ్డి మర్యాదగా మాట్లాడు**

ఆదినారాయణ రెడ్డి ఒక సోది నారాయణరెడ్డి అని మర్యాదగా మాట్లాడేది నేర్చుకోవాలని ఎంపీ వై ఎస్ అవినాష్ రెడ్డి హెచ్చరించారు. ఆదినారాయణ రెడ్డి పులివెందుల ప్రజలను ఏం పీకుతారు అనే మాటలు మాట్లాడుతున్నారని ప్రజలు సంయమ నంతో ఉన్నారు కాబట్టి లేదంటే మీ ఇంటికి వచ్చి కూర్చుంటారన్నారు ఇప్పటికైనా మర్యాదగా మాట్లాడేది నేర్చుకోవాలని ఆదినారాయణ రెడ్డికి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైకాపా పట్టణ అధ్యక్షులు నియోజకవర్గ మండలాధ్యక్షులు జడ్పిటిసిలు ఎంపీపీలు ఎంపీటీసీలు కౌన్సిలర్లు అన్ని అనుబంధం విభాగాల నాయకులు మహిళలు విద్యార్థులు నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీలో భారీ జన సమీకరణతో బివిఎస్ఆర్ బ్రదర్స్

**-బివిఎస్ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డిని అభినందించిన ఎంపీ**

ప్రజాభూమి, పులివెందుల
వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పులివెందులలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకం గా నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని పులివెందుల పట్టణంలోని పాత ఎమ్మెల్యే కార్యాలయం నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీకి తొండూరు మండలం నుండి బి.వి.ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో భారీ జన సమీకరణతో ర్యాలీ కార్యక్రమానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా బివి సుబ్బారెడ్డి మాట్లాడుతూ కూటమి నాయకులు కుట్రలు పన్నుతూ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడం చాలా దారుణం అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మించడం జరిగిందన్నారు. అందులో ఐదు కాలేజీలు పూర్తిస్థాయిలో పూర్త య్యాయి అన్నారు. అలాంటి కాలేజీలను ప్రైవేటు పరం చేయడం చాలా దారుణమన్నారు. మన పిల్లల భవిష్యత్తు గుర్తుచేసుకొని మెడికల్ కాలేజీ లు ప్రైవేటుపరం చేయకుండా మనమే పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తే పేద,మధ్య తరగతి విద్యార్థులు ఇబ్బందులు పడతారన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి నియోజకవర్గం నుండి ఇంత భారీ జనం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ అయిపోయిన అనంతరం బి వి



ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి.విసుబ్బారెడ్డి బ్రదర్స్ ను ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అభినందించారు.

# అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలి

**- ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత**



ప్రజాభూమి, వేంపల్లె
అన్ని రంగాల్లో మహిళలు ముందున్నారని, బాలికలు తాము ఎంచుకున్న రంగాల్లో అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని వేంపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత అన్నారు. బుధవారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవ ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత నెలలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లోని విజేతలకు సిడిపిఓ వి.సునీత చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాలికలు విద్యతో రాణించి ఉన్నతస్థాయికీ ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే చూట్టు ఉన్న పరిసరాలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి స్థితిలో కూడా విద్యను మధ్యలో ఆపకూడదని, తల్లిదండ్రులు 18 ఏళ్లు నిండని పిల్లలకు పెళ్లి చేస్తామన్న ఆలోచనకీ వస్తే 1098 చెల్డ్ హెల్ప్ లైన్ కి కాల్ చేయవచ్చున్నారు. ఎటువంటి సమస్యనైనా 1098 కీ తెలియపరిస్తే వెంటనే అధికారులు చర్యలు తీసుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి హెచ్ఎం చెరుకూరు శ్రీనివాసులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు డా.స్వర్ణలత, సుభాషిణి, హసీన, శ్రావణి, భారతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయండి

**- ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్. తులసిరెడ్డి**



ప్రజాభూమి, వేంపల్లె
కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్. తులసి రెడ్డి సూచించారు. బుధవారం పోరుమామిళ్ల మండల కమిటీ అధ్యక్షుడు డా.అన్వర్, తులసిరెడ్డిని కలిశారు. అనంతరం శాలువతో సత్కరించారు. పార్టీ పటిష్టత, విస్తరణ, అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ వైకాపా, టిడిపి కూటమి పార్టీలు రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశాయని మండిపడ్డారు. కేవలం 17 నెలల్లో రూ.2.27 లక్షల కోట్లు అప్పు చేసిందని టీడీపీ కూటమిపై ధ్వజమెత్తారు. ఈ విషయంలో చంద్రబాబు నైతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని తులసిరెడ్డి సూచించారు.

# కౌన్సిలర్ కిషోర్ ఆధ్వర్యంలో భారీగా ర్యాలీకి తరలివచ్చిన జనాలు

**నాలుగో వార్డు ప్రజలను అభినందించిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి**





ప్రజాభూమి,పులివెందుల
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలు పు మేరకు బుధవారం మెడికల్ కాలేజీలో ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా పులివెందులలో వైకాపా పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీని పాత ఎమ్మెల్యే కార్యాల యం నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు నిర్వహిం చారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి నాలుగోవ వార్డు కౌన్సిలర్ పట్టణ ఉపాధ్యక్షుడు పార్లపల్లి కిషోర్, ఫైర్ రామకృష్ణ ఆధ్వర్యంలో భారీ జనాన్ని వార్డు నుండి తరలించారు. ఈ సందర్భంగా నాలుగో వార్డ్ మహిళలు ఇంత పెద్ద ఎత్తున ర్యాలీకి తరలి రావ డంతో వారిని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అభినం దించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ పిల్లల భవిష్యత్తు కోసం మీరు మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ వ్యతిరేకించి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం జగనన్న నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయాలని చూస్తుందన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు ప్రభుత్వం అంగీకరిస్తే మనము వైకాపా పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# ఒంటిమిట్టలో 104 సేవల తనిఖీ - దర్జిపల్లిలో వైద్య సేవలపై అదనపు జిల్లా వైద్యాధికారి సమీక్ష




ప్రజా భూమి ఒంటిమిట్ట:
అదనపు జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ రవిబాబు బుధవారం ఆకస్మికంగా ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దర్జిపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న 104 సంచార వైద్య సేవలు మరియు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు సమీకరణ సందర్భంగా డాక్టర్ రవిబాబు గారు వైద్య సిబ్బందితో మాట్లాడుతూ, ప్రజలకు సమయానుసారం నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా చూడాలని సూచించారు. టీకా కార్యక్రమం సక్రమంగా కొనసాగుతున్న తీరు, మందుల నిల్వలు, రోగుల రికార్డు నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు అలాగే గ్రామ ప్రజలతో కూడా మాట్లాడి, ప్రభుత్వ వైద్య సేవల పట్ల వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రోగుల ఆరోగ్య పరిస్థితి, శుభ్రతా చర్యలు, తాగునీటి సదుపాయాలు వంటి అంశాలపై స్థానిక సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు అందజేశారు డాక్టర్ రవిబాబు గారు మాట్లాడుతూ, “ప్రతి గ్రామ ప్రజలు ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని కొనసాగించేందుకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి. వైద్య సిబ్బంది ప్రజలతో సాన్నిహిత్యంగా వ్యవహరించి, ప్రతి ఒక్కరికీ అవసరమైన చికిత్స, టీకాలు అందేలా కృషి చేయాలి” అని సూచించారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఏఎన్ఎం లు, గ్రామ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# జస్వంతి తల్లిదండ్రులకు న్యాయం చేయాలి

**జస్వంతి మరణానికి కారణమైన శ్రీ చైతన్య యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి**

**దళిత ఫెడరేషన్ ఆఫ్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలాప్రసాద్**



ప్రజాభూమి,పులివెందుల
జస్వంతి మరణానికి కారణమైన శ్రీ చైతన్య యాజ మాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి, జస్వంతి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని దళిత ఫెడరేషన్ ఆఫ్ జాతీయ అధ్యక్షుడు కోలా ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్ పరిధిలోనీ శ్రీ చైతన్య కె -7 విద్యాసంస్థలో సోమవారం ఉదయం జస్వంతి అనే 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని అనుమానాస్పదంగా మృతి చెందడం జరిగింది అన్నారు. విద్యార్థిని మరణానికి గల కారణాలను పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విద్యార్థినిని ప్రైవేట్ హాస్పిటల్లో తిప్పి చివరి క్షణంలో రిమ్స్ హాస్పిటల్ కు తరలించి పోస్టుమార్టానికి తీసుకువెళ్లడం జరిగిందని ఆయన అన్నారు. ఇదంతా అమ్మాయి చనిపోయిన తర్వాత తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడం దుర్మార్గమని వారన్నారు. విద్యార్థిని మరణానికి శ్రీ చైతన్య విద్యాసంస్థల యజమాన్యం కారణం కావున జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అసలైన దోషులను పట్టుకొని వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం చొరవ తీసుకొని జస్వంతి మరణానికి గల కారణాలను నిగ్గు తేల్చాలని ఆయన కోరారు.

## 14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**- గ్రంథాలయ అధికారిణి వనజ కుమారి**

ప్రజాభూమి, వేంపల్లె
ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వేంపల్లె శాఖ గ్రంథాలయ అధికారిణి వనజ కుమారి అన్నారు. 14న పిల్లల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ పితామహులకు నివాళి, 17న వ్యాసరచన పోటీలు, 18న చిత్రలేఖన, 19న మహిళా దినోత్సవం, 20న వారోత్సవ ముంగిపు వేడుకలతో పాటు గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. ఈ వారోత్సవాల్లో అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలని కోరారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

గురువారం 13 నవంబర్ 2025


# అమ్మో..ఆ రోడ్డు పై ప్రయాణమా..!

● వాన వస్తే బురదలో ప్రయాణం ● ఎండలో దుమ్ము, ధూళితో నానావస్థలు ● కోట - నాయుడుపేట రోడ్డు దుస్థితి ● మెట్టు గ్రామం వద్ద నరకం చూస్తున్న ప్రజలు ● బడికి వెళ్లాలంటే వర్షం పడితే బురదలో..ఎండ కాస్తే దుమ్ము, ధూళిలో పట్టించుకోని అధికారులు ● ప్రభుత్వాలు మారిన కోట - నాయుడుపేట రోడ్డును పట్టించుకొనే దిక్కు ఎక్కడ ● కూటమి ప్రభుత్వంలోనైనా కోట - నాయుడుపేట రోడ్డు బాగుపడేనా ● సూళ్లూరుపేట - గూడూరు ఎమ్మెల్యేలు స్పందించండి ● డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్..కాస్తా ఇటు చూడండి అయ్యా

ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలం కోట - నాయుడుపేట రోడ్డు పై ప్రయాణం చేయాలంటే వర్షం వస్తే బురదలో..ఎండ కాస్తే దుమ్ము, ధూళితో చచ్చిపోతున్నాం. వాహనదారులు, జనం గగ్గోలు పెడుతున్నారు. మా ఓట్లు అయితే కావాలి గాని మా బాగోగులు పట్టించుకోరా..అంటూ పాలకుల తీరుపై జనం దుమ్మెత్తిపోస్తున్నారు. ఇదీ కోట మండలంలోని కోట నుంచి వయా విద్యానగర్, గూడలి, మెట్టు మీదుగా నాయుడుపేట వరకు రోడ్డు దుస్థితి. కోట - నాయుడుపేట ఆర్ అండ్ బి రోడ్డు మెట్టు, విద్యానగర్, గూడలి పలుచోట్ల అత్యంత దారుణంగా తయారైంది. ఈ రోడ్డు పై నిత్యం వందలాది వాహనాలు రాకపోకల సాగిస్తాయి. అధికారులు రోడ్డును అభివద్ధి చేసే క్రమంలో రోడ్డును తిరగేసి వదిలేశారు. దీంతో రోడ్డు పై వాహనాల రాకపోకల సమయంలో దుమ్ము, ధూళి భారీగా ఎగసిపడుతూ పాదచారులు, ద్విచక్ర వాహనదారుల పై పడుతుంది. ఈ ప్రాంతంలో జనం దుమ్ము, ధూళితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గగ్గోలు పెడుతున్నారు. మెట్టు గ్రామం వద్ద రోడ్డు బురద మయంగా మారడం తో పిల్లలు, బురదల్లోనె బడికీ పోయే పరిస్థితి సంవత్సరాల నుండి తరబడి రోడ్డు పై తారు వేయకుండా ఆర్అండ్బి అధికారులు నిర్లక్ష్యం వహించడం పై జనం మండిపడుతున్నారు. ముఖ్యంగా మెట్టు గ్రామంలో నిత్యం ప్రయాణికులతో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులతో రద్దీగా ఉంటుంది. ప్రయాణికులు, విద్యార్థులు బస్సుల కోసం వేచి ఉండే సమయంలో రోడ్డు పై వెళ్లే వాహనాలతో దుమ్ము లేచి వారి పై పడుతోంది. వర్షంలో బురద నీరు పడుతుంది. బురద పడటంతో పిల్లలు స్కూల్ కు వెళ్లకుండా ఇంటికి తిరుగు ప్రయాణం అవుతున్నారు. దుమ్ము రేగడం వల్ల కళ్లల్లో పడి పలు సార్లు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. మెట్టు, విద్యానగర్ సెంటర్లోని దుకాణాలు, నివాస గృహాలు దుమ్ము ధూళితో నిండిపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పై తారు వేసి దుమ్ము, ధూళి నుంచి తమను కాపాడాలని వాహన దారులు, కోట - నాయుడుపేట వెళ్లే గ్రామాల ప్రజలు అధికారులను ముక్తకంఠంతో కోరుతున్నారు.

**డిప్యూటీ సియం సారు.. స్పందించండి** :కోట - నాయుడుపేట రోడ్డు దుస్థితి పై పంచాయతీ రాజ్ శాఖ.. గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖ..అటవీ - పర్యావరణ




శాఖ..సైన్స్ మరియు టెక్నాలజీ శాఖల మంత్రి కొనేదల పవన్ కళ్యాణ్ స్పందించాలని 40కీ పైగా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వాలు మారిన కోట - నాయుడుపేట రోడ్డు ను పట్టించుకొనే నాథుడే లేరు. కనీసం కూటమి ప్రభుత్వంలోనైనా కోట - నాయుడుపేట రోడ్డు బాగుపడేనా అంటూ ప్రజలు వాపోన్నారు. రెండు నియోజకవర్గాలకు చెందిన రోడ్డు కావడంతో గూడూరు, సూళ్లూరుపేట ఎమ్మెల్యేలు స్పందించాలని ప్రజలు కోరుకుంటున్నారు...

## మానవత్వాన్ని చాటుకున్న నాయకుడు - ఆర్కేట్ మహేంద్



ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలంలో ఉన్నటువంటి జమీన్ కొత్తపాలెం పంచాయతీలోని తూపిలిపాలెం గ్రామంలో పూట గడవని నిరుపేద ఎస్టీ కుటుంబాలకు ఆధార్ కార్డులు లేనందున ప్రభుత్వము ప్రవేశపెట్టే పథకాలకు మరియు ప్రభుత్వ హాస్పిటల్స్ నందు వైద్యము చేసుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో మత్స్యకార గ్రామ పెద్ద కాపు మరియు టిడిపి నాయకుడు ఆర్కేట్ మహేంద్ర బుధవారం నాడు ట్రైబల్ కుటుంబాలను మండల రెవెన్యూ ఆఫీసుకు తీసుకువచ్చి మండల ఎమ్మార్వో సయ్యద్ ఇక్బాల్ తో చర్చించి సచివాలయంలో 20 ఆధార్ కార్డులను వచ్చేటట్లు నమోదు చేపించి తన మానవత్వాన్ని చాటుకున్నాడు. నిరుపేదల అవసరాలను గుర్తించి వారికి ప్రజా సేవ చేసిన వారే ప్రజల మన్ననలు పొంది ప్రజా నాయకుడిగా ఎప్పటికీ గుర్తింపు పొందుతారని వారిని మండలంలో మిగతా నాయకులు కూడా ఆదర్శంగా తీసుకుని ప్రజలకు మేలు చేయాలని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోఓ శ్రీనివాసులు ఆ గ్రామానికి చెందిన టిడిపి యువకుడు గోవిందు తదితరులు పాల్గొన్నారు...

## గూడూరులో భారీ నిరసన ర్యాలీ

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్




మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై నిరసనగా భారీ ర్యాలీలో పాల్గొన్న గూడూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి శ్రేణులు. గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మెరిగా మురళి ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ. ప్రత్యేకంగా పాల్గొన్న కొడవలూరు భక్తవత్సల్ రెడ్డి, పేర్నేటి శ్యాం ప్రసాద్ రెడ్డి. భారీగా తరలివచ్చిన వైఎస్సార్సీపీ శ్రేణులు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై ప్రజలతో కలిసి నిరసన చేపట్టిన వైఎస్సార్సీపీ. ర్యాలీలో పాల్గొన్న మేరీగ మురళితో కలిసి పాల్గొన్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ, మండల కమిటీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు నాయకులు...

## ఇంటి నిర్మాణాలు ఒక చరిత్ర

● కార్యక్రమంలో నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

● ఇళ్లు లేనివారికి పక్కా ఇళ్లు మంజూరు చేయాలని ఉద్దేశం



ప్రజాభూమి ప్రతినిధి - నగరి:

ఇంటి నిర్మాణాలు రాష్ట్ర చరిత్రలో లిఖించబడే అంశమని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా చేపడుతున్న 3 లక్షల ఇళ్లలో భాగంగా నగరి పట్టణ పరిధిలో మంజూరైన నివాసాలను బుధవారం ఆయన ప్రారంబించారు. బుధవారం మున్సిపల్ పరిధి చింతలపట్టెడలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలో ఇళ్లు లేనివారికి పక్కా ఇళ్లు మంజూరు చేయాలని ముఖ్యఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఇళ్లు మంజూరు చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదన్న ముఖ్యమంత్రి ఉద్దేశ్యమే, ఈ పథక నిర్వహణకు కారణమన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ సుబ్రమణ్యం, ఈడీ శంకరప్ప, డీఈ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో పేలుళ్ల నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు

### -తిరుచానూరులో వాహనాలపై క్షుణ్ణమైన తనిఖీలు

ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు



ఇటీవల ఢిల్లీలో చోటుచేసుకున్న పేలుళ్ల ఘటనలను దృష్టిలో ఉంచుకొని తిరుపతి జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తమైంది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తిరుపతి రూరల్ మండలంలోని తిరుచానూరు



పరిధిలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేశారు. ఈ క్రమంలో తిరుచానూరు - పూడి రహదారి వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు చేసి ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బృందాలు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నాయి. ప్రతి వాహనాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ.. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువుల పై పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ప్రజల భద్రత మాకు అత్యంత ప్రాధాన్యత. ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నారు. వాహన తనిఖీల సమయంలో ప్రజలు, వాహనదారులు సహకరించాలని కోరుకుంటున్నాం అని ఎస్సై అశోక్ తెలిపారు...

# వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై నిరసన 'గళం'..!

- తిరుచానూరులో నిరసన ర్యాలీ చేపట్టిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా తరలి వచ్చిన నేతలు
- రెండేళ్లలో 2450 ఎంబీబీఎస్ సీట్లు కోల్పోయిన విద్యార్థులు




ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

గత ప్రభుత్వంలో కట్టించిన వైద్య కళాశాలలను ప్రభుత్వం తరపున నిర్వహించకుండా పీపీపీ పద్దతిలో ప్రైవేటీకరణ చేయడానికి ప్రభుత్వం సంకల్పించడంతో అందుకు వ్యతిరేకంగా వైఎస్ఆర్‌సీపీ నేతలు నిరసన గళం వినిపించారు. కేంద్ర పార్టీ కార్యాలయం ఇచ్చిన ఆదేశాల మేరకు చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో తిరుచానూరు ఘంటశాల విగ్రహం నుంచి పంచాయతీ కార్యాలయంకు వరకు భారీ ర్యాలీ జరిగింది. అమ్మవారి సన్నిధిలో జరుగుతున్న నిరసన ర్యాలీకి చంద్రగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు తరలివచ్చారు. తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు గ్రామలలోని ఘంటశాల విగ్రహం వద్దకు చేరుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రభుత్వ తీరును ఎండగడుతూ నిరసనలను హొరెత్తించారు. చంద్రబాబు ప్రభుత్వంపై విమర్శలు ఎక్కుపెట్టారు. ప్రభుత్వం తరపున మెడికల్ కాలేజీలను నిర్వహించడం చేతకాకుండా ప్రైవేటీకరణ చేయాలని చూడటం వారిచేతకాని తనానికి నిదర్శనమని మండిపడ్డారు. చంద్రబాబు ప్రభుత్వం పేదలకు వైద్య విద్య, మెరుగైన వైద్యాన్ని దూరం చేయడానికి కంకణం కట్టుకుందని, అందులో భాగమే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయమని పార్టీలోని పలువురు ముఖ్య నేతలు ఆరోపించారు. ముందుగా చంద్రగిరి నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరినీ పలుకరించి ర్యాలీకి సన్నద్ధం చేశారు. అనంతరం ఘంటశాల విగ్రహం నుంచి బయలుదేరిన






ర్యాలీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్లకార్డులు చేతబట్టుకుని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ అమరావతి నిర్మాణం చేయడానికి లక్షల కోట్లు అప్పులు చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం కేవలం 5వేల కోట్లు ఖర్చు పెట్టి వైద్య కళాశాలలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేరా..? అని ప్రశ్నించారు. అదేమీ పెద్ద సమస్య కాదని, పేదలకు వైద్య విద్యను దూరం చేయడానికి చంద్రబాబు ప్రభుత్వం చేసిన కుట్రలో భాగమే ప్రైవేటీకరణ అంశమన్నారు. కమీషన్ల కోసం ప్రభుత్వ నిధులతో నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి పెడుతున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంపై రాజకీయ కక్షలు పెట్టుకుని ఆ ప్రభుత్వంలో వైఎస్ జగన్ నిర్మించిన మెడికల్ కాలేజీలను అలాగే వదలేశారని, ఇప్పుడు ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారన్నారు. అలా చేయడం వల్ల రెండేళ్లలో 2450 ఎంబీబీఎస్ సీట్లను ఏపీకి చెందిన విద్యార్థులు కోల్పోవాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సరైన భవనాలు లేకున్నా అనుమతులు తెచ్చుకుని మెడికల్ కాలేజీలను నిర్వహిస్తుంటే ఏపీలో వున్న భవనాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారన్నారు. తక్షణం ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోకుంటే జగనన్న నాయకత్వంలో ప్రజా ఉధ్యామన్ని మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

**ప్రభుత్వ తీరుపై యువత మండిపాటు**

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంశంపై ప్రభుత్వ తీరును యువత తిరస్కరిస్తూ అనేక రకాల విమర్శలతో మండిపడ్డారు. సీఎం డౌన్.. డౌన్.. ప్రైవేటీకరణను వెంటనే ఆపాలి.. మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలి.. చేతకాని సీఎం డౌన్..డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలతో హొరెత్తించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టడం వల్ల పోలీసులు అప్రమత్తమై సర్దుబాటు చేసే ప్రయత్నం చేసినప్పటికీ నాయకులు, కార్యకర్తలు వినిపించుకోక మరింత గట్టిగా అరుస్తూ ముందుకు కదిలారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంకు చేరుకుని అక్కడ విధులు నిర్వహించే పంచాయతీ ఈఓ మణికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడం అన్యాయం

### -ర్యాలీలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ నూకతోటి రాజేష్

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:

రాష్ట్రంలో మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడం అన్యాయం అని తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ నూకతోటి రాజేష్ అన్నారు. మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైయస్ఆర్సీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం సత్యవేడులో వైయస్ఆర్సీపీ మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నిరసన ర్యాలీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూకతోటి రాజేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ కళాశాలను ప్రవేటీకరణ చేయడాన్ని ప్రభుత్వం స్వస్తి పలకాలన్నారు. 17 మెడికల్ కళాశాలలో 10 మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడానికి ప్రభుత్వం కసరత్తు ప్రారంభించదన్నారు. అయితే దీనివల్ల నిరుపేద




విద్యార్థులకు వైద్య విద్యను అభ్యసించే అవకాశాలు సన్నగిల్లె అవకాశాలు ఉందన్నారు. దీంతో పాటు మెడికల్ కళాశాల ప్రైవేటీకరణతో వైద్య విద్య అభ్యసించడానికి విద్యార్థులకు ఆర్థిక భారం పెరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మెడికల్ కళాశాలను నిర్వహించాలని ఆయన కోరారు. అయితే వైద్య విద్య అభ్యసించాలనుకుంటున్న విద్యార్థుల భవిష్యత్తును కూడా ప్రభుత్వం పక్కనపెట్టి మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడం సబబు కాదన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న మెడికల్ కళాశాలను ఇంకా అత్యున్నత స్థాయి వైద్య విద్య అందేటట్టు ప్రభుత్వం చొరవ చూపాలే తప్ప, ఇందుకు భిన్నంగా ప్రైవేటీకరణ వైపు మొగ్గు చూపడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. అందువల్ల వైద్యవిద్యను అభ్యసించాలనుకుంటున్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేయకుండా యధాస్థితిగా కొనసాగించాలని ఆయన కోరారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అంతకు మునుపు పట్టణంలోనే దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నూక తోటి రాజేష్ స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. తదనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన తర్వాత స్థానిక తహసిల్దారు రాజశేఖర్కు దీనిపై వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల వైఎస్ఆర్ సీపీ నాయకులు ఏవీఎం బాలాజీ రెడ్డి, బిరేంద్ర వర్మ, నిరంజన్ రెడ్డి, బుజ్జి రెడ్డి, బెల్ట్ రమేష్, మస్తానమ్మ,పలని, పామాంజి రాజేష్,శ్రీధర్ రెడ్డి, పెద్దిరెడ్డి వంశి రెడ్డి, సురేష్ కుమార్, అపరంజి రాజు, శ్యామ్, జెబిఆర్ మునిరత్నం, చిన్న దొరై, మహేష్ రెడ్డి,హరిచంద్ర రెడ్డి,చలపతిరాజు,భాస్కర్ నాయుడు, గవర్ల కిష్టయ్య,మాధవి, ధనంజయు రెడ్డి, లాల్ బాబుయాదవ్, మనీ నాయుడు, దయాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, ఉజ్వల రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోటలోని ఎక్స్ట్రా మార్ట్ సమీపంలో డేంజర్ జోన్ గా పంట కాలువ కల్వర్ట్

- కోట గ్రామ పంచాయతీ వద్ద రోడ్డు క్రింద పగిలిన అండర్ డ్రైనేజీ పైపు లైన్
- కోటలో కొక్కుపాడు రోడ్డు ఎస్.ఏ.ఎల్.సి చర్చి ముందు భారీ గుంతలు
- నిద్రావస్థలో ఆర్ అండ్ బి, ఇరిగేషన్, కోట గ్రామ పంచాయతీ
- ప్రమాదంలో ప్రజల ప్రాణాలు పోతే ఎవరూ బాధ్యత వహించాలి
- ఆగిపోయిన పల్ల మాల - తుపిలిపాలెం సెంట్రల్ గవర్నమెంట్ డబుల్ రోడ్డు నిర్మాణ పనులు
- కోట ఆర్టీసీ నుండి క్రాస్ రోడ్డు వరకు పూర్తి కానీ రోడ్డు పనులు
- ఆర్టీసీ నుండి గోపాల్ రెడ్డి విగ్రహం వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తి
- గోపాల్ రెడ్డి విగ్రహం నుండి క్రాస్ రోడ్డు వరకు తారు రోడ్డు సింగల్ లేయర్
- బిల్లులు లేక రోడ్డు నిర్మాణం ఆపేసిన కాంట్రాక్టర్







ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలంలోని ప్రధాన రహదారుల గుంతలమయమై అధ్వానంగా మారాయి. దీంతో వాహన చోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ప్రయాణం మరింత ఇబ్బందికరంగా మారింది. కోటలోని గోపాల్ రెడ్డి విగ్రహం నుండి క్రాస్ రోడ్డు వరకు దాదా రాయి గుంట నుండి కొత్త పట్నం వరకు విద్యానగర్ నుండి గూడలి వరకు దాదా రాయి గుంట నుండి కోటమ్మ తల్లి దేవస్థానం వరకు ఉన్న ప్రధాన మార్గల్లో పరిస్థితి దారుణంగా ఉంది. అనునిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటుండడం గమనార్హం. ఇకనైనా ప్రభుత్వ అధికారులు, పాలకులు పట్టించుకొని రోడ్డు బాగు చేయాలని గ్రామీణులు వేడుకుంటున్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలకు ఆయువు పట్టుగాలాంటి రహదారులు దారుణంగా మారాయి. ప్రధాన రహదారులు రాళ్లు తేలి, గుంతలమయమైపోయాయి. అత్యంత ప్రమాదకర పరిస్థితిల్లో వాహనదారులు ప్రయాణిస్తున్నారు. నరకానికి నకళ్లుగా మారిన పల్లె దారుల్లో ఒళ్లు హూనమవ్వాల్సిందే. కోట మండలంలో ప్రదాన రహదారులన్నీ ఇదే పరిస్థితి. పట్టించుకొనే వారు లేక..బాగు చేసే పాలకులు చవిచూడక..రోడ్డు కష్టాలు కొనసాగక తప్పవని గ్రామీణుల్లో నైరాశ్యం నెలకొంది.

**ప్రధాన మార్గాలన్నీ గుంతలమయం**

కోట మండలంలోని ప్రధాన మార్గాలన్నీ గుంతలమయమై పోయాయి. కోటలోని ఎక్స్ట్రా మార్ట్ వద్ద నున్న పంట కాలువ కల్వటర్ డేంజర్ జోన్ లో ఉంది. కోట గ్రామ పంచాయతీ వద్ద నున్న అండ ర్ డ్రైనేజీ పైపు లైన్ పగిలి ప్రమాదకరంగా మారింది. విద్యానగర్ గాంధీ బొమ్మ నుండి నుంచి గూడలి వరకు దాదా రాయి గుంట నుండి కోటమ్మ తల్లి దేవస్థానం, దాదా రాయి గుంట నుండి కొత్త పట్నం వరక వెళ్లే రహ దారిలో సుమారు 20 గ్రామాలకు పైగా ఉన్నాయి. ఇవి మరమ్మతులకు నోచుకోక పూర్తిగా గుంతలు ఏర్పడి పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. పల్లమాల నుండి తుపిలి పాళెం వరకు సెంట్రల్ గవర్నమెంట్ డబుల్ రోడ్డు అపి వేయడంతో ఈ దుస్థితి నెలకొన్నాయి.

**రోడ్డును బాగు చేయించాలి. కోట పట్టణ ప్రజలు**

కోటలోని ఎక్స్ట్రా మార్ట్ వద్ద కొన్ని ప్రమాదాలు త్రుటిలో తప్పి పోయాయి. దాదా రాయి గుంట వద్ద ఎదురుగా వస్తున్న వాహనం కనపడకపోవడంతో వాహనాలు అదుపు తప్పి ముల్లపదలకి వెళ్లే పోయి త్రుటిలో ప్రమాదాలు తప్పాయి. ఇన్ని ప్రమాదాలు జరుగుతున్నా..నాయకులు, అధికారులు తెలిసి తెలియనట్లు వెళుతుండడం ఏంటో అర్థం కాలేదు. ఇకనైనా అధికారులు స్పందించి గుంతలు పూడ్చి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని కోట మండలం మరియు పట్టణ ప్రజలు వేడుకుంటున్నారు...

# గూడూరులో భారీగా వైఎస్ఆర్సిపి శ్రేణులు నిరసన ర్యాలీ

- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై నిరసనగా భారీ ర్యాలీలో పాల్గొన్న గూడూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి శ్రేణులు
- గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మెరిగ మురళీధర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ
- ర్యాలీలో పాల్గొన్న సి.ఇ.సి సభ్యులు యల్లసిరి.గోపాల్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు పేర్నాటి.శ్యామ్ ప్రసాద్ రెడ్డి, సి.ఇ.సి సభ్యులు భక్తవస్థల రెడ్డి
- భారీగా తరలివచ్చిన వైఎస్సార్సీపి శ్రేణులు





ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మెరిగ మురళీధర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మేరీగా మురళీ మాట్లాడుతూ..మా ప్రియతమ నాయకుడు మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈ రోజు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమంకి భారీగా తరలివచ్చిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైఎస్ఆర్సిపి శ్రేణులకు పేరు పేరునా ధన్యవాదాలు. వైయస్ జగన్మోహన్ రెడ్డి, 17 మెడికల్ కాలేజీలకు అనుమతులు తీసుకుని వచ్చి దాదాపు ఏడు కాలేజీలను పూర్తి చేసి క్లాసులు నిర్వహించే విధంగా చేసి మన రాష్ట్రంలో పేద విద్యార్థి కూడా వైద్య విద్యను అభ్యసించే విధంగా అందుబాటులోకి తెచ్చారు. కానీ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం దుర్మార్గమైనటువంటి నిర్ణయం తీసుకొని ఈ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తుంది. ఈ అనాలోచిత నిర్ణయాన్ని మా అధినాయకుడు వివరంగా వ్యతిరేకిస్తూ ఒక ఉద్యమాన్ని చేపట్టారు. ఆ ఉద్యమంలో భాగంగానే ఈ రోజు ఈ భారీ ర్యాలీ మేము వెళ్ళిన ప్రతి గ్రామంలో ప్రజల స్వచ్ఛందంగా వచ్చి ఈ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం కాకుండా చేయాలని సంతకాలు చేయడం జరిగింది. గ్రామాల్లో వచ్చిన స్పందనకు అనుగుణంగానే ఈ రోజు గూడూరులో జరిగినటువంటి ఈ కార్యక్రమానికి ఇంత పెద్ద ఎత్తున వైఎస్ఆర్ సీపీ శ్రేణులు రావడం ఒక శుభ పరిణామంగా చెప్పవచ్చు అని అన్నారు. మెడికల్ కాలేజీల అని అన్నారు. ప్రైవేటీకరణ పై ప్రజలతో కలిసి నిరసన చేపట్టిన వైఎస్సార్సీపీ. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సి.ఇ.సి సభ్యులు యల్లసిరి.గోపాల్ రెడ్డి, కోడూరు మీరారెడ్డి, సి.ఇ.సి సభ్యులు భక్తవస్థల రెడ్డి, జడ్పీటీసీ యామిని, స్టేట్ సంయుక్త కార్యదర్శి ఏళ్లంటీ సనత్, జిల్లా ఉపాధ్యక్షులు మెట్ట రాధాకృష్ణ రెడ్డి, స్టేట్ జాయింట్ సెక్రటరీ మహేంద్ర రెడ్డి, నాసిన నాగులు, టౌన్ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, కోట మండలం అధ్యక్షులు పలగాటి.సంపత్ రెడ్డి, వాకాడు మండలం అధ్యక్షులు ఏనుగు.సుధాకర్ నాయుడు, చిట్టమూరు మండలం అధ్యక్షులు సన్నరెడ్డి. శ్రీనివాసులురెడ్డి, గూడూరు నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు యళ్ల. శ్రీనివాసులు రెడ్డి, గూడూరు నియోజకవర్గ బూత్ అధ్యక్షులు వైగండ్ల నాగరాజు, తదితర ముఖ్య నాయకులు, పార్టీ అనుబంధ సంస్థల నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు మరియు పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

# సమాచార హక్కు చట్టం 2005 స్ఫూర్తికి వ్యతిరేకంగా పనిచేస్తున్న సత్యవేడు డిప్యూటీ తాసిల్దార్ - కెవిపిఎస్



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:

సత్య వేడు డిప్యూటీ తాసిల్దార్ సమాచార హక్కు చట్టం 2005 స్ఫూర్తికి వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేశాండీ అరుణాచలం ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ప్రతి సామాన్య పౌరుడు ఏ ప్రభుత్వ కార్యాలయంలోనైనా ప్రజా ప్రయోజనాల కోసం సమాచారం కోరినప్పుడు సంబంధించిన సమాచారాన్ని గ్రామస్థాయిలోనైనా మండల స్థాయిలోనైనా 30 రోజుల్లోపు సమాచారం ఇవ్వాలి కానీ సత్య వేడు పౌర సమాచార ఉపాధికారి డిప్యూటీ తాసిల్దారు 45 రోజుల తర్వాత మీరు కోరిన సమాచారం మా కార్యాలయ రికార్డులను పరిశీలించగా సంబంధించిన సమాచారం లేదని తెలియజేయడమైనదని, సెప్టెంబర్ 24వ తేదీ సమాచార హక్కుచట్టం ద్వారా తాసిల్దార్ కార్యాలయంలో11అంశాలకు సంబందించిన అర్జీ నమోదుచేస్తే నవంబర్ 11వ తేదీకి ఎలాంటి సమాచారం ఇవ్వకుండ మీరు కోరిన సమాచారం రెవెన్యూ రికార్డు ప్రకారం పరిశీలించగా లభ్యం గా లేదని తెలియజేస్తున్నామని నిన్నటి రోజు లెటర్ ద్వారా తెలియజేశారు. డిప్యూటీ తాసిల్దారు గారు ఉద్దేశపూర్వకంగానే సమాచారాన్ని ఇవ్వకుండా ఆపివేసినట్లు ఆయన ఆరోపణ చేసారు. నేను కోరిన సమాచారం మొత్తం గ్రామస్థాయిలోని అసైన్డ్ భూమికి సంబంధించిన వివరాలు ఈ వివరాలు మొత్తం రెవెన్యూ ఆఫీస్ కి సంబంధించి వీఆర్వో దగ్గరే వివరాలు ఉంటాయి కన్నా వరం గ్రామంలోని డీకేటి భూములకు సంబంధించిన సర్వే నంబర్లు లబ్ధిదారుల లిస్టు మరియు కంకర క్వారీ కి ఇచ్చిన నకులు భూముల వివరాలు కోరడమైనది వీటిని డిప్యూటీ తాసిల్దార్ ఉద్దేశపూర్వకంగానే సమాచారాన్ని ఇవ్వడానికి నిరాకరించినట్లు డీకేటి భూములు కబ్జా చేస్తున్న వారికి పరోక్షంగా సహకరిస్తూ రాజ్యాంగబద్ధంగా ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం 2005ను డిప్యూటీ తాసిల్దార్ నీరు కారుస్తున్నట్లు విమర్శలు చేశారు. సమాచార హక్కు చట్టం 2005 పార్లమెంటు ద్వారా ఏర్పడిన ఒక చట్టం భారతదేశంలో ప్రజాస్వామ్యం పటిష్టంగా ఉండటం కోసం పౌరులు ప్రతి సమాచారాన్ని తెలుసుకోవడం కోసం అవినీతిని లంచగొండితనాన్ని నిర్మూలించడం కోసం ఏర్పడిన ప్రాథమిక హక్కు కు సంబందించిన ఒక చట్టం ఈ చట్టంలో మొత్తం ఆరు చాప్టర్లుగా 30 సెక్షన్లతో రెండు షెడ్యూల్ లో ఉంటుంది 2005 వ సంవత్సరం అక్టోబర్ 12వ తేదీ నుండి భారతదేశం వ్యాప్తంగా ప్రజా ప్రయోజనార్థం అమలవుతున్న ఒక చట్టం. సమాచార హక్కు చట్టం ద్వారా ఏదైనా సమాచారం కోరినప్పుడు సంబంధించిన సమాచారం అధికారుల దగ్గర ఉండి నకాలంలో ఇవ్వకపోయినా ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇచ్చిన సమాచారం ఇవ్వడానికి నిరాకరించిన సంబంధించిన పౌరు సమాచార అధికారికి సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 20(1) ప్రకారం సివిల్ ప్రొసీజర్ కోడ్ -1908 వర్తింప చేస్తూ రోజుకు 250 రూపాయలు అలాగే 25 వేల రూపాయలకి తగ్గకుండా జరినామ విధించి సమాచారం కోరిన వారికి సమాచారం ఇచ్చి అంతవరకు నష్టపరిహారం ఇచ్చే అధికారం కేంద్ర రాష్ట్ర సమాచార హక్కు చట్ట కమిషనర్లకు ఉంటుందని అయన తెలియజేసారు. సత్య వేడు మండలంలో గత సంవత్సర కాలంగా సమాచార హక్కు చట్టం ద్వారా ఏ సమాచారాన్ని కోరిన డిప్యూటీ తాసిల్దారు ద్వంద్వ వైఖరితో సమాధానం స్పష్టంగా లేకుండా వినియోగదారులు గందరగోళానికి గురి అయ్యేవిధంగా సమాధానం ఇస్తున్నట్లు తెలియజేశారు. ఒక గ్రామస్థాయిలో అసైన్డ్ భూములకు సంబంధించిన రెవిన్యూ రికార్డులు మండల రెవెన్యూ అధికారుల దగ్గర లేనప్పుడు వారు ఉద్యోగాలు చేయడం ఎందుకు సత్య వేడు మండల రెవెన్యూ ఆఫీసులో ఒక తాసిల్దారు ఇద్దరు డిప్యూటీ తాసిల్దారులు ఇద్దరు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ఇద్దరు మండల సర్వేయర్లు ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లు జూనియర్ అసిస్టెంట్లు పదిమంది విఆర్వోలు 20 మంది తలారులు ఉద్యోగాలు చేస్తున్నారు ప్రజాధనంతో ప్రతినెలా జీతాలు తీసుకుంటున్నారు మీరు చేస్తున్న పని ఏమిటో ప్రజలకు అర్థం కావడం లేదు రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన ఒక చట్టాన్ని అమలు చేయడంలో పూర్తిగా విఫలమవుతున్నట్లు అలాగే గ్రామస్థాయిలో భూకబ్జాలు చేసే వారికి అక్రమ సంపాదన పరులకి పరోక్షంగా సహకరించినట్లు వారి దగ్గర లంచాలు తీసుకుని చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నట్లు విమర్శించారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు కళ్ళు తెరిచి సామాన్య ప్రజల సమస్యలను గ్రామస్థాయిలో భూ సమస్యలను మిగులు భూములను ఆక్రమదారుల ఆక్రమించుకున్న భూములను భూమిలేని నిరుపేదలకు పంచాలని అలా భూ పంపిణీ చేయని యెడల ప్రజలందరూ రెవెన్యూ అధికారులపై తిరగబడి భూ పోరాటం చేస్తారని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి రెవెన్యూ అధికారులు చేస్తున్న చట్ట వ్యతిరేక చర్యలను ఖండించి సామాన్య ప్రజలకు న్యాయం చేసే విధంగా రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పిల్లలకు ప్లేట్లు వాటర్ బాటిల్స్ పంపిణి





ప్రజాభూమి ప్రతినిధి కేవిబి పురం

కళ త్తూరు వరద ముంపు బాధిత పిల్లలకు ప్లేట్లు, వాటర్ బాటిల్స్ సిపిఎం పార్టీ శ్రీకాళహస్తి కమిటీ వారిచే పంపిణీ చేశారు ఈ కార్యక్రమం శ్రీకాళహస్తి నియోజకవర్గ సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హంగేరి పుల్లయ్య దాసరి జనార్ధన్ లు మాట్లాడుతూ కళత్తూరులో జరిగిన వరద బీభత్సం వల్ల సర్వస్వం కోల్పోయిన విద్యార్థులకు తమ వంతు సహాయంగా స్టీల్ ప్లేట్లు 170 మందికి వాటర్ బాటిల్స్ 170 మందికి ఒకటి నుంచి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కళత్తూరు హరిజనవాడ, కళత్తురు గ్రామం పాతపాలెం హరిజనవాడ పాఠశాలలకు మరియు కలతూరు అంగన్వాడీ కేంద్రానికి కె వి బి పురం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ద్వారా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ప్రాంతీయ కమిటీ కార్యదర్శి గంధం మణి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి గురవయ్య జానపద కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి వేణు సిఐటియు శ్రీకాళహస్తి కార్యదర్శి గురునాథం కె.వి.బి పురం మండల ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు అంగన్వాడి యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు జ్ఞానమ్మ యూత్ నాయకుడు రామ్ కి పాల్గొన్నారు

# డిగ్రీకళాశాలలో అకడమిక్ కౌన్సిల్ సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి – నగరి:

స్వయం ప్రతిపత్తి పొందిన అనంతరం నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెండవ అకడమిక్ కౌన్సిల్ సమావేశం ప్రిన్సిపాల్ డా. వేణుగోపాల్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో గత ఏడాది సాధించిన విజయాలను, పాటిస్తున్న ప్రమాణాలను, అకడమిక్, పరిశోధన, పరిపాలనా రంగాలలో కళాశాల విధానాలను వివరించారు. అకడమిక్ కౌన్సిల్ సభ్యులుగా యూనివర్సిటీ చేత నియమించబడిన సభ్యులు వాణిజ్యశాస్త్రం ప్రొఫెసర్, కామర్స్, మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడటానికి విద్యార్థులలో సాఫ్ట్ స్కిల్స్ ను మెరుగు పరచాలని సూచించారు. మరోసభ్యులు సివిల్ సర్జన్, రెసిడెన్స్ మెడికల్ ఆఫీసర్, డాక్టర్ మంజుల మాట్లాడుతూ నగరంలోని ఇతర విభాగాల ప్రముఖుల ద్వారా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అకడమిక్ కౌన్సిల్ మెంబర్ కోఆర్డినేటర్ డా. భాస్కర రాజు ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఉన్నత విద్యలో వచ్చిన మార్పులను తెలియజేశారు. ఇతర సభ్యులు డా.రవి వర్మ, డా.రాజేంద్ర ప్రసాద్, డా.గుణశేఖర్ హాజరై కళాశాల కరిక్యులం, పరిశోధన, పరిపాలన అంశాలపై చర్చించారు. కళాశాల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను సూచించారు. ఈ సమావేశంలో కళాశాల ఐక్యూ కోఆర్డినేటర్ డా. ఇందిరా ప్రియదర్శిని, కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎక్జామినేషన్స్ డా. వేణుగోపాల్, అకడమిక్ కోఆర్డినేటర్ డా.మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన జాగృతి యాత్ర బృందం

## ఔత్సాహక పారిశ్రామికవేత్తలకు శ్రీసిటీ స్ఫూర్తిదాయకమంటూ ప్రశంస

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్య పాలెం

జాగృతి యాత్రా బృందానికి చెందిన 525 మంది సభ్యులు గురువారం సాయంత్రం శ్రీసిటీ సందర్శించారు. ఔత్సాహక పారిశ్రామికవేత్తలను తయారుచేసే లక్ష్యంతో ముంబైకి చెందిన జాగృతి సేవా సంస్థాన్ స్వచ్ఛంద సంస్థ ఏటా చేపట్టే ఈ జాగృతి యాత్ర, ప్రత్యేక రైలు ప్రయాణం ద్వారా దేశ మంతా 8 వేల కిలో మీటర్లు పర్యటించి, వివిధ రంగాలలో ఆదర్శవంతులను రోల్ మోడల్‌లు కలుసుకుని వారితో సంభాషించడం ద్వారా యాత్రికులలో స్ఫూర్తి నింపుతుంది. శ్రీసిటీ డైరెక్టర్ సిఎస్ఆర్ నిరీషా సన్నారెడ్డి యాత్రా బృందానికి సాదర స్వాగతం పలికి పారిశ్రామిక కేంద్రం ప్రగతి ప్రత్యేకతలను వివరించారు. పర్యటనలో భాగంగా యాత్రికులు శ్రీసిటీ పరిసరాలు, పారిశ్రామిక పురోగతిని నేరుగా వీక్షించడంతో పాటు పలు బ్యాచ్ లుగా విడిపోయి డైకిన్, బ్లూ స్టార్, లావాజ్జా, ఈ ప్యాక్, పెప్సికో, అంబర్, రాక్‌వర్త్, బెర్గెన్ పైప్ సపోర్ట్స్, ఏ.ఎల్.ఎఫ్, ఆర్.ఎస్.బి ట్రాన్స్‌మిషన్, ఏం.ఏం.డి, బ్రేక్స్ ఇండియా, డైకి అల్యూమినియం పరిశ్రమలను సందర్శించారు. శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు, వ్యాపారానుకూల వాతావరణం, సుస్థిర పర్యావరణ వ్యవస్థ, ఉపాధి, వివిధ రకాల ఉత్పత్తులు వారిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. తమ బృందానికి సందర్శన అవకాశం కల్పించిన శ్రీసిటీ యాజమాన్యానికి జాగృతి సంస్థ సీఈఓ అశుతోష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెట్టుబడులు మరియు ఔత్సాహక పారిశ్రామికవేత్తలకు అపార అవకాశాలు వున్న సంపూర్ణ వ్యాపార నగరానికి శ్రీసిటీఒక చక్కటి ఉదాహరణగా ఆయన పేర్కొన్నారు. 2016 నుంచి నేటి వరకు 8 పర్యాయాలు తమ బృందం శ్రీసిటీని సందర్శించిందని ప్రతిసారి సభ్యులందరిలో శ్రీసిటీ చెరగని ముద్ర వేసిందని వ్యాఖ్యానించారు. పరిశ్రమల సందర్శన అనంతరం బుధవారం రాత్రి వారి రోల్ మోడల్ గా ఎంచుకున్న డాక్టర్.రవీంద్ర సన్నారెడ్డి జాగృతి సభ్యులతో సమావేశమవుతారు. ప్రపంచ స్థాయి తయారీ కేంద్రంగా శ్రీసిటీ ప్రయాణం, దార్శనికత, సవాళ్లు, మైలురాళ్లను వివరిస్తూ స్ఫూర్తిదాయక ప్రసంగం చేస్తారు...



## గూడు లేని నిరుపేదలను గుర్తించండి

- సొంతింటి కలను సాకారం చేయండి
- ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా పనిచేయండి
- అధికారులకు దిశా నిర్దేశం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరుఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్
- లబ్ధిదారులకు ఇంటి తాళాలను అందజేసిన ఎంపీ, ఎమ్మెల్యేలు



ప్రజాభూమి ప్రతినిధి - చిత్తూరు:

గూడు లేని నిరుపేదను గుర్తించి, వారి సొంతింటి కలను సాకారం చేయాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ జిల్లా యంత్రాంగానికి సూచించారు. అదే సమయంలో ప్రభుత్వ ఆశయానికనుగుణంగా పనిచేసి ,కూటమి సర్కార్ ప్రతిష్టను పెంచాలని తెలియజేశారు. రాష్ట్రంలో పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ కూటమి ప్రభుత్వం కీలక ఘట్టానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు, అధికారంలోకి వచ్చిన 17 నెలల వ్యవధిలోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద 3 లక్షలకు పైగా ఇళ్లను నిర్మించిన విషయం విదితమే.., బుధవారం సామూహిక గృహ ప్రవేశాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చంద్రబాబు అన్నమయ్య జిల్లా నుంచి వర్చువల్ విధానంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్తూరు అర్బన్, తిమ్మసముద్రంలో నిర్వహించిన నూతన గృహాలకు సంబంధించి , లబ్ధిదారులకు తాళాలు అప్పజెప్పే కార్యక్రమానికి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,నగర మేయర్ కుమారి అముద, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు,చుడా ఛైర్పర్సన్ కఠారి హేమలత తదితరులు హాజరై.., లబ్ధిదారులకు స్వయంగా తాళాలను అందజేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో చిత్తూరు ఎం.పి. దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడారు. నిరుపేదల కడగండ్లను తీర్చడమే కూటమి సర్కార్ లక్ష్యం అన్నారు. అధికారి యంత్రం కూడా ఆ దిశగా పనిచేయడం అభినందనీయమన్నారు. అర్హులైన నిరుపేదల సొంతింటి కలను సహకారం చేసే దిశగా తమ వంతు కృషి చేస్తామన్నారు. మరి ముఖ్యంగా అధికారులు ప్రభుత్వ ఆశయాన్ని గుర్తించి, అందుకు అనుగుణంగా తమ కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించాలని వారు సూచించారు. అప్పుడే ప్రభుత్వ సంకల్పం నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు టీడీపీ పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బాబు, కార్పొరేటర్ అశోక్, నగర టిడిపి అధ్యక్షుడు నరేష్, నాయకులు గోపాల కృష్ణ,,రాణేమ్మ, రాజశేఖర్ నాయుడు, కూటమి నాయకులు,కార్యకర్తలు, జిల్లా హౌసింగ్ శాఖ అధికారులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయుడు తల్లికి ఘన నివాళులు



ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం టిడిపి పార్టీ సుదీర్ఘ కాలంగా ఉన్న ఆ పార్టీ కుటుంబ సభ్యుడు, వాకాడు మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి దోసకాయల.కృష్ణమూర్తి తల్లి దోసకాయల.కృష్ణమ్మ గత వారంలో మృతి చెందినది. ఈ నేపథ్యంలో బుధవారం గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ దుగరాజపట్నంలోని కృష్ణమూర్తి గృహానికి చేరుకొని స్వర్గీయ కృష్ణమ్మ చిత్రపటానికి పూల మాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. తన ఆత్మీయుడైన కృష్ణమూర్తిని పరామర్శించి, ఓదార్చి, మనోధైర్యాన్ని నింపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో తిరుపతి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు దువ్వూరు.అజిత్ కుమార్ రెడ్డి, తూపిలి చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి, టిడిపి నాయకులు దువ్వూరు.జనార్ధన్ రెడ్డి, చరణ్ రెడ్డి, అరుణ్, మోహన్ నాయుడు, మాజీ జెడ్పిటిసి ప్రమీల, గోవిందయ్య, రవి నాయుడు, తదితరులు పాల్గొన్నారు...

## పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తాం

### -గ్రామ, మండల, కమిటీ క్లస్టర్ యూనిట్, బూత్ కమిటీ ప్రమాణ స్వీకారం



ప్రజాభూమి ప్రతినిధి - నగరి:

పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తాం అంటూ గ్రామ, మండల, కమిటీ క్లస్టర్ యూనిట్, బూత్ కమిటీ వారు ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం పట్టణ పరిధిలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం నగరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ నేతృత్వంలో వారు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ పదవులు పొందిన ప్రతి ఒక్కరు ప్రజలకు అండగా ఉండి వారి కోసం పాటుపడాలన్నారు. పార్టీ పేరు ప్రతిష్ఠలకు భంగం కలగకుండా పార్టీ ఉన్నతి కోసం పాటుపడాలన్నారు. రానున్న రోజుల్లోను టీడీపీ జెండా రెపరెపలాడేలా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలన్నారు. నూతనంగా ఎన్నికైనసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీసిటీని సందర్శించిన 'జాగృతి యాత్ర' బృందం

### -ఔత్సాహక పారిశ్రామికవేత్తలకు శ్రీసిటీ స్ఫూర్తిదాయకమంటూ ప్రశంస





ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:

జాగృతి యాత్రా బృందానికి చెందిన 525 మంది సభ్యులు గురువారం సాయంత్రం శ్రీసిటీ సందర్శించారు. ఔత్సాహక పారిశ్రామికవేత్తలను తయారుచేసే లక్ష్యంతో ముంబై కి చెందిన జాగృతి సేవా సంస్థాన్ స్వచ్ఛంద సంస్థ ఏటా చేపట్టే ఈ జాగృతి యాత్ర, ప్రత్యేక రైలు ప్రయాణం ద్వారా దేశమంతా 8 వేల కిలోమీటర్లు పర్యటించి, వివిధ రంగాలలో ఆదర్శవంతులను (రోల్ మోడల్‌లు) కలుసుకుని వారితో సంభాషించడం ద్వారా యాత్రికులలో స్ఫూర్తి నింపుతుంది. శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి యాత్రా బృందానికి సాదర స్వాగతం పలికి, పారిశ్రామిక కేంద్రం ప్రగతి, ప్రత్యేకతలను వివరించారు. పర్యటనలో భాగంగా యాత్రికులు శ్రీసిటీ పరిసరాలు, పారిశ్రామిక పురోగతిని నేరుగా వీక్షించడంతో పాటు పలు బ్యాచ్ లుగా విడిపోయి డైకిన్, బ్లూ స్టార్, లావాజ్జా, ఈ ప్యాక్, పెప్సికో, అంబర్, రాక్‌వర్త్, బెర్గెన్ పైప్ సపోర్ట్స్, ట్రాన్స్‌మిషన్, బ్రేక్స్ ఇండియా, డైకి అల్యూమినియం పరిశ్రమలను సందర్శించారు. శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు, వ్యాపారానుకూల వాతావరణం, సుస్థిర పర్యావరణ వ్యవస్థ, ఉపాధి, వివిధ రకాల ఉత్పత్తులు వారిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. తమ బృందానికి సందర్శన అవకాశం కల్పించిన శ్రీసిటీ యాజమాన్యానికి జాగృతి సంస్థ సీఈఓ అశుతోష్ కుమార్ ప్రత్యేక కృత్ఞతలు తెలిపారు. పెట్టుబడులు మరియు ఔత్సాహక పారిశ్రామి కవేత్తలకు అపార అవకాశాలు వున్న సంపూర్ణ వ్యాపార నగరానికి శ్రీసిటీ ఒక చక్కటి ఉదాహరణ గా ఆయన పేర్కొన్నారు. 2016 నుంచి నేటి వరకు 8 పర్యాయాలు తమ బృందం శ్రీసిటీని సందర్శిం చిందని, ప్రతిసారి సభ్యులందరిలో శ్రీసిటీ చెరగని ముద్ర వేసిందని వ్యాఖ్యానించారు. పరిశ్రమల సందర్శన అనంతరం బుధవారం రాత్రి వారి రోల్ మోడల్‌గా ఎంచుకున్న డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి జాగృతి సభ్యులతో సమావేశమవుతారు. ప్రపంచ స్థాయి తయారీ కేంద్రంగా శ్రీసిటీ ప్రయాణం, దార్శనికత, సవాళ్లు, మైలురాళ్లను వివరిస్తూ స్ఫూర్తిదాయక ప్రసంగం చేస్తారు.

## నవభారత నిర్మాణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర

- జాతీయ సమైక్యవాదిగా పటేల్ స్ఫూర్తి ప్రపంచానికే ఆదర్శం
- 'యువత' ఆ మహనీయుని బాటలో నడిచి దేశ సేవకు అంకితం కావాలి
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్





ప్రజాభూమి ప్రతినిధి - చిత్తూరు:

స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారతదేశ మొదటి ఉప ప్రధానమంత్రి, హెూం మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ నవభారత నిర్మాణంలో కీలకపాత్ర పోషించి , ప్రపంచానికే స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన మై భారత్,చిత్తూరు ఆధ్వర్యంలో బుధవారం చిత్తూరు లో యూనిటీ మార్చ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతోత్సవాలను పురస్కరించుకొని చిత్తూరులోని గాంధీ విగ్రహం కూడలి వద్ద



నిర్వహించిన ఏక్తాదివస్ కార్యక్రమానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, నగర మేయర్ కుమారి కె.అముద,తుడా ఛైర్మెన్ కఠారి హేమలత,మాజీ ఎమ్మెల్సీ దొరబాబు అతిథులుగా పాల్గొన్నారు.ముందుగా వారు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పుష్పాలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలు జాతీయ పతాకాన్ని చేత బూని, ఏక్తాదివస్ ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిత్తూరులోని గాంధీ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ ఎంస్ఆర్ కూడలి, గురునాధ టాకీస్ రోడ్ మీదుగా గాంధీ సర్కిల్‌కు చేరుకుంది. యువత, మహిళలు, విద్యార్థుల వందేమాతరం నినాదలతో నగరం మారుమ్రో గింది. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ భారత్ ఏకీకరణ కోసం దేశంలోని సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి దేశం సమగ్రతను కాపాడడంలో ఆయన చేసిన కృషి ఎనలేనిది కొనియాడారు. దీనికి గుర్తింపుగా, ఆయనకు "భారతదేశపు ఉక్కు మనిషి" అనే బిరుదు లభించిందన్నారు. ఈ నేపథ్యంలోనే అక్టోబర్ 31 న "జాతీయ ఐక్యత దినోత్సవం"గా జరుపుకుంటునామని తెలిపారు. ముఖ్యంగా యువత.. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో దేశ సేవకు అంకితం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మై భారత్ జిల్లా యువ అదికారి బి.ప్రదీప్ కుమార్,డిఎస్డీఓ ఏ.బాలాజీ,మై భారత్ గణాంకాధికారి ఎంసీ బాబురెడ్డి,చిత్తూరు టీడీపీ పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు జగదీష్ నాయుడు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు,విజయం విద్యా సంస్థలు,పీసీఆర్ జూనియర్ కాలేజీ,ఆర్కే డిగ్రీ కాలేజీ కి చెందిన 900 మంది విద్యార్థినీ, విద్యార్థులు, జిల్లాలోని స్వచ్ఛంధ సంస్థలు, యువజన,మహిళా సంఘాల ప్రతినిధులు,మై భారత్ సిబ్బంది,జాతీయ యువ కార్యకర్తలు పాల్గొన్నారు.పోలీసు సిబ్బంది కార్యక్రమం సజావుగా జరిగేందుకు సహకరించారు.విద్యార్థులు, యువతకు మిఠాయిలు,శీతల పానియాలు పంపిణీ చేశారు.

## తిరుచానూరులో కదం తొక్కిన వైఎస్ఆర్సిపి శ్రేణులు

### -మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తే ప్రజా ఉద్యమం తప్పదు






ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు

తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుచానూరులో వైఎస్ఆర్సీపీ శ్రేణులు శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఘంటశాల విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ, పంచాయతీ కార్యాలయం వరకు సాగింది. నియోజకవర్గం నలు మూలల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ..మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో కష్టపడి నిర్మించిన మెడికల్ కళాశాలలను ప్రస్తుత ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం ప్రజలకు ద్రోహం చేసినట్లే. ప్రజా సొమ్ముతో నిర్మించిన కళాశాలలను కమీషన్ల కోసం ప్రైవేటు వ్యక్తుల చేతికి అప్పగించడం తీవ్రంగా ఖండించదగిన చర్య అని అన్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడమే ప్రభుత్వ లక్ష్యమా అని ఉచిత వైద్యం అవకాశాలను తొలగించాలనే ప్రయత్నమా అని ప్రశ్నించారు. ప్రభుత్వం పీపీపీ పి.పి.పి పద్ధతిలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణం వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు...

## మాజీ సర్పంచ్ కృష్ణయ్య మృతికి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నివాళులు





ప్రజా భూమి ప్రతినిధి, పాకాల

పాకాల మండలం, గానుగ పంట పంచాయతీ మాజీ సర్పంచ్ వీరిశెట్టికృష్ణయ్య మృతికి చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నివాళులు అర్పించారు. గానుగపెంట పంచాయతీ చిన్న పాపయ్య గారి పల్లి గ్రామనికి చెందిన కృష్ణయ్య బుధవారం ఆకస్మికంగా మరణించారు.ఆ విషయం తెలుసుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆ ఇంటికి చేరుకుని కృష్ణయ్య పార్థివదేహానికి నివాళులు అర్పించారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డితో పాటు పాకాల మండల పార్టీ అధ్యక్షుడు నంగా నరేష్ రెడ్డి, ఎంపీపీ లోకనాథం, మునీర్ బాయ్, కపిలేశ్వర్ రెడ్డి, మునిరత్నం రెడ్డి, పవన్‌కుమార్, యతీష్‌రెడ్డి, చంటి, గురుదేవ్, గంగులు, వెంకటరమణారెడ్డి, రవి, నాగభూషణం, గిరిధర్‌లు నివాళి అర్పించిన వారిలో వున్నారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే తిరుపతి రూరల్ మండలం కుంట్రపాకం హరిజనవాడకు చెందిన ఎంపీటీసీ రెడ్డెయ్య తండ్రి వెంకటముని రెండు రోజుల క్రితం మరణించారు. ఆ విషయం తెలుసుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శించిన వారిలో కుంట్రపాకం సర్పంచ్ శుభ పద్మనాభరెడ్డి, చంద్రగిరి నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు కరమలవల్లీ, రఫిక్బె భాషాలు వున్నారు.

# పేదల వైద్య విద్య హక్కును హరించొద్దు...

**• వైద్య విద్య ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శ్రీకాళహస్తిలో వైఎస్ఆర్సీపీ భారీ నిరసన ర్యాలీ**

**• ఆర్డీవో కార్యాలయానికి పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన మెమోరాండం అందజేత....**

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు అందాల్సిన వైద్య విద్యను ప్రైవేటీకరణ చేసి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మార్చే కూటమి ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా, శ్రీకాళహస్తి పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన ర్యాలీ జరిగింది. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం నాయకత్వంలో వైఎస్ఆర్సీపీ శ్రేణులు నినాదాలతో కూడిన ర్యాలీగా వైఎస్ఆర్ కాంగ్రెస్ కార్యాలయం నుండి బయలుదేరి ఆర్డీవో కార్యాలయం వరకు ప్రదర్శనగా తరలివెళ్లారు. అనంతరం నాయకుల బృందం ఆర్డీవోకు మెమోరాండం సమర్పించి, పేద విద్యార్థుల వైద్య విద్య హక్కును రక్షించాలని, ప్రైవేటీకరణ చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నా చిన్నతనంలో మా ఊర్లో గవర్నమెంట్ స్కూల్ ఉంటే బాగుండేది అనుకునేవాళ్లం. గవర్నమెంట్ స్కూల్‌లో చదివి నేడు దేశాన్ని శాసిస్తున్న మేధావులు మన గర్వకారణం. పేదవాడి బిడ్డ మెడికల్ చదవకూడదా? మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే నాయకుడు జగనన్న మాత్రమే. జగనన్న ఓడిపోయి దేవుడయ్యాడు ఎందుకంటే పేదల పక్షాన నిలిచాడు. వైద్య విద్య ప్రైవేటీకరణ అనేది పేద విద్యార్థుల కడుపుపై కొట్టే దెబ్బ. నారా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ మీ పేర్లను 17 మెడికల్ కాలేజీలకు పెట్టుకోండి, కానీ పేద విద్యార్థుల కలలను మాత్రం నాశనం చేయకండి. కరోనా సమయంలో జగనన్న చేసిన మేలు దేశంలో ఎవ్వరూ చేయలేకపోయారు. వైద్య విద్య పేదవారి హక్కు దాన్ని కాపాడటమే మనందరి కర్తవ్యమని అన్నారు. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ ఈరోజు పేదల హక్కులను కాలరాస్తున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మనమంతా ఏకమయ్యాం. వైద్య విద్య, వైద్యం వ్యాపారం కాదు అది ప్రతి బిడ్డ భవిష్యత్తు. పేద ప్రజలకు అందాల్సిన వైద్య విద్యను కార్పొరేట్ చేతుల్లోకి ఇవ్వాలనే ప్రభుత్వ ప్రయత్నాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తోంది అన్నారు. అనంతరం దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ...ఆంధ్ర రాష్ట్ర బడ్జెట్ లక్షల కోట్లది కానీ, మెడికల్ కాలేజీలు పూర్తవ్వడానికి కావాల్సింది కేవలం 6 వేల కోట్లు మాత్రమే. 17 కాలేజీలు పూర్తయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు మెడికల్ విద్య అందుతుంది. ఈ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం అనేది పేదల భవిష్యత్తును దోచుకునే చర్య" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఓడూరు గిరిధర్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, జడ్పీటీసీ సంధ్య రాణి, మండల అధ్యక్షులు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, కూనాటి రమణయ్య యాదవ్, కోగిలి సుబ్రహ్మణ్యం, యువజన విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీ బుల్లెట్ జయశ్యామ్ రాయల్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు పటాన్ ఫరీద్, డాక్టర్ విభాగం అధ్యక్షుడు శంకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పసల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ సిద్దేశ్వరానంద భారతి స్వామిని పీఠాధిపతులకు పుష్పాభిషేకం

ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రాపురం



రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్ట దగ్గర వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు బుధవారంశ్రీ కాలభైరవ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శ్రీ కాలభైరవ జయంతి సందర్భంగా కుర్తాళం సిద్దేశ్వరీ పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి వారి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానంద భారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో శ్రీ కాలభైరవ స్వామి కి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శత సహస్ర మాషచక్ర (లక్ష మినప గారెలతో) నిర్వహిస్తున్న హోమలలో భాగముగా ఎనిమిదవ రోజు 11,116 మాషచక్ర ములతో కాల, అకాల మృత్యుగండములను తొలగించి దీర్ఘాయువును ప్రసాదించే శ్రీ మృత్యుంజయ కాల భైరవ హోమము నిర్వహించారు. పూజ్య మాతాజీ వారు, పూజ్య స్వామివారికి 500 కేజీల వివిధ రకాల పుష్పాలతో పుష్పాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరూ భక్తుల చేత పుష్పాలను సమర్పించే మహాభాగ్యాన్ని కల్పించడం విశేషం. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు.



# శ్రీపల్లికొండేశ్వర స్వామి దేవస్థానం తొలి పాలక మండలి సమావేశం

## -పలు కీలక నిర్ణయాలు తీసుకున్న పాలకమండ

నాగలాపురం, ప్రజాభూమి ప్రతినిధి

నాగలాపురం మండలం సురుటుపల్లి లో వెలసిన ప్రదోష క్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలకమండలి నియామకం జరిగి 30 రోజులు అయిన సందర్భంగా ఆలయ చైర్మన్ డి.పద్మనాభ రాజు అధ్యక్షతన ఆలయ కార్య నిర్వహణాధికారిణి పి.లత సమక్షంలో పాలకమండలి తొలి సమావేశం బుధవారం జరిగింది. ఈ పాలక మండలి సమావేశంలో పలుకీలక అంశాలు ఆలయ పాలక మండల సభ్యులతో కలిసి చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించి దేవాదాయ శాఖ ఉన్నత అధికారుల ఉత్తర్వులు కొరకు ఆలయ ఈవో ద్వారా పంపుటకు తీర్మానించారు. దేవస్థానంలో ఉన్న గోశాలలో గల 56 గోవుల సంరక్షణ కొరకు ప్రస్తుతం పనిచేయుచున్న ఇద్దరు పనిమనుషులు సరిపోనందున అదనంగా ఒకరిని నియమించి గోవులను వాటి సంరక్షణ మెరుగు పరిచేలా చూసుకోవాలని, అలాగే గో సంరక్షణ ట్రస్ట్ ప్రారంభించుటకు ఉన్నతాధికారులు అనుమతి ఉత్తర్వులు పొందడానికి నిర్ణయించారు. ప్రతిరోజు ఆలయం ఉదయం 5 గంటలకు తెరచి స్వామి అమ్మవార్లు అభిషేకములు ప్రారంభమయ్యే సమయానికి గోపూజ నిర్వహించాలని, ప్రతిరోజు స్వామి వారికి సమర్పించు నైవేద్యం భక్తులకు వినియోగం చేయుటకు సరిపోనందున దాని యొక్క పరిమాణం నాలుగు కేజీలకు పెంచుతూ తీర్మానించారు. దేవస్థానం నందు అక్టోబర్ నెలలో జరిగిన జమా ఖర్చులు వివరములు పరిశీలించి ఆమోదించినట్లు చైర్మన్ వెల్లడించారు. ఆలయం నందు స్వామి అమ్మవార్ల దర్శనానికి విచ్చేయు భక్తులకు ఆలయంలో సేవలు అందించుటకు ప్రస్తుతం పనిచేయుచున్న అర్చకులు సరిపోనందున అదనముగా ఇద్దరు తెలుగు అర్చకులు ఏర్పాటు చేయుటకు, చైర్మన్ కార్యాలయమునకు ఒక అటెండర్ నియామకం చేసుకొనుటకు దేవదాయశాఖ ఉన్నతాధికారుల ఆమోదపు ఉత్తర్వులు పొందవలసినదిగా ఈఓను కోరుతూ తీర్మానించారు. ఆలయం నందు టూరిజం డిపార్ట్మెంట్ నిధులతో నిర్మించిన కారిడార్ భవనం మరమ్మత్తులు మరియు పెయింటింగ్ చేయించి భక్తులు బస చేయుటకు వీలుగా ఏర్పాటు చేయవలసినదిగా చర్చించి ఆమోదించినట్లు తెలిపారు. ఆలయం నందు దాతల సహకారంతో నిర్మించుచున్న ఎనిమిది వసతి గృహములు పనులు నెల రోజుల లోపు పూర్తి చేయించి సంబంధించిన దాతల పేర్లు శిలాఫలకం నందు ముద్రించి ప్రారంభించుటకు కసరత్తు చేయవలసిందిగా నిర్ణయిస్తూ తీర్మానించారు. ఆలయ అభివృద్ధి దృష్ట్యా ఆలయ విశిష్టతను ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేసి ప్రముఖ పుణ్యక్షేత్రములైన శ్రీకాళహస్తి, కాణిపాకం, బోయకొండ, సూల్లూరుపేట, తిరువల్లూరు, పెరియపాలెం, శిరువాపురి, రేణిగుంట నందు ఏర్పాటు చేయుటకు చర్చించి ఆమోదించారు. దేవస్థానం నందు 2026 సంవత్సరం ఫిబ్రవరి నెలలో జరగబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవములకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఈ నెల 27వ తారీఖున వ్రాయుటకు నిర్ణయించారు. దేవస్థానం నందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవంలో పాల్గొని ఉభయదారులగా వ్యవహరించి ఉభయం పైకం బకాయిలు చెల్లించని వారి వద్ద బకాయి వసూలు చేయుట గురించి మరియు 2026 సంవత్సరంలో జరగబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవములకు ఉభయములకు ఉభయదారులతో చర్చించి ప్రస్తుతం చెల్లిస్తున్న ఉభయం పైకం రు.35,000/- నుండి రు.50,000/- లకు పెంచుటకు, అందుకు ఉన్నతాధికారుల అనుమతి ఉత్తర్వులు ఈవో ద్వారా పొందుటకు నిర్ణయించారు. ఆలయమునకు దక్షిణం వైపు ప్రహరీ కూడా ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం నుండి సిజిఎఫ్ నిధులు కోరుటకు అవసరమగు ప్లాన్ ఎస్టిమేట్స్ సంబంధించిన దేవదాయ శాఖ అధికారుల నుండి ఉత్తర్వులు పొందుటకు ఉన్నతాధికారుల అనుమతి కోరవలసిందిగా ఈవోతో చర్చించి ఆమోదించారు. ఈ సమావేశం నందు పాలక మండలి సభ్యులు కే.శ్రీనివాసులు నాయుడు, ఎస్.క్రిష్ణయ్య, కే.నెల్సన్ మండేలా, పి.సి.హంసరుద్రయ్య,ఎస్.దేవి ధనశేఖర్, బి.జయంతిమునికుమార్, కే.కవితచంద్రశేఖర్, నాగభూషణమ్మ మస్థాన్, ఆలయ అర్చకులు కే.కార్తికేశన్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాలను, స్కూల్ మిడ్ డే మీల్స్ సందర్శించిన రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి కాంతారావు

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:



జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలులో భాగంగా రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి కాంతారావు తిరుపతి జిల్లాలో పలు రేషన్ డిపోలను, అంగన్వాడీ కేంద్రాలను మరియు స్కూల్ మిడ్ డే మీల్స్ సందర్శించడం జరిగింది. ముందుగా వడమల పేట మండలంలోని





ఎస్బిఆర్ పురం నందు రేషన్ డిపో నెంబర్ 1025014 స్టాక్ బోర్డు లేదు, డిపోలో పరిశుభ్రత లేదు, రికార్డు బుక్ ప్రకారం చూసినట్లయితే 34 బస్తాలు ఉండాలి కానీ 25 బస్తాలు మాత్రమే ఉన్నాయి. 9 బస్తాల వ్యత్యాసం ఉంది. దీనిపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులును ఆదేశించారు. ఎం పి పి ఎస్ స్కూల్ పర్యవేక్షించేటప్పుడు స్టాక్ రికార్డు మెంటెనెన్స్ లేదు. గుడ్డు బరువు విషయంలో వ్యత్యాసం మూలంగా వీటన్నింటిపై హెడ్ మాస్టర్ కి మెమో ఇవ్వాల్సిందిగా అధికారులు ఆదేశించడం జరిగింది. పుత్తూరు మండలం మజిగుంట గ్రామం ఎం పి పి ఎస్ స్కూల్ రికార్డ్ మెయింటినెన్స్ లేదు గుడ్డు బరువు విషయంలో వ్యత్యాసం మూలంగా, సాంబార్ లో నాణ్యత లేని కారణంగా హెడ్మాస్టర్ కి మెమో ఇవ్వాల్సిందిగా అధికారులు ఆదేశించడం జరిగింది. నారాయణ వనం మండలం కొండల చెరువు గ్రామం అంగన్వాడి కేంద్రం నందు గుడ్డు బరువు విషయంలో వ్యత్యాసం మూలంగా ఐసిడిఎస్ పిడి గారిని హెచ్చరించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. నారాయణవనం మండలం కొండలచెరువు గ్రామం నందు ఎం పి పి ఎస్ స్కూల్ ఇక్కడ కూడా గుడ్డు విషయంలో వ్యత్యాసం మూలంగా సదరు ఎగ్ కాంట్రాక్టర్ విషయంలో తగు చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. వడమల పేట గ్రామం జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ మరియు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు ఆహర నాణ్యతను పరిశీలించారు. అనంతరం కమిషన్ మెంబర్ కాంతారావు గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భావి భారత పౌరులు తరగతి గదిలో తయారవుతారు అని చెప్పి కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాధించే దశగా అడుగులు వేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పౌర సరఫరా అధికారి శేషాచలం రాజులు, పౌర సరఫరాల డి ఎం బాలకృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి రమణారావు, ఐసిడిఎస్ పీడీ వసంత భాయ్, లీగల్ మెట్రాలజీ అధికారులు ఎన్ స్వామి, ఫుడ్ సేఫ్టీ అధికారులు జగదీష్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు సోషల్ వెల్ఫేర్ అధికారులు విక్రాంత్ కుమార్, శ్యామ్ సుందర్, తిరుపతి సి ఎం ఓ సురేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# వరద బాధిత ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న జనసేన నాయకులు

**• ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు ఆంధ్రరాష్ట్ర హస్త కళల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**

**• జిల్లా ఉపాధ్యక్షులు బత్తేన మధు బాబు • సత్యవేడు నియోజకవర్గం ఇంచార్జ్ కొప్పల లావణ్యకుమార్**





ప్రజాభూమి ప్రతినిధి- కేవీబీపురం:

జనసేన పార్టీ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ అదేశాల ప్రకారం బుధవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు ఆంధ్రరాష్ట్ర హస్త కళల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు బత్తేన మధు బాబు, సత్యవేడు నియోజకవర్గం ఇంచార్జ్ కొప్పల లావణ్యకుమార్, జిల్లా నాయకులతో కలసి కేవీబీపురం మండలం ఒళ్లూరు గ్రామ రెవెన్యూ పరిది లోని రాయల చెరువు తెగి ముంపుకు గురి అయిన పాతపాలెం, అరుంధతి పురం, కలత్తూరు, కలత్తూరు హరిజనవాడ గ్రామాల్లో పర్యటించి వరద బాధిత ప్రజలను పరామర్శించి బాధిత గ్రామ ప్రజలని అడిగి వారి సమస్యల గోడు విని చలించిపోయారు. గ్రామస్తులు వాళ్లకి ప్రధాన జీవన ధారమైన పశువులు, మేకలు, కోళ్లు సుమారు 1000 వరకు చనిపోయాయి అని, వ్యవసాయ పనిముట్లు అయిన సుమారు 14ట్రాక్టర్లు, వేరుశెనగ వేసే మిషన్ లు, సుమారు 100 కి పైగా ద్విచక్ర వాహనాలు, ఇంటిలోపల ఉన్న విలువైన డిగ్రీ పట్టాలు, వ్యవసాయ భూములు, నీటి ప్రవాహం వలన వ్యవసాయానికి అనుకూలం గా లేకపోవడం, చిరు వ్యాపారులు బీడీలు కార్మికులు, భవన కార్మికులు సెంట్రింగ్ సామాన్లు, సుమారు 10 పూరే గుడిసెలు నీటమునిగి పోయి నష్ట పరిహారం ఇప్పించాల్సిందిగా కోరారు.ముఖ్యంగా కళత్తూరు హరిజనవాడ, ఎస్ ఎల్ పురం, పాతపాలెం పరిధిలోని అరుంధతి వాడ ముప్పు ప్రాంత ప్రజలు లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండడం వలన ఎప్పటికైనా ప్రమాదం కావును రాష్ట్రం లో అధికారంలో ఉన్న ఎం డి ఏ ప్రభుత్వం మా యొక్క సమస్యలకు శాస్విత పరిష్కారం చూపాలని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర హస్త కళల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్‌కి విన్నవించడం జరిగింది. డాక్టర్ హరిప్రసాద్ స్పందిస్తూ మన రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టి కి అన్ని విషయాలు తెలియ పరిచి తగు న్యాయం చేకూరుస్తాను. త్వరలోనే వరద ప్రభావిత ప్రాంతాలకు న్యాయం చేసేల కృషి చేస్తాను అని చెప్పారు. అనంతరం వినతిపత్రం గ్రామస్తులు ద్వారా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి ఆనంద్, సత్యవేడు నియోజకవర్గం కేవీబీపురం జనసేన పార్టీ అధ్యక్షుడు వి. థామస్, బుచ్చినాయుడుకండ్రిగ జనసేన పార్టీ అధ్యక్షుడు భాషా, కేవీబీపురం మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్మ సతీష్, కార్యదర్శులు పాపయ్య, కళ్యాణ్, నాగలాపురం జనసేన పార్టీ నాయకులు రాజేశ్వరన్, దేవా, వెంకటేష్, భాస్కర్, సత్యవేడు మండల నాయకుడు మధు, కేవీబీపురం మండల బీజేపీ అధ్యక్షుడు నాలి బాబు, తదితర నాయకులు జనసేన పార్టీ మండల కమిటీ సభ్యులు, కళత్తురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు అందని యూరియా అందుబాటులో లేని సిబ్బంది గగ్గోలు పెడుతున్నరైతులు

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం



తిరుపతి వరదయ్య పాలెం మండలం మరదవాడ సచివాలయం పరిధిలోని రైతులు నాలుగు రోజులుగా ఇదిగో ఇస్తాం అదిగో ఇస్తాం అంటున్నారు. తప్ప పట్టించుకొనే అధికారి ఎవరు లేరు. కనీసం రైతుల పట్ల మానవత్వం మర్యాద లేకుండా వ్యవసాయ అధికారులు చేస్తున్న తీరు ఆశ్చర్యంగా ఉంది..మమ్మల్ని రైతులు అనుకుంటున్నారో లేక దోపిడి దొంగల లాగా ఉన్నామో అర్థం కావడం లేదని వాపోతున్న మరదవాడ గ్రామ రైతులు. అడిగితే సిబ్బంది లేదు మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ వ్యవహరిస్తున్న తీరు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలనే సంకేతాలతో వ్యవసాయ అధికారులు వ్యవహరిస్తున్న తీరు గత ప్రభుత్వం మత్తులో ఉన్నారా అనే లాగా ఉంది. ఇలాగే కొనసాగితే రైతు సోదరులం అందరం కలిసి మండల, జిల్లా స్థాయిలో ధర్నా చేయవలసి వస్తుందని హెచ్చరిస్తున్న రైతులు...

## ఇంటి నిర్మాణాలు ఒక చరిత్ర ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

ప్రజాభూమి ప్రతినిధి - నగిరి



ఇంటి నిర్మాణాలు రాష్ట్ర చరిత్రలో లిఖించబడే అంశమని ఎమ్మెల్యే గాలి.భానుప్రకాష్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా చేపడుతున్న 3 లక్షల ఇళ్లలో భాగంగా నగరి పట్టణ పరిధిలో మంజూరైన నివాసాలను బుధవారం ఆయన ప్రారంభించారు. బుధవారం మున్సిపల్ పరిధి చింతలపట్టెడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలో ఇళ్లు లేని వారికి పక్కా ఇళ్లు మంజూరు చేయాలని ముఖ్య ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఇళ్లు మంజూరు చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదన్న ముఖ్యమంత్రి ఉద్దేశ్యమే ఈ పథక నిర్వహణకు కారణమన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ సుబ్రమణ్యం, ఈడీ శంకరప్ప, డీఈ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# దివ్యాంగులకు మోటారు, మూడు చక్రాల వాహనాలకు దరఖాస్తులు ఆహ్వానం

## -నగరి నియోజకవర్గ దివ్యాంగ జేఏసీ అధ్యక్షులు కేశవన్

ప్రజాభూమి ప్రతినిధి - నగరి:

ప్రభుత్వ ఉత్తర్వులు జీవోయంఎస్ నెం.10 ప్రకారం జిల్లాలోని శారీరక విభిన్న ప్రతిభావంతులకు నియోజకవర్గానికి 10 చొప్పున మోటారు, మూడు చక్రాల వాహనాలు మంజూరు చేయనున్నట్లు నగరి నియోజకవర్గ దివ్యాంగ జేఏసీ అధ్యక్షులు కేశవన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. దరఖాస్తులు డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు. ఏపీడీఎఎస్సీఏసీ.ఏపీ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ లో ఈ నెల 25 లోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఈ ఏడాది నవంబరు 25 నాటికి 18 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు ఉండి, సదరం ధ్రువీకరణ పత్రం ప్రకారం కాళ్లలో 70% కంటే ఎక్కువ వికలత్వం ఉండి. కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షల కంటే తక్కువ ఉన్నవారు అర్హులన్నారు. మోటార్ వాహన చట్టం ప్రకారం చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. అభ్యర్థి ప్రభుత్వం నుండి గానీ ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా గానీ గతంలో మోటరైజ్డ్ వాహనం పొందివుంటే అనర్హులౌతారన్నారు. అభ్యర్థి పేరు మీద ఏ మోటరైజ్డ్ వాహనం ఉండకూడదన్నారు. సహాయక పరికరముల వాడకుండానే నడవగల వ్యక్తులు అనర్హులన్నారు. వేతనం పొందుతూ కనీసం ఒక సంవత్సర అనుభవం ఉన్నవారు సంబంధిత ధ్రువీకరణ పత్రం జత చేయాల్సి ఉంటుందన్నారు. దళారులను, మధ్యవర్తులను నమ్మక దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

# రక్షిత తాగునీటి పథకాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

❖ తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ అవసరం..
❖ క్లోరినేషన్ చేసిన తాగునీటిని మాత్రమే సరఫరా చేయాలి..
❖ రక్షిత తాగునీటి పథకాల పనులను సత్వరం పూర్తిచేయండి..
❖ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: తాగునీటి పథకాలకు సంబంధించి పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని రక్షిత తాగునీటి సరఫరా పై నిరంతర పర్యవేక్షణ చేయాలని క్లోరినేషన్ కలిపిన తాగునీటిని మాత్రమే సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.జిల్లా కలెక్టరేట్లో బుధవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆయన ఛాంబర్ నందు గ్రామీణ నీటి సరఫరా పథకాల పనుల ప్రగతి తాగునీటి సరఫరా పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా తాగునీటిని సరఫ



రా చేయడంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని, ఆర్డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్, మెడికల్ అండ్ హెల్త్, భూగర్భజల శాఖ, తదితర శాఖాల అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి తాగునీటి సరఫరాలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో తాగునీటి సరఫరా చేసేందుకు జలజీవన్ మీషన్ పథకం ద్వారా 584 పనులను చేపట్టి 262 పనులు పూర్తి చేయడం జరిగిందని మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పనులు పూర్తి చేయడంలో అలసత్వం వహించే గుత్తేదారులు అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తాగునీటి సరఫరాలో సాంకేతిక సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ (ఓ అండ్ ఎం) పెండింగ్ పనులను ఎప్పటికప్పుడు పూర్తిచేయడం, బిల్లుల చెల్లింపులు, అవసరమైన మరమ్మతులు చేయడం, పైపులైన్ల లీకేజీలు వంటివి లేకుండా చూడటం, పంపు హౌస్, మోటార్లు సక్రమంగా పనిచేసేలా చూడటం వంటివాటిపై క్షేత్రస్థాయిలో నిరంతర సమీక్షలు అవసరమని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో ప్రతీ ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు, సెంట్రల్ ఫైనాన్స్ కమీషన్, ఉపాధి హామీ, సిఎస్ఆర్ ఫండ్స్, పార్లమెంట్ సభ్యులు శాసన సభ్యుల నిధులు ద్వారా జల జీవన్ మీషన్ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో జెడ్పీ సీఈవో కె. కన్నమనాయుడు, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎస్. విద్యాసాగర్, ఐసిడిసి పిడి షేక్ రుక్సానా సుల్తానా బేగం, జిల్లా వ్యవసాయ అధికారిణి డిఎంఎఫ్ విజయ కుమారి, డీఈ వి.రవికుమార్, ఏఈ దయానంద్, కాంట్రాక్టర్ వి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో పర్యాటక రంగమే కీలకం



- స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ గ్రోత్ ఇంజన్‌గా పర్యాటకం
- జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు
- టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంపై ప్రత్యేక దృష్టి
- ట్రెయినీ ఐఏఎస్‌లతో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ: స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి సమ్మిళిత, సుస్థిర ఆర్థిక వృద్ధి ముఖ్యమని.. ఈ ప్రగతికి పర్యాటక రంగ అభివృద్ధి చోదక శక్తి అని.. జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలతో కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ముస్సోరిలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ అడ్మినిస్ట్రేషన్‌లో శిక్షణ పొందుతున్న 20 మంది ట్రెయినీ ఐఏఎస్ అధికారులు ఫీల్డ్ స్టడీ అండ్ రీసెర్చ్ ప్రోగ్రామ్ కింద జిల్లాల పర్యటిస్తున్నారు. కలెక్టర్ లక్ష్మీశ బుధవారం ట్రెయినీ ఐఏఎస్ అధికారులతో కలిసి కొండపల్లి ఖిల్లాకు ట్రెక్కింగ్ చేశారు. ఖిల్లా చారిత్ర వైభవాన్ని వివరించారు. స్మార్ట్‌ఫోన్‌తో స్కాన్ చేస్తే చాలు.. చారిత్రక నేపథ్యం గురించి సమాచారం లభించే సాంకేతికత ట్రెయినీ ఐఏఎస్‌లకు వినూత్ పర్యాటక అనుభవాన్ని అందించింది.

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంలో మంచి అభివృద్ధికి అవకాశాలున్నాయని.. ఈ నేపథ్యంలో పర్యాటకులక మధురానుభూతులు మిగిల్చేలా పర్యాటక ప్యాకేజీలు అందుబాటులోక తెస్తున్నామని, ఇప్పటికే టూరిజం గైడ్లుగా యువతకు శిక్షణ కూడా ఇచ్చామన్నారు. కొండపల్లి కోటను కూడ పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు చొరవ తీసుకుంటున్నామని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.కార్యక్రమంలో డీఆర్డీఏ పీడ ఏఎన్వీ నాంచారరావు, ఏపీ అడ్వెంచర్ అసోసియేషన్ (ఏపీఏఏ) ప్రెసిడెంట్ డా. తరుణ్ కాకాని, ఇబ్రహీం పట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఓటర్ల జాబితా తయారీకి సహకారం అందించాలి



జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం: జిల్లాలో స్వచ్ఛ ఓటర్ల జాబితా తయారీ, అదనపు పోలింగు కేంద్రాల ఏర్పాటుకు రాజకీయ పార్టీలు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కోరారు.బుధవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల నమోదు అధికారులు (ఈఆర్ఓ), ఎన్నికల డీటీలతో స్వచ్ఛ ఓటర్ల జాబితా తయారీ, అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సమస్యలు తదిత ర ఎన్నికల సంబంధిత అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి జిల్లాలో స్వచ్ఛ ఓటర్ల జాబితా తయారీకి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించి అంశాలు ఏమైనా ఉంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకురావాలన్నారు. ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ, క్లెయిమ్ లు, అభ్యంతరాల పరిష్కారం, అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, మార్పులు చేర్పులు వంటి అంశాలపై తగిన సలహాలు, సూచనలు అందించాలని కోరారు.ప్రస్తుతం ఈ నవంబర్ 11 నాటికి మార్పులు, చేర్పులు చేపట్టిన అనంతరం జిల్లాలో మొత్తం 15,45,021 మంది ఓటర్లు ఉండగా వారిలో 7,48,208 మంది పురుషులు, 7,96,762 మంది స్త్రీలు, 51 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో ఉన్న 1,769 పోలింగ్ కేంద్రాలకు అదనంగా మరో 73 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం రూపొందించిన నిబంధనల ప్రకారం ప్రతిపాదించినట్లు తెలిపారు. వీటిపై అభ్యంతరాలు సలహాలు సూచనలు తెలియజేయాలని రాజకీయ పార్టీలను కోరారు. భవిష్యత్తులో ఎన్నికలను సజావుగా నిర్వహిం చేందుకు వీలుగా ఆయా రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లు (బి ఎల్ ఏ) నియమించాలని సూచించారు. స మావేశ ంలో జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు, మచిలీపట్నం, గుడివాడ ఆర్డీఓలు కే స్వాతి, జి బాలసుబ్ర మణ్యం, ఎన్నికల నమోదు అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పీవీ గజేంద్రరావు (బిజెపి), దిలీప్ కుమార్, బత్తిన దాసు (టీడీపీ), షేక్ సిలార్ దాదా (వైఎస్ఆర్ సిపి), అబ్దుల్ మతీన్( ఐ ఎన్ సి), కొడాలి శర్మ (సిపిఐ(ఎం)), ఎస్. బాలాజీ (బీఎస్పీపి), ఎన్ని కల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ఉద్యమంలో దేవినేని అవినాష్, రాజీవ్

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

మైలవరం పట్టణం లో జరిగిన మెడికల్





కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ సీపీ 'ప్రజా ఉద్యమం' లో భాగంగా మైలవరం నియోజకవర్గ స్థాయి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యన్.టీ.ఆర్ జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ మరియు యువ నాయకులు జోగి రాజీవ్ పాల్గొన్నారుఈ సందర్భంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా గొల్లపూడి 10 వ సెగ్మెంట్ ఎంపీటీసీ ఎస్.కె సైదాబి వలి ఇచ్చిన సంతకాల సేకరణ పూర్తి చేసి వారికీ ప్రతులు అందచేసారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు,నియోజకవర్గంలో ని పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్దయత్తున పాల్గొని కార్యక్ర మా న్ని విజయవంతం చేసారు.







# ఏపీలో ట్రిలియల్ డాలర్ల పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం

ఢిల్లీ: ఏపీలో ట్రిలియన్ డాలర్ల పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ పై ఢిల్లీలో విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. విశాఖపట్నంలో ఈ నెల 14,15 తేదీల్లో జరగబోయే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ కు మిమ్మల్ని ఆహ్వానించేందుకు ఇక్కడకు వచ్చాను. రాష్ట్రం కోసం యువగళం పేరుతో 3,132 కిలోమీటర్లు పాదయాత్ర చేశాను. పాదయాత్రలో ఎదురైన అనేక సంఘటనలు నన్ను తీర్చిదిద్దాయి. పాదయాత్ర సమయంలో గంగాధర నెల్లూరులో మోహన అనే మహిళతో మాట్లాడాను. తన భర్త మద్యానికి బానిసై చనిపోయాడని, రోడ్డు పక్కన బజ్జీలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నానని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఏం ఆశిస్తున్నారని సదరు మహిళను అడిగినప్పుడు.. తన ఇద్దరు పిల్లలకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఆ సమయంలో యువత అంతా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అడిగారు.

**గత 16 నెలల్లో ఏపీకి 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి**

ఎన్నికల సమయంలో మేం ఆరు హామీలు ఇచ్చాం. మొదటి హామీ కూటమి ప్రభుత్వం ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పిస్తామని చెప్పాం. ఇది కేవలం లక్ష్యం మాత్రమే కాదు.. ఇది మా యువతకు ఇచ్చిన ప్రమాణం. దేశంలో ఏ రాష్ట్రం ఇప్పటివరకు చేపట్టని ఎంప్లాయిమెంట్ విషన్ ఇది. అందుకే మేం రూపొందించిన ప్రతి పాలసీ కూడా ఉద్యోగాల సృష్టికోసమే రూపొందించాం. ఉద్యోగాల కల్పనే ఏకైక అజెండాగా పెట్టుకున్నాం. గత 16 నెలల్లో 120 బిలయన్ డాలర్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయి. ఇవి కేవలం సంతకాలకి పరిమితమైన ఎంవోయూలు కావు. నిజమైన ప్రాజెక్టులు. కొన్ని ప్రాజెక్టులకు ఎంవోయూలు కూడా కుదుర్చుకోలేదు. ఉదాహరణకు ఆర్సెలర్ మిట్టల్. దేశంలో అతిపెద్ద ఉక్కు కర్మాగారం. ఆర్సెలర్ మిట్టల్ తో మేం ఎలాంటి ఎంవోయూ చేసుకోలేదు. ఆదిత్య మిట్టల్ తో ఒక్క జూమ్ కాల్ ద్వారా ఆ సంస్థ వచ్చింది. మరో ఉదాహరణ గూగుల్. దేశంలో అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి గూగుల్ డేటా సిటీ విశాఖకు వచ్చింది. దేశంలోనే ప్రముఖ 10 సోలార్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీల్లో 5 సంస్థలు ఏపీని ఎంచుకున్నాయి. బీపీసీఎల్ లక్ష కోట్ల పెట్టుబడితో భారీ రిఫైనరీ ప్రాజెక్ట్ ను స్థాపిస్తోంది. ఎన్టీపీసీ రూ.1.65 లక్షల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ను అ భివ ృద్ధి చేస్తోంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం ఈ పెట్టుబడుల ద్వారా ఎంతమందికి ఉద్యోగాలు వస్తున్నాయనేదే ముఖ్యం. విశాఖలో జరిగే పార్టనర్ షిప్ సమ్మిట్ లో కూడా పెట్టుబడులకు వేగవంతమైన సౌకర్యాల కల్పన కోసం ఏపీని ఎంచుకోవాలనే థీమ్ తో ముందుకు వెళ్తున్నాం.

> గత 16 నెలల్లో ఏపీకి 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి
> ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ ఏకైక అజెండా
> ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది
> స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో ముందుకు వెళ్తున్నాం
> సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ పై ఢిల్లీలో విలేకరుల సమావేశంలో మంత్రి లోకేష్

రాష్ట్రంలో పెట్టుబడుల వేగం ఎంతో పెరిగింది. స్థానిక కంపెనీలు, ఎంఎస్ఎంఈలు కూడా వెయ్యి కోట్లకు పైగా క్యాపిటల్ ఎక్స్‌పాన్షన్ చేస్తున్నా యి. నెల రోజులు ఆలస్యం అయినా మొత్తం బిజినెస్ ప్లాన్ మారిపోతోంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనేది చాలా ముఖ్యం.

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల వల్ల పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం**

అందుకే టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలు వచ్చాయి. ఇది కేవలం ఐటీ రంగానికే కాదు. బ్లూ కాలర్ ఉద్యోగాలు, హాస్పిటాలిటీ వరకు విస్తరిం చింది. పర్యాటక రంగాన్ని ఇండస్ట్రీగా గుర్తించి న తొలి రాష్ట్రాల్లో ఏపీ ఒకటి. వచ్చే మూడేళ్లలో 50వేల హోటల్ గదులు సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

**ఏపీలో నమో (NAMO) ప్రభుత్వం ఉంది**

పెట్టుబడిదారులు ఏపీని ఎందుకు ఎంచుకోవాలో మూడు కారణాలు చెబుతాను. ఒకటి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. రెండోది సమర్థవంతమైన నాయకత్వం. చంద్రబాబునాయుడు గారికి అనుభవం కలిగిన మంచి ట్రాక్ రికార్డ్ ఉంది. మూడోది పరిపాలన. పలు రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్ ఉండగా.. ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ఏపీలో నమో(NAMO) ప్రభుత్వం ఉంది. నాయుడు గారు, మోడీ గారు. వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారుస్తాం. ఈ కారణాల వల్ల యువ పారిశ్రామిక వేత్తలు ఏపీని ఎంచుకుంటున్నారు. విశాఖలో నవంబర్ 14,15 తేదీల్లో పార్టనర్ షిప్ సమ్మిట్ నిర్వహణకు ఏపీకి అవకాశం ఇచ్చినందుకు సీఐఐకి ధన్యవాదాలు. చంద్రబాబునాయుడు గారితో సీఐఐకి మంచి అను బంధం ఉంది. విశాఖలో జరిగే పార్టనర్ షిప్ ఎందుకంటే.. పెట్టుబడిదారులు, పాలసీ మేకర్లు, ప్రభుత్వం, ప్రజలందరూ కలిసి భవిష్యత్ అవకాశాలను పరిశీలించే వేదిక. క్వాంటమ్, ఏఐ, మెటీరియల్ సైన్సెనస్ రంగాల్లో భవిష్యత్ అవకాశాలను పరిశీలించబోతున్నాం. 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు సంబంధించి ప్రభుత్వం 410 ఒప్పం దాలు కుదుర్చుకోనుంది. వీటి ద్వారా 7.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తా యి. కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్, కేంద్ర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఈ సమ్మిట్ కు రానున్నారు. మొత్తం 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు, 12 అంతర్జాతీయ సంస్థలు, జీ20 దేశాల ప్రతినిధులు, అంతర్జాతీయ వక్తలు హాజరుకానున్నారు. ఈ సదస్సులో మొత్తం 48 సెషన్లు, ఒక ప్లీనరీ, 27 సాంకేతిక సెషన్లు, 3 స్టాండ్ అలోన్ సెషన్లు, 11 రాష్ట్ర పరమైన సెషన్లు ఉంటాయి.

**ఏపీలో ట్రిలియల్ డాలర్ల పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం**


పార్టనర్ షిప్ సమ్మిట్ జరిగే సమయంలో రూ.2.7 లక్షల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలి. అప్పుడే దేశం విజయం సాధిస్తుంది. ఏపీలో ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా నిర్దేశించారు. క్లస్టర్ల వారీ విధానంలో పారిశ్రామికాభివృద్ధికి కృషిచేస్తున్నామని మంత్రి లోకేష్ వెల్లడించారు.

## రాష్ట్రస్థాయి క్రీడలలో..

# వెండి పతకాలు సాధించిన పుట్లూరు జిల్లా పరిషత్ విద్యార్థులు

ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు ఇటీవల అనంతపురంలోని మాంటిసోరి ఎలైట్ స్కూల్ నందు జరిగిన స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి కురాష్ క్రీడ యందు ప్రతిభ చూపడం జరిగినది. అండర్ 14 బాలుర విభాగంలో ఈ నాగేష్, అండర్ 17 బాలుర విభాగంలో జి నరేష్ లు వరుసగా వెండి పథకాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున యాదవ్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, మండల విద్యాధికారులు శ్రీదేవి, ప్రేమ్ కుమారులు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయిలో వెండి పథకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది, పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



# చనిపోవడానికి ప్రయత్నించిన మహిళ ప్రాణాలను కాపాడిన జిల్లా ట్రాఫిక్ పోలిసులు

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

ఈ రోజు కృష్ణా జిల్లా ఉయ్యూరు గ్రామానికి చెందిన వివాహిత కుటుంబ సమస్యల నేపథ్యంలో భర్త తో గొడవపడి చనిపోతాను అని చెప్పి విజయవాడ వచ్చి కృష్ణానదీ బ్యారేజ్ పై నుండి దూకడానికి ప్రయత్నించిన సమ యంలో విధులు ముగించుకుని అటువైపుగా వెళు తున్న మహిళా ట్రాఫిక్ పోలీస్ 3250 జి. నవ్య అప్రమత్తమై ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆమెను వెనుకనుండి పట్టుకుని కిందకు దింపి ఆమె ప్రాణాల ను కాపాడి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వారికి అప్పగించడం జరిగింది. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వారు సదరు మహిళ కు కౌన్సిలింగ్ ఇచ్చిన అనంతరం వారి కు టుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించడం జరి గింది.



సదరు మహిళ కుటుంబ సభ్యులు పోలీ స్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.విధులు నిర్వహిస్తున్న సమయంలో అప్రమత్తంగా వ్యవహ రిస్తూ ఒక మహిళ ప్రాణాలను కాపాడిన మహిళా కానిస్టేబుల్ జి.నవ్యను పోలీస్ కమీ షనర్ ఎస్.వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. ట్రాఫిక్ డి.సి.పి. షిరీన్ బేగం ఐ.పి.ఎస్. మరి యు ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.


Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.

రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో అందరికీ ఇల్లు పథకంలో భాగంగా

# రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించిన 3 లక్షల ఇళ్ళ గృహ ప్రవేశ మహోత్సవం

**పాల్గొన్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు.**



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో కూటమి ప్రభుత్వం ఎక్కడా రాజీలేనిమార్గంలో పయనిస్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఇదేక్రమంలో పేదలందరికీ ఇళ్ళు నిర్మించి ఇచ్చే బాధ్యతను కూడా అంతే సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఏలూరులో బుధవారం అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. స్థానిక 6 వ డివిజన్ మాదేపల్లి ఇందిరమ్మ కాలనీలో నిర్మించిన గృహాల సామూహిక గృహప్రవేశాల కార్యక్రమం లబ్దిదారుల సంతోషాల నడుమ బుధవారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, నగర మేయర్ నూర్జహాన్ పెదబాబు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. తొలుత వారికి ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం స్వయంగా కాలనీ మొత్తం కలియతిరిగిన ఎమ్మెల్యే చంటి, అక్కడ నిర్మాణం పూర్తైన గృహాలను, కల్పించాల్సిన వసతులను స్వయంగా పరిశీలించి, తెలుసుకున్నారు. అనంతరం అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అలాగే స్థానికుల సమస్యలను సైతం అడిగి తెలుసుకుని, పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఏపీఎస్ ఆర్టీసి విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, నగర మేయర్ షేక్ నూర్జహాన్‌లతో పాటూ, లబ్దిదారులతో కలిసి రిబ్బన్ కట్ చేసిన ఎమ్మెల్యే చంటి, సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని సందడి వాతావరణంలో నిర్వహించారు. వారికి ఇంటి తాళాలను అందించారు. అలాగే లబ్దిదారులైన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 17నెలల కాలంలోనే ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ వచ్చామన్నారు. ఇదేక్రమంలో పేదలందరికీ ఇళ్ళు నిర్మించి ఇచ్చేందుకు కృతనిశ్చయంతో ఉన్న ప్రభుత్వం, అదే సమున్నత లక్ష్యంతో పెద్దసంఖ్యలో సామూహిక గృహ ప్రవేశాలను సైతం పండుగ వాతావరణంలో నిర్వహించడం ప్రభుత్వాధినేతల నిబద్దతకు నిదర్శమని చెప్పారు. 2019 నుండి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే లక్ష్యంగా ఐదేళ్ళపాటు అరాచక పాలన సాగించేసిన గత వైసిపి ప్రభుత్వం, కాలనీల పేరుతో కహానీలు చెప్పుకొచ్చిందని ఆయన విమర్శించారు. జగనన్న కాలనీలతో ఊళ్ళే నిర్మిస్తున్నామని చెప్పిన నాటి వైసిపి పాలకులు, ప్రజలతో పూజలు చేయించి, కొబ్బరికాయలు కొట్టించారే తప్ప గృహప్రవేశాలు మాత్రం చేయించలేకపోయారని ఎద్దేవా చేశారు. తాము ఇచ్చిన మాట ప్రకారం గృహాలను నిర్మించి ఇస్తున్నామని, అలాగే మౌలిక వసతుల కల్పన కూడా దశలవారీగా పూర్తిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కోట్లాది రూపాయల వ్యయంతో రోడ్లు, డ్రైన్లు నిర్మించడంతో పాటూ, ఈ ప్రాంతంలోని ప్రతి ఇంటికీ మంచినీటి కుళాయిలు ఏర్పాటుచేస్తామని ప్రజల కరతాళ ధ్వనుల మధ్య ప్రకటించారు. అర్హులకు నిత్యం అండగా ఉండే కూటమి ప్రభుత్వ పాలనను లబ్దిదారులే ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి పిలుపునిచ్చారు. ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే సంకల్పంతో అందరికీ ఇళ్లు పథకాన్ని అమలు చేస్తున్నదని ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా వేలాది కుటుంబాలు సొంత గృహ స్వప్నాన్ని సాకారం చేసుకుంటున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, ఏలూరు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చోడే వెంకటరత్నం, జనసేన నగర అధ్యక్షులు వీరంకి పండు, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ పైడి వెంకట్రావు, జనసేన క్లస్టర్ ఇంచార్జీ బుద్ధా నాగేశ్వరరావు, టిడిపి డివిజన్ ఇన్చార్జి పూజారి నిరంజన్,కో - ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి నాయకులు రెడ్డి నాగరాజు, మాకాల రమేష్, సుంకర మురళీ, కగ్గా శ్రీను,శివ,మురళీ, చోటు, శేఖర్, జనసేన నాయకులు దోసపర్తి రాజు, కోలా శివ, చిత్తిరి శివ, దుర్గారావు, బీజేపీ నాయకులు సాయి హౌసింగ్ డిఈ రామకృష్ణ, ఎఈ సురేష్ మరియు వివిధ హోదాలలో ఉన్న కూటమి పార్టీల నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## 2025 డిసెంబర్ 6 , 7 తేదీలలో కడపలో జరుగు సిపిఐ(యమ్‌యల్) లిబరేషన్ 9వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.

-సిపిఐ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బుగత బంగార్రావు పిలుపు




ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

సిపిఐ (యమ్.యల్) లిబరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర కార్యదర్శి బుగత బంగార్రావు అధ్యక్షతన ఏలేశ్వరంలో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వి.శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో 2025 డిసెంబర్ 6-7 తేదీలలో కడప లో జరుగు పార్టీ రాష్ట్ర 9వ మహాసభల ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సమావేశం లో రాజకీయ తీర్మానాల రూప కల్పన పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు ప్రజా పోరాటాల దిశ తదితర అంశాలపై విస్తృత స్థాయి చర్చ జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వి. శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలు పార్టీ జీవనంలో అత్యంత ప్రాధాన్యమైన ఘట్టమని ఈ మహాసభల ద్వారా పార్టీ గత కాలపు పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందించు కోవాలన్నారు. పార్టీ ప్రతి స్థాయిలో జిల్లా మండల గ్రామ విద్యార్థి యువజన మహిళా కార్మిక రైతు సంఘాలలో మహాసభలకు సన్నాహాలు చురుకుగా జరగాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో ప్రజల జీవన స్థాయి పై తీవ్ర ప్రభావం చూపుతున్న నిరుద్యోగం వ్యవసాయ సంక్షోభం విద్య ఆరోగ్య రంగాల పతనం ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ వంటి అంశాలపై పార్టీ విస్తృత ప్రజా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య హక్కుల రక్షణ సామాజిక న్యాయం మహిళల భద్రత వంటి అంశాలను ప్రధాన చర్చాంశాలుగా రాష్ట్ర మహాసభల్లో ముందుకు తేవాలని అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో వామపక్ష శక్తుల ఐక్యత అత్యవసరమని ప్రజా ఉద్యమాల ద్వారా ప్రత్యామ్నాయ రాజకీయ ధోరణిని బలపరచాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యదర్శులు ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశం 2025 డిశంబర్ 6-7 తేదీలలో కడపలో జరుగు పార్టీ 9వ రాష్ట్ర మహాసభలలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలకు ఆయన పిలుపు నిచ్చారు.

## ఎవరు ఏ శాఖ అధికారి తెలియక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.

**మండల స్థాయి అధికారుల ఫోన్ నెంబర్లు సోషల్ మీడియా ద్వారా తెలియజేస్తే బాగుంటుంది....**

**ఆ శాఖ కార్యాలయంలో నోటీస్ బోర్డ్ లో నెంబర్లు పెట్టిన సరిపోతుంది...**

ప్రజాభూమి ప్రతినిధి -కూనవరం

మండలంలోని ఎవరు ఏ ఉద్యోగం చేస్తున్నారు ఏ పదవుల్లో ఉన్నారు ఏ కార్యాలయం లో ఎవరు పని చేస్తున్నారు ప్రస్తుతం ఎవరున్నారు అన్న విషయం కూడా ప్రజలకు తెలియక పలు ఇబ్బందులకు గురవుతున్నారు ప్రస్తుతం మండలంలో కొత్తగా ఉపాధ్యాయ భర్తీలు సచివాలయ సిబ్బంది పై స్థాయి అధికారులు మార్పులు ఎవరికి తెలియక ప్రజలు ఇబ్బందులకు గురి కావాల్సిన పరిస్థితి ఉంది కావున సంబంధిత అధికారులు చొరవ తీసుకొని మండల స్థాయి సెక్రటరీ అధికారులు ఏ పంచాయతీకి ఎవరు అనేది వారి ఫోన్ నెంబర్ ద్వారా స్థానిక మాధ్యమాలలో తెలియజేస్తే అలాగే మండల స్థాయి అధికారులు వారి ఫోన్ నెంబర్లు అన్ని శాఖలకు సంబంధించి స్థానిక పత్రికల ద్వారా సోషల్ మీడియా ద్వారా తెలియచేస్తే మండల కేంద్రంలో ఉన్న అధికారులను కలవడానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చేవారు అధికారికి ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకొని రావడానికి బాగుంటుంది ఫోన్ నెంబర్లు తెలియక పోవడంతో ప్రజలు మండల కేంద్రానికి వచ్చి ఆ అధికారి లేకపోవడంతో తిరుగు ప్రయాణం అవుతున్నారు వారికి మండల కేంద్రానికి రావాలి అంటే సుమారు 200 రూపాయల ఖర్చు అవుతుంది కనుక ప్రతి అధికారి ఫోన్ నెంబరు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పత్రికల ద్వారా సోషల్ మీడియా ద్వారా తెలియజేస్తే బాగుంటుంది అని ప్రజలు కోరుకుంటున్నారు.

## కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

- రాష్ట్రములో 17 మెడికల్ కాలేజీలు తెచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే...
- లక్షలాది కోట్ల రూపాయలు ఏవిధంగా ఖర్చు చేస్తున్నారు...?
- ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం 140 హామీలు ఇచ్చింది. నెరవేర్చిన దాకాలు ఎక్కడ ..?
- వైసిపి పత్తిపాడు నియోజకవర్గం కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ప్రశ్న




ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో ప్రత్తిపాడు లయన్స్ క్లబ్ నుండి ప్రభుత్వ మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా జీవో రద్దు చేయాలని బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రత్తిపాడు తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ముద్రగడ గిరిబాబు మీడియాతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం చేయడం జరుగుతుందని తెలిపారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ అనేక పథకాలు పెట్టి లక్షలాది మందికి రాష్ట్ర ప్రజలకు సేవ చేసిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకే చెల్లుతుందన్నారు. రాష్ట్రం లో 17 మెడికల్ కాలేజీలు తెచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. అలాగే లక్షలాది కోట్లు అమరావతికి ఎలా ఖర్చు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం 140 హామీలు ఇచ్చారు నెరవేర్చిన దాకాలు ఎక్కడ లేవని విమర్శించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు 10 కోట్ల హెరిటేజ్ కంపెనీల పై అప్పు చేసి పెడుతున్నారని మండిపడ్డారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ఆపే వరకు వైసీపీ పార్టీ తరపున పోరాటం చేస్తామని గిరి బాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ప్రత్తిపాడు నియోజకవర్గనికి చెందిన నాలుగు మండలాల నుంచి వై ఎస్ ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నిడదవోలును అద్భుత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

మంత్రి కందుల దుర్గేష్

**నిడదవోలు మున్సిపాలిటీ 60 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిద్దామని పిలుపు**




ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

రాష్ట్రంలో నిడదవోలును అత్యద్భుత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. బుధవారం నిడదవోలు పట్టణంలోని రోటరీ కళ్యాణ మండపం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నిడదవోలు మున్సిపాలిటీ 60 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిడదవోలు మున్సిపాలిటీలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరిద్దామని తెలిపారు. నిరవద్యపురంగా పేరుగాంచిన నిడదవోలుకు గత వైభవం తీసుకొద్దామని అన్నారు. ప్రస్తుతం నిడదవోలు మున్సిపాలిటీ అంచలంచెలుగా ఎదుగుతూ ఉన్నత స్థానంలో ఉందని త్వరలోనే నిడదవోలు నియోజకవర్గానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో పదుల సంఖ్యలో ప్రజోపయోగ కార్యక్రమాలను చేపడదామని, అత్యంత సుందర పట్టణంగా నిడదవోలును చరిత్రలో నిలుపుదామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అధికారులకు, కూటమి నాయకులకు పిలుపునిచ్చారు.

## ఆల్ ది బెస్ట్ కైవల్య

## అంతరిక్ష యాత్రకు ఎంపికైన కైవల్య రెడ్డికి మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు

- నిడదవోలు టౌన్ రోటరీ ఆడిటోరియంలో మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసిన ఆస్ట్రోనాట్ అభ్యర్థి కుంచాల కైవల్య రెడ్డి
- ఫ్లోరిడాలోని 'టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్' నుండి అందుకున్న లెటర్‌ను పరిశీలించిన మంత్రి దుర్గేష్



ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

తూర్పు గోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన విద్యార్థిని కుంచాల కైవల్యా రెడ్డి నాసా ప్రతిష్టాత్మకమైన ఇంటర్నేషనల్ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రాం(ఐఏఎస్పీ)కి ఎంపిక కావడంపై మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. కుంచాల కైవల్య రెడ్డి తన తల్లిదండ్రులతో పాటు బుధవారం మంత్రి కందుల దుర్గేష్ ను నిడదవోలు టౌన్ రోటరీ ఆడిటోరియంలో కలిశారు. ఈ సందర్భంగా తాను సాధించిన రికార్డులను కైవల్య మంత్రి దుర్గేష్ కు వివరించగా చిన్న వయస్సులోనే ప్రతిభ చాటుకొని పదుల సంఖ్యలో రికార్డులు సాధించడం ఆనందంగా ఉందన్నారు. కైవల్య ఎంపిక నిడదవోలుకే కాకుండా, ఆంధ్రప్రదేశ్, తెలుగు రాష్ట్రాలకు, దేశానికి గర్వకారణమని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో ఫ్లోరిడాలోని 'టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్'నుండి కైవల్య కు అందిన లెటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధన రంగంలో ఏపీ తరపున చిన్నప్రాయంలోనే గుర్తింపు తెచ్చుకున్న చిన్నారిని అభినందిస్తూనే వ్యోమగామి కావాలన్న కైవల్య కల నెరవేరాలని ఆకాంక్షించారు. భవిష్యత్ లో ఖగోళ శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి సేవలందించాలని సూచించారు. ఫ్లోరిడాలోని 'టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్' ఆధ్వర్యంలో జరిగే వ్యోమగామి శిక్షణకు ప్రపంచ వ్యాప్తంగా 36 దేశాల నుంచి వేలాది మంది పోటీ పడగా.. 150 మంది మాత్రమే అర్హత సాధించారు. వారిలో కైవల్య రెడ్డి ఉండటం విశేషం. ఈ శిక్షణ నాలుగేళ్లపాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా కైవల్యకు మంత్రి కందుల దుర్గేష్ ఆల్ ది బెస్ట్ చెప్పారు

# గోకవరం మండలంలో ఘనంగా పీఎం అవాస్ యోజన-2.0 గృహప్రవేశాలు

- పేదవారి స్వంత ఇంటి కలను సాకారం చేస్తున్న కూటమి ప్రభుత్వం.
- కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కలెక్టర్ కీర్తి చేకూరి.




ప్రజా భూమి ప్రతినిధి-జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గంలోని గోకవరం మండలం కామరాజుపేట గ్రామంలో బుధవారం పలు అభివృద్ధి పనులు, గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ పాల్గొని పలు కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం కలను నిజం చేస్తోంది - ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ "పేదవారి స్వంత ఇంటి కల సాకారం అయ్యేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. అవాస్ యోజన 2.0 ద్వారా ఇంకా పూర్తికాని ఇళ్ల నిర్మాణానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు చేయూత అందిస్తున్నాయి," అని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చొరవతో జల జీవన్ మిషన్ కింద కేంద్రం నుంచి పెద్ద ఎత్తున నిధులు తెచ్చినట్లు చెప్పారు. గత ప్రభుత్వం హయాంలో రాష్ట్రం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడంతో కేంద్ర గ్రాంట్ చేసిన 21 వేల కోట్ల రూపాయలలో 16-18 వేల కోట్ల రూపాయల నిధులు వెనక్కి వెళ్లిపోయాయని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో 8,773 లబ్ధిదారులకు గృహప్రవేశాలు - కలెక్టర్ కీర్తి చేకూరి"తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 8,773 మంది లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుని నేడు గృహప్రవేశాలు చేసుకుంటున్నారనీ జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.

ప్రధాన మంత్రి అవాస్ యోజన- అర్బన్ కింద రాజమహేంద్రవరం, కొవ్వూరు, నిడదవోలు మున్సిపాలిటీల పరిధిలో 800 ఇళ్లు మంజూరు అయ్యాయన్నారు. యూనిట్‌కి రూ. 2.50 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నందున లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఇళ్లు లేని పేద వారినీ గుర్తించి, అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త ఇళ్లు మంజూరు చేయాలనే దిశగా జిల్లా వ్యాప్తంగా సర్వే చేపట్టడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. అర్హత కలిగిన ఉన్న వారు పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. పేదవారి ఇళ్ల కల సాకారం అవుతోంది - ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూసభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ పేదవారికి సొంత ఇల్లు కల్పించడం కూటమి ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో సామాజిక న్యాయం, అభివృద్ధి రెండింటికీ ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం కృషి చేస్తోంది," అన్నారు.

గత 17 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు నిర్వహించడం ప్రభుత్వం సంకల్పబలానికి నిదర్శనం అని తెలిపారు. గోకవరం మండలంలో మొత్తం 168 ఇళ్ల గృహప్రవేశాలు, అందులో 43, 125 గ్రామీణ పథకాల కింద పూర్తిచేయడం ఆనందదాయకమని పేర్కొన్నారు. "రాజకీయాలకు అతీతంగా పేదల సంక్షేమం కోసం పని చేయాలి. నిజమైన అర్హత కలిగిన లబ్ధిదారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుంటుంది," అని స్పష్టం చేశారు. అన్న నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు

**లబ్ధిదారుల ఆనందం**

కామరాజుపేటకు చెందిన మురమళ్ళ కుమారి-శ్రీను దంపతులు మాట్లాడుతూ "గత 20 ఏళ్లుగా అద్దె ఇంట్లో ఉన్నాం. ఇప్పుడు ప్రధాన మంత్రి అవాస్ యోజన సహాయంతో మా స్వంత ఇంటిని కట్టుకున్నాం. ఈ రోజు గృహ ప్రవేశం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది," అని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, అధికారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

**అభివృద్ధి పనులు - పాఠశాలలు, నీటి సదుపాయాలు, ల్యాబ్‌లు**

పీఎం శ్రీ పథకం కింద సర్వ శిక్షా అభియాన్ నిధులతో రూ. 76.26 లక్షల అంచనా వ్యయంతో కామరాజుపేట పాఠశాలలో పలు మౌలిక సదుపాయాల పనులకు శంకుస్థాపన చేశారు. ఇందులో కెమిస్ట్రీ ల్యాబ్ (23.10 లక్షలు), కంప్యూటర్ ల్యాబ్ (18.50 లక్షలు), ఫిజిక్స్ ల్యాబ్ (23.10 లక్షలు), ప్లే ఫీల్డ్ (5.00 లక్షలు), ఫర్నిచర్ (?1.00 లక్ష), సోలార్ ప్యానెల్స్ (5.00 లక్షలు), ఫైర్ ఎక్స్టింగిషర్స్ (0.50 లక్షలు) ఉన్నాయి. అదేవిధంగా జల జీవన్ మిషన్ కింద 60 వేల లీటర్ల సామర్థ్యంతో 45 లక్షల రూపాయల వ్యయంతో పైప్ లైన్ వ్యవస్థ (1 కి.మీ. పొడవుతో) పనులు ప్రారంభించారు. గోకవరం మండలం .. కొత్తపల్లి గ్రామంలో రైతు సేవా కేంద్రం .. ప్యాక్ సొసైటీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు.

## సత్సంగంలో ధ్యానం భజన ఆత్మ శాంతి సందేశాలు ఉంటాయి.
### -ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు**

పవిత్ర కార్తీకమాసం పురస్కరించుకొని ప్రత్తిపాడులోని మామిడి తోటలో బ్రహ్మకుమారీలు కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె స్వామివారి దర్శనం చేసుకుని, అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ధ్యానం భజనలు ఆత్మశాంతి సందేశాలు సత్సంగం వంటి కార్యక్రమాలు బ్రహ్మకుమారీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ సత్సంకల్పం సత్సంగం సత్ప్రవర్తన సత్కర్మల ద్వారా జీవితాన్ని సన్మార్గంలో నడిపించుకోవడం అత్యంత అవసరమని చెప్పారు. ఆ విలువలను ఆచరించడం ద్వారా మనిషి జీవితంలో శాంతి, సౌఖ్యం కలుగుతుందని వివరించారు. అలాగే ప్రతి వ్యక్తి బ్రహ్మకుమారీల వలే సేవా భావంతో జీవించాలి అనీ ప్రేమ శాంతి ఆత్మీయతను పెంపొందించుకోవాలని అది ఆధ్యాత్మిక ద్వారానే సాధ్యమని సూచించారు.

## గంగంపాలెంలో పట్టాదారు పాస్ పుస్తకాలపంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

గంగంపాలెం, తాగూర్ పాలెం త్రాగునీటి సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే.



**ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట.**

జగ్గంపేట నియోజక వర్గం గోకవరం మండలం గంగంపాలెం గ్రామంలో 40 సంవత్సరాలుగా కొండపోడు, సీలింగ్ భూమి వ్యవసాయం చేసుకుంటున్న పేద రైతులకు భూమి హక్కు కల్పించే విధంగా పట్టాదారులు పాస్ పుస్తకాలు దాదాపు 39 ఎకరాలను 56 మందికి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ లబ్ధిదారులకు పాస్ పుస్తకాలు అందజేశారు. తాగూర్ పాలెం, గంగంపాలెం గ్రామంలో తాగునీటి సమస్యపై అధికారులతో మాట్లాడి ఈ సమస్యను వారం రోజుల్లోనే పరిష్కరించాలని పరిష్కార మార్గం కూడా తెలియజేశారు. అనంతరం గ్రామంలో వాళ్ల సమస్యలను గ్రామ నాయకులు సలాపు నల మహారాజు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించే దిశగా ప్రణాళికలు రూపొందించారు. గ్రామంలో నిర్మిస్తున్న శివాలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి నిధులు తీసుకొస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం, పుష్కర ప్రాజెక్టు చైర్మన్ లు ఉంగరాల రాము, అడబాల భాస్కరరావు, ఎస్వీఎస్ అప్పల రాజు, మండల టిడిపి అధ్యక్షులు పిల్ల చంటిబాబు, సర్పంచ్ దొడ్డి వెంకటలక్ష్మి నాగేశ్వరరావు, పాలూరి బోసు బాబు, గునిపే భరత్, సుంకవిల్లి రాజు, ఎస్ బాబు, మలిరెడ్డి సిరి, బదిరెడ్డి బాబి, గళ్ళ రాము, మండిగ గంగాధర్, నాగం వెంకటపతి, బొట్ట రామకృష్ణ, ఎమ్మార్వో, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాభూమి ప్రతినిధి-యు.కొత్తపల్లి**

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కొత్తపల్లి మండల వ్యవసాయ అధికారి వి జోగిరాజు అన్నారు. ఖరీఫ్ సీజన్ 2025 -26 కు సంబంధించి భారత ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు అనుసరించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. గత నెల 22వ తేదీ నుండి కొత్తపల్లి మండలంలో అన్ని గ్రామాలలోను ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు తాము పండించిన పంటను నష్టపోకుండా ప్రభుత్వ నిర్దేశించిన గిట్టుబాటు ధరకు అమ్మకాలు జరిపి లాభాలు పొందాలన్నారు. సొసైటీల పర్యవేక్షణ లో ఆర్ఎస్ కే సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆర్ఎస్ కే సిబ్బంది సేవలను రైతులు వినియోగించుకోవాలన్నారు. సాధారణ రకం 100 కేజీల బస్తా 2389రూపాయలు ఏ గ్రేడ్ రకం 2369 75 కేజీలు సాధారణ రకం 1792 సాధారణ రకం 1777 రూపాయలకు రైతు సేవా కేంద్రాలలో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ పంట నమోదు చేసుకుని ఈ కేవైసీ పూర్తయిన రైతులు తమ ధాన్యమును విక్రయించుటకు సిద్ధమైన రైతుల వద్ద నుండి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఆర్ ఎస్ కె లో పనిచేస్తున్న టెక్నికల్ సిబ్బంది ధాన్యం నాణ్యతను పరిశీలించేందుకు ధాన్యం కల్లాల వద్దకే వచ్చి నాణ్యతను పరిశీలిస్తారు అన్నారు తేమ శాతం 17% నిర్దిష్టంగా ఉండాలని సూచించారు.

## అయ్యప్ప భక్తులు ఆధ్వర్యంలో పేట తుళ్ళి ఉత్సవం



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

మండల కేంద్ర మైన తాళ్లపూడి లో అయ్యప్ప భక్తుల కొరకు నందిని బేకరి చిన్నా స్వామి అద్వర్యం లో శ్రీ ధర్మ శాస్తా పేరుతో అయ్యప్ప పీఠాన్ని ఏర్పాటు చేసి నిత్యం ఉదయం, సాయంత్రం పూజా కార్యక్రమాలు చేస్తున్నారు. పూజలు, హెూమాలు, అభిషేకాలు నిర్వహించటం తో పాటు ఈ సంవత్సరం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. పేట తుళ్ళి అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం అయ్యప్ప భక్తులకు పరిచయమే. ఆయ్యప్ప భక్తులు తమ శబరిమాల యాత్రలో ఓవర్ స్వామి ని దర్శించుకుంటారు. ఈ సందర్భం లో ముఖ్యంగా మొదటీ సారి యాత్రకు వెళ్లేవారు తప్పని సరిగా ఇక్కడ పేట తుళ్ళి ఆది వెళ్ళాలి. విచిత్ర వేషాలు, డాన్సులు తో ఊరేగుతూ వెళతారు. అదే విధంగా తాళ్లపూడి లో అయ్యప్ప భక్తులు అంతా కలిసి పేట తుళ్ళి ఉత్సవం నిర్వహించారు. గ్రామం అంతా ఉరేగిస్తూ కార్యక్రమాన్ని కొత్తగా నిర్వహించటం తో గ్రామస్థులు ఎంతో ఉత్సాహంతో వీక్షించారు.

### ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చెయ్యడాన్ని నిరసిస్తూ
## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట**




రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జగ్గంపేటలో వైసీపీ నాయకులు శాంతియుత నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో జగ్గంపేట నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్, మాజీమంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు, తోట నరసింహం. రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యార్థి విభాగం జోన్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్, తోట శ్రీ రాంజీ పాల్గొన్నారు. జగ్గంపేట శివారు కోనేరు వద్ద నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తోట నరసింహ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పేద విద్యార్థి, విద్యార్థినులు ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో చదువుకోవాలనే ఉద్దేశంతో ఎకరం భూమి 60 లక్షలు నుండి 70 లక్షల వరకు కొనుగోలు చేస్తే నేడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ స్థలాన్ని100రూపాయలకు ధారాధతం చేసే దిశగా, వారికి నచ్చిన వారికి దోచి పెట్టే విధంగా జీవోలు ఉన్నాయని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 17 మెడికల్ కాలేజీలను తీసుకురావడం జరిగిందని , 17 మెడికల్ కాలేజీలను రాష్ట్రంలో ఒకేసారి తీసుకొచ్చిన ఏకైక నాయకుడు వైయస్ జగన్ అని కొనియాడారు. వాటిలో ఏడుకాలేజీలు ఇప్పటికేనిర్మాణాలు పూర్తయ్యాయని , వాటిలో తరగతులు కూడా నిర్వహిస్తున్నారని, ,వీటితోపాటు మరో 10 కాలేజీలో ఇప్పటికే నిర్మాణ దశ పూర్తయింది అన్నారు. పేద విద్యార్థులకు విద్య అందాలని వైద్యులుగా వారు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో కొన్నివేల కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రితో పాటు కళాశాలలో కూడా నిర్మించడం జరిగిందన్నారు. వాటిని కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం చాలా దారుణమని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యార్థి విభాగం జోన్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట శ్రీరాంజీ. గండేపల్లి ఎంపీపీ చలగళ్ల దొరబాబు,జగ్గంపేట మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రామకుర్తి మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి కరుటూరి శ్రీనివాస్, పబ్లిసిటీ విభాగం రామకుర్తి జగాలు, జగ్గంపేట టౌన్ అధ్యక్షులు కాపవరపు ప్రసాద్, జిల్లా కార్యదర్శి వరుపుల సూరిబాబు, వాణిజ్య విభాగం అధ్యక్షుడు కరుటూరి వీర్రాజు, శ్రామిక విభాగం అధ్యక్షుడు గుర్రం మహాలక్ష్మి, గొల్లలగుంట గ్రామ సర్పంచ్ తిరుమల రాజు కృష్ణంరాజు, మన్యం వారి పాలెం గ్రామ సర్పంచ్ పోట్రు వీర్రాజు ,భూమాడ గణపతిరావు, మండల ప్రధాన కార్యదర్శిలు సప్ప రఘు, నక్కరాజు వీరబాబు, పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం,బలగం

- పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వడంలో తెదేపా ముందుంటుంది.
- అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్ళాలని సూచన.
- పార్టీ కమిటీల ప్రమాణ స్వీకార మహెూత్సవంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.




**ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట**

కొత్తపేట - తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం, బలగమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. బుధవారం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సూచనల మేరకు పండుగ వాతావరణంలో కొత్తపేట కాపు కళ్యాణ మండపం నందు మండల, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జ్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకార మహెూత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ముందుగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జ్, గ్రామ, బూత్ కమిటీల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు నాయకులకు పార్టీలో సముచిత స్థానం కల్పించడంలో తెలుగుదేశం ముందుంటుందని తెలిపారు. కార్యకర్తలే పార్టీకి బలమని వారే నిజమైన సైనికులన్నారు. పదవులు పొందిన ప్రతీ ఒక్కరూ పదవిని అలంకార ప్రాయంగా చూడకుండా ప్రతీ కార్యకర్తకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడంలో ముందుండాలని దిశా నిర్దేశం చేశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, కూటమి సూచించిన వారంతా విజయం సాధించేందుకు కృషి చేయాలన్నారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీని ముందుకు నడిపించాలన్నారు. అనంతరం అందరికీ భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా స్వయంగా ఎమ్మెల్యే బండారు పార్టీ నాయకులు, కార్యకర్తలకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి రాంబాబు, ఆకుల రామకృష్ణ, బండారు సంజీవ్, నాలుగు మండలాల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సాంస్కృతి పోటీల్లో రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయ కేతనం.



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామచంద్రపురం విద్యార్థులు జిల్లా స్థాయి సాంస్కృతిక పోటీల్లో విజయకేతనం ఎగురవేశారు. ఈమేరకు సెట్ రాజ్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థాయిలో నిర్వహించిన సాంస్కృతిక పోటీల్లో గ్రూప్ ఫోక్ డాన్స్ మొదటి స్థానం ,గ్రూపు ఫోక్ సింగింగ్ మొదటి స్థానం, చిత్రలేఖనం పోటీల్లో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అమలాపురం ఎంపీ జి. హరీష్ మాధూర్ విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. హెచ్ .రామకృష్ణ విద్యార్థులను అభినందిస్తూ కళాశాల పేరును రాష్ట్ర స్థాయిలో నిలపాలని ఇదే ఉత్సాహంతో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో కూడా మొదటి స్థానంలో బహుమతిని సాధించాలని విద్యార్థులు ఉద్దేశించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై. పద్మజ , డాక్టర్ ఎస్వి.రమణ ,డాక్టర్ ఎన్ .లక్ష్మి ఎస్కే. బేగం, డాక్టర్ కె.శ్రీదేవి గ బి. రవికుమార్ ,కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. సుజాత ఇతర అధ్యాపక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

- వైసీపీ ఇంచార్జీ సూర్యప్రకాష్.
- వైసీపీ శ్రేణులతో ఆర్డిఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ.
- ఆర్డీవోకు వినతిపత్రం అందుచేత.



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు నిరసనగా రామచంద్రపురంలో నియోజకవర్గ స్థాయిలో వైసీపీ శ్రేణులు ప్రజా ఉద్యమ ర్యాలి చేపట్టారు. ఈ మేరకు బుధవారం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వైసీపీ ఇన్చార్జి సూర్యప్రకాష్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు సాధించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయానికి ఎన్డీఏ ప్రభుత్వం తూట్లు పొడవాలనే ప్రయత్నాన్ని విరమించుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం నుండి ఆర్.డి.ఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి, అనంతరం ఆర్.డి.ఓ దేవరకొండకులకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వనుం వెంకట సుబ్బారావు , రామచంద్రపురం పట్టణ చైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి,ఎంపీపీలు అంబటి భవాని, మాత భారతి మురళి, మండల కన్వీనర్లు పోలినాటి వరప్రసాద్, పెట్టా శ్రీనివాస్ పిల్లి కృష్ణమూర్తి, పట్టణ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, రాష్ట్ర మాజీ ఐ.డి.సి.డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్,జిల్లా అధికార ప్రతినిధి పెమ్మిరెడ్డి మురళి , వైసిపి కౌన్సిలర్లు , సర్పంచులు, ఎంపీటీసీలు, వైయస్ ఎంపీపీలు అనుబంధ విభాగ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీలో పాల్గొన్నారు.

## నిర్వాసితులకు ఇంటి విలువల సొమ్మును అందించాలి



**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం**

బుధవారం ఐటిడిఏ చింతూరులో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పోలవరం విఆర్ పురం యూనిట్ ఎస్డిసి ఆంజనేయులుకి విఆర్ పురం పోలవరం నిర్వాసితులకు ఇంటి విలువ సొమ్ములను జాప్యం చేయకుండా త్వరగా అందించాలని అఖిలపక్ష నాయకులు వినతిపత్రం అందించారు. వడ్డీగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ సోడే నరసమ్మ, అఖిలపక్ష నాయకులు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొర్ర నరేష్ కుమార్ జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ముత్యాల రాంబాబు వైఎస్ఆర్సిపి జిల్లా నాయకులు బొడ్డు సత్యనారాయణ కలసి వి.ఆర్ పురం గ్రామ పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత ఇంటి విలువలు పరిహారం చెల్లింపుల్లో జప్యం జరుగుతుంది కావున త్వరగా ఇంటి విలువల సొమ్మును నిర్వాసిత కుటుంబాలకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్యాల సిద్ధార్థ, అంజన్ రావు, ఆదినారాయణ, బొర్ర సూరి, ముత్యాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 16న తాలూకా శెట్టి బలిజ కార్తీక వన సమారాధన

**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**



రామచంద్రపురం నియోజకవర్గ తాలూకా శెట్టిబలిజ సంఘం సభ్యుల కార్తీక వన సమారాధన కార్యక్రమం తాళ్లపొలం గ్రామంలో కట్టా త్రిమూర్తులు లేఅవుట్లో నిర్వహించనున్నట్లు నాయకులు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మేరకు తాళ్లపొలంలో సంఘ అధ్యక్షుడు కట్టా సూర్యనారాయణ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. నియోజకవర్గంలోని రామచంద్రపురం, కే గంగవరం, కాజులూరు మండలాల్లోని 77 పంచాయితీల్లో ను, రామచంద్రపురం పట్టణంలోని 28 వార్డుల్లోను ఉన్న తాలూకా శెట్టిబలిజ సంఘం సభ్యులందరికీ సంఘ అధ్యక్షుడు కట్టా సూర్యనారాయణ సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన కార్తీక వనభోజనాలకు విజయవంతం చేయాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో తాళ్లపొలం గ్రామ సర్పంచ్ కట్టా గోవిందు, నాయకులు మేడిశెట్టి ఇజ్రాయేల్, టేకుమూడి సత్యనారాయణ, వల్లు శివ కడలి రాంపండు, పెంకే సత్యనారాయణ, ఎల్లమిల్లి రాంబాబు,మేడిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్రాయిమ్ గ్లోబెల్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు గోల్డెన్ నంది అవార్డు


**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**



తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం పోచవరం గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ దేవుని సేవకులు పేదల పాలిట పెన్నిధి, సంఘ సంస్కర్త, సామాజిక వేత్త, ఎఫ్రియం గ్లోబల చారిటిబుల్ ట్రస్ట్ పౌన్డర్ మరియు చైర్మన్ బిషప్ డాక్టర్ గెడ్డం విలియమ్స్ తో పాటు కుమారులు ఇఫ్రాయిమ్ గ్లోబెల్ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ డాక్టర్ మనాషేలను ప్రముఖులు, రాజకీయ, సినీ పెద్దలు పాల్గొన్న కార్యక్రమం లో వారి చేతులమీదుగా గోల్డెన్ నంది అవార్డులు తో సత్కరించారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం లో మాక్షా గ్లోబల్ ఫౌండేషన్ సౌత్ ఇండియా అవార్డ్స్ పంపిణీ..2025 కార్యక్రమం ఘనముగా జరిగినది. ఈ కార్యకమానికి ముఖ్య అతిథులు గా బిషప్ కె.జోసెఫ్, సువార్త గాయకులు డాక్టర్ గెడ్డం మధుబాబు, టీడీపీ నాయకులు చిలకా శ్రీనివాస్, జి రాహుల్, పి.బంగారాజు, కె షాజహాన్, కె పాపారావు, కె సుధీర్, ప్రముఖ అనిల్ సిద్ధాంతి మరియు కొడమంచిలి సంతోష్, కె శ్యాంబాబు, పి. పురు షోత్తం, జి జోషి, శాంతరాజు, కొడమంచిలి ఇమ్ము అండ్ ఫ్రెండ్స్ పాల్గొన్నారు.

## కుక్కలు బాబోయ్ కుక్కలు

**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**



తాళ్లపూడి మండలం లో శునకాల బెడద ఎక్కువైంది. రోడ్ ప్రక్క వుండే చికెన్ మటన్ షాప్ లు వీటికి ముఖ్య మైన వేదికగా ఉండగా సందుల్లో లేదా కాస్తంత వ్యర్థ పదార్థాలు పడవేసిన చోట్లను కేంద్రంగా ఎక్కువ సంఖ్యలో చేరుతున్నాయి. ఇటీవల కాలంలో గ్రామాల్లో సైతం ఎక్కడ పడితే కుక్కల ధర్శనమిస్తూ బెడద ఎక్కువైంది. రోజు రోజుకి వాటి సంఖ్య పెరిగిపోతోంది. దారిన పోయే వారి మీద పడి కరవటాలు ఎక్కువై ప్రజలు భయ బ్రాంతులవుతున్నారు. వీధుల్లో నే కాక ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఎక్కడ పడితే అక్కడ గుంపులుగా దర్శనమిస్తున్నాయి. కుక్క కరిస్తే మెడిసిన్ ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటు లోనే ఉంటున్నప్పటికీ వీటి బారిన పడి పిల్లలు ముఖ్యన్గా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**అధికారులకు తలనొప్పే :**

ఒకప్పుడు కుక్కలను పట్టిచ్చే కార్యక్రమాన్ని చేపట్టి, వేన్ ల పై ఇతర ప్రాంతాల్లో దూరంగా వదిలివేసేవారు. వాటిని చంపేటమే కాదు పట్టుకుని ఇబ్బంది పెట్టినా నేరమే అంటూ ప్రభుత్వానికంటే ముందుగా జంతు ప్రేమికులు అభ్యంతరాలు వెల్ల డిస్తున్నారు. కుక్కలు వల్ల ప్రజలకు ఎదురయ్యే ప్రమాదాలు అరికట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అప్పన్న కుటుంబానికి ఆర్థిక సహాయం. కూటమి నాయకులుచె అందజేత

**ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం**

ఉప్పలగుప్తం మండలం సన్నవిల్లి గ్రామం కొన్ని నెలల క్రితం చనిపోయిన పోలిశెట్టి అప్పన్న కుటుంబ ఆర్థిక సమస్యలు తెలుసుకున్న సూరపురెడ్డి సురేష్, బుధవారం పుట్టిన రోజు జరుపుకుంటున్న వానపల్లిపాలెం గ్రామానికి చెందిన పూతిక వీరబాబు మిత్రుల సహకారంతో 5000/ రూపాయలు గ్రామ తెలుగుదేశం నాయకులు జానా శంకరం సహకారంతో 1000. మొత్తంగా 6000 - బుధవారం కూటమి నాయకుల చేతుల మీదుగా అతని తల్లికి ఆర్థిక సహాయం ఇవ్వటం జరిగిందని తెలిపారు.

# ప్రభుత్వం తీరు మారకుంటే మరిన్ని ఉద్యమాలు తప్పవు

## వైసిపి పోలవరం నియోజకవర్గ కన్వీనర్ తెల్లం బాలరాజు




ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు గాలికి వదిలేసి, ప్రజా సంకట పాలన చేస్తున్న కూటమి ప్రభుత్వం తీరు మార్చుకోకుంటే వైయస్సార్సీపి ఆధ్వర్యంలో మరిన్ని ఉద్యమాలు తప్పవని పోలవరం నియోజకవర్గం వైసీపీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. పోలవరం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుట్టాయగూడెంలో బుధవారం వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ప్రజా ఉద్యమం పేరిట భారీ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల నుండి వైసీపీ ప్రజా ప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు పార్టీ అభిమానులు భారీసంఖ్యలో పాల్గొన్నారు. బుట్టాయిగూడెం శివాలయం వద్ద ర్యాలీని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ప్రారంభించారు. ఈ ర్యాలీ బుట్టాయిగూడెం ప్రధాన వీధుల గుండా తహసిల్దార్ కార్యాలయం వరకు వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం వద్ద బాలరాజు మాట్లాడుతూ ఆనాడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాములో రూపుదిద్దుకున్న మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వానికి పేదవాడికి ఉచిత విద్య, వైద్యం అందడం ఇష్టం లేదని, అందుకే వైద్య కళాశాల ప్రైవేటీకరణకు తెరతీసారని విమర్శించారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అసమర్థత చేష్టలను చూస్తూ ఊరుకోదని అన్నారు. ఇంటికి ఒక ఉద్యోగం, ఉద్యోగం లేని యువకులకు నిరుద్యోగ భృతి ఇస్తాను అని మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేశారని అన్నారు. వాలంటీర్లకు రూ. 10000 జీతం ఇస్తానని చెప్పి, కనీసం వారి వైపు కన్నెత్తి చూడకుండా, ఆ కుటుంబాలను రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటింటికి అందించే రేషన్ వాహనాలు నిలిపివేసి ప్రజలను తీవ్ర అవస్థలకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు తొత్తుగా వ్యవహరిస్తున్న పవన్ కళ్యాణ్ కు ఇవన్నీ పట్టడం లేదా అని ప్రశ్నించారు. నేను అధికారంలోకి వస్తే అది చేస్తా....ఇది చేస్తా.... అని చెప్పి అరుస్తూ ఊగిపోయిన పవన్ కళ్యాణ్ ప్రభుత్వ అసమర్థతపై పెదవి కదపకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది అన్నారు. పవన్ కళ్యాణ్ సినిమాలకే తప్ప నిజజీవిత రాజకీయాలు కి పనికిరారని తప్పు పట్టారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం మేలుకొని ప్రజలకి మంచి పరిపాలన అందించాలని లేకపోతే ఈ ఉద్యమాలు మరింత బలోపేతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణను నిరసిస్తూ తహసిల్దార్ చలపతిరావుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం లోని పోలవరం, కొయ్యలగూడెం, వేలేరుపాడు, కుక్కునూరు, జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం, టి నరసాపురం మండలాలకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


## మెప్మా ఆధ్వర్యంలో" సఖీ సురక్ష "కార్యక్రమం




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఆరోగ్యాంధ్రప్రదేశే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకెళ్తున్నారని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఆ లక్ష్యానికి సుస్థిరమైన బాటలు వేస్తున్నారని, అందులో భాగంగానే సఖి సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ఏలూరు అగ్రహారంలోని మర్చంట్స్ ఛాంబర్ కళ్యాణ మండపంలో బుధవారం మెప్మా ఆధ్వర్యంలో సఖి సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు 35 సంవత్సరాలు పైబడిన స్వయం సహాయ సంఘాల సభ్యులైన మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించే ధ్యేయంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. తొలుత వారికి ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం వైద్యపరీక్షలు నిర్వహించిన తీరును స్వయంగా పరిశీలించిన వారు అక్కడున్న మెప్మా అధికారులకు, సిబ్బందికి, వైద్యులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ మహిళలకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూర్చే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. అందుకే సఖి సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని స్పష్టం చేశారు. స్వయం సహాయ సంఘాల మహిళల ఆరోగ్యం - కుటుంబ శ్రేయస్సుతో కూడిన ఈ సఖి శ్రేయస్సు కార్యక్రమాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒత్తిళ్ళకు దూరంగా ఉండడం ఉత్తమని సూచించిన ఆయన అనర్ధకారక ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని ఈ సందర్భంగా హితవు పలికారు. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, డిప్యూటి మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, ఏలూరు నగర తెలుగుదేశం అధ్యక్షులు చోడే వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి రెడ్డి నాగరాజు,ఏలూరు కార్పొరేషన్ కమిషనర్ ఎ. భానుప్రతాప్, ఎమ్మార్వో గాయత్రి ,కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ సురేందర్, మెప్మా పిడి మాధవి లత, డిస్ట్రిక్ట్ మిషన్ కో- ఆర్డినేటర్ మహాలక్ష్మి, ఏలూరు టౌన్ కో-ఆర్డినేటర్ ఝాన్సీ మరియు వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకురాలు పాల్గొన్నారు.

## దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని సహకారంతో వేగంగా మంచినీటి చెరువు పనులు



ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు

సత్యనారాయణపురం గ్రామంలో గ్రామస్తులకు సురక్షితమైన త్రాగు నీటిని అందించేందుకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదేశాలు సహాయ సహకారాలతో సత్యనారాయణపురం గ్రామంలోని మంచినీటి చెరువును శుభ్రం చేసే పనులను నిర్వహిస్తున్నామని తెలుగుదేశం పార్టీ యువనేత, దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కలపాల శ్రీహరి అన్నారు. బుధవారం దెందులూరు గ్రామపంచాయతీ పరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలో గ్రామస్తుల సౌకర్యార్థం మంచినీటి చెరువు శుభ్రం చేసే పనులను తెలుగుదేశం పార్టీ నాయకులు గొంది మురళీకృష్ణ, సాగునీటి వినియోగదారుల సంఘం సీతంపేట అధ్యక్షులు పర్వతనేని రంగారావు, కలపాల శ్రీహరి శుభ్రం చేసే పనులను దగ్గరుండి పరిశీలించారు.

## వైద్య కళాశాలలపై వైసీపీ తప్పుడు అసత్యం ప్రచారం నమ్మకండి

### బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి కబర్ధి వెల్లడి



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

వైయస్సార్ సిపి నేతలు ఇటీవల ప్రారంభమైన పబ్లిక్, ప్రైవేట్, పార్ట్నర్ షిప్ (పిపిపి) విధానంలో ఉన్న కొత్త వైద్య కళాశాలలపై తప్పుదారి పట్టించే ప్రచారం చేస్తున్నారని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి, పాలకొల్లు ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీ ఉన్నమట్ల కబర్ధి తీవ్రంగా ఆరోపించారు. బుధవారం పాలకొల్లు మండలం లంకలకోడేరు గ్రామంలోని పిఏసిఎస్ అధ్యక్షులు శ్రీ పెనుమత్స సత్యనారాయణ రాజు నివాసంలో బిజెపి, తెలుగుదేశం, జనసేన కూటమి నేతల తో కలిసి మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటీకరణ అనే పదంతో ప్రజల్లోభయభ్రాంతులను కలిగించే ప్రయత్నం చేయడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ యాజమాన్యం, ప్రజా నియంత్రణ కొనసాగుతూ ప్రైవేట్ నైపుణ్యం ద్వారా వేగవంతమైన అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవులు నిర్ణయం తీసుకుని ముందుకు సాగుతున్నారు అన్నారు. పాలకొల్లు మండలం దగ్గులూరు గ్రామంలో 475 కోట్లు అంచనాలతో నిర్మించ తలపెట్టిన వైద్య కళాశాల పనులకు వైసీపీ ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు చేయలేదని, పనులు పునాదుల్లోనే నిలిచిపోయాయని, రాష్ట్ర జలవణుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గారు కృషితో 75 పైగా కోట్లు పైగా మంజూరు చేశారని గుర్తు చేశారు. యాజమాన్యం ప్రభుత్వానిదే, ప్రైవేట్ కేవలం భాగస్వామి మాత్రమే అని వివరణ ఇచ్చారు. ప్రజల కోసం ఉచిత వైద్యం యధావిధిగా కొనసాగుతుందని సీట్లు, ఫీజులు ప్రభుత్వ నియంత్రణలోనే ఉంటాయని దేశవ్యాప్తంగా ఇదే విధానం అమలవుతుందని తెలియజేశారు. ఉద్యోగ భద్రత, విద్య నాణ్యత ఉంటుందని,ప్రజల భాగస్వామ్యం ప్రైవేటు కరణ కాదని వివరణ ఇచ్చారు. వైయస్సార్సీపి అధికారంలో ఉన్నప్పుడు 104 ,108 సేవలు ప్రైవేట్ భాగస్వామ్యంతోనే అమలు చేసిన విషయాన్ని కబర్ధి గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, వైస్ చైర్మన్ దాసరి రత్నం రాజు, జనసేన జిల్లా నాయకులు తులా రామలింగేశ్వర రావు, ,టిడిపి పాలకొల్లు పట్టణ, మండల, ఎలమంచిలి మండల అధ్యక్షులు జీవీ, పాముల రజని, మామిడి చెట్టు పెద్దిరాజు, బిజెపి మండల అధ్యక్షుడు శ్రీ వాస మహేష్ జిల్లా నాయకులు, ఇంటి శ్రీరాముడు, జి వి,కదలి గోపీ,యర్రంశెట్టి పద్మారావు, ఏఎంసి డైరెక్టర్ లక్ష్మీనారాయణ, ఇంటి శ్రీరాముడు తదితరులు పాల్గొన్నారు.

## హోరా హోరిగా సాగిన టెన్నిస్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్లు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో 8వ తేదీ నుండి జరుగుతున్న సిహెచ్ బుద్ధ అవతారం రాజు మెమోరియల్ ఆల్ ఇండియా సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ పోటీలు బుధవారం నరసాపురంలోని ఆఫీసర్స్ క్లబ్ ఆవరణలో ఉన్న రెండు కోర్టులలోను, పాలకొల్లు టౌన్ హాల్ కోర్టులోను, కాస్మో కల్చర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కోర్టులోను సింగిల్స్ డబల్ విభాగాలలో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్లులు ముమ్మరంగా జరిగినట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ గొట్టిముక్కల బాలరాజు విలేకర్లకు తెలిపారు. గురువారం సెమీఫైనల్ మ్యాచ్లు జరుగుతాయని, శుక్రవారం 45 55 65 70 విభాగాలలో ఫైనల్ మ్యాచ్లు జరుగుతాయని అనంతరం బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సవరణలో జరుగుతుందని, ఈ కార్యక్రమానికి కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అధ్యక్షుడు గొట్టముక్కల గాంధీ భగవాన్ రాజు అధ్యక్షతన ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద్ రాజు, నరసాపురం టిడిపి ఇన్చార్జ్ పోత్తూరు రామరాజు, పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్ ఇతర ప్రముఖులు పాల్గొంటారన్నారు.

## యాచకురాలు దహన సంస్కారాల నిమిత్తం అయిదు వేలు సహాయం అందించిన మనోజ్



ప్రజా భూమి ప్రతినిధి-ముదినేపల్లి

ముదినేపల్లి గ్రామంలోని కాలువ గట్టు వద్ద భిక్షాటన చేస్తూ ఒంటరిగా నివసిస్తున్న మానికల దుర్గమ్మ (60) అనారోగ్య కారణాల వల్ల తెల్లవారుజామున మరణించారు. యాచకురాలు మరణ వార్త విన్న అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి, తన తండ్రి డాక్టర్ మనోజ్ ద్వారా 5,000/- వేల రూపాయలు నగదును.. మరణించిన దుర్గమ్మ సన్నిహితులకు దహన సంస్కారాల నిమిత్తం అందించారు.

## వీరభద్ర స్వామి ఆవరణలో సత్కారం మరువలేనిది

### వైసిపి కన్వీనర్ విజయ్ రాజు



ప్రజాభూమి ప్రతినిధి-కామవరపుకోట

వీరభద్ర స్వామి ఆలయంలో జరిగిన సత్కారం మరువలేనిదని చింతలపూడి వైఎస్ఆర్సిపి కన్వీనర్ కంభం విజయ రాజు అన్నారు. కామవరపు కోటలోని శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి వారి ఆలయంలో శ్రీ వీరభద్ర అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న భిక్షా కార్యక్రమాలు బుధవారం నాటికి 41వ రోజుకు చేరుకున్నాయి. 41 వ రోజు బిక్షలను కామవరపుకోట మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ, వీరిశెట్టి గూడెం మాజీ సర్పంచ్ బొప్పన వీరశేఖర్, కామవరపు కోటకు చెందిన వానరాశి సాయి గురుస్వాముల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ బిక్షా కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైసిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు కేసరి సరితమ్మ, చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయ రాజులు స్వాములు వద్దన కార్యక్రమంలో పాల్గొన్నారు. మాల ధారణ చేసిన స్వాములకు బిక్షలను ఏర్పాటు చేయటం పూర్వజన్మ సుకృతం అన్నారు. బిక్షా కార్యక్రమాలకు గాను 50 వేల రూపాయల విలువ చేసే కుర్చీలు, బల్లలను అందజేసిన సరితమ్మను, బిక్షలకు ఆర్థిక సహాయం అందజేసిన విజయ రాజును, మూడుసార్లు బిక్షను ఏర్పాటు చేసిన మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణలను అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొండూరు శ్రీధర్, అన్నదాన కమిటీ సభ్యులు కడిపి పాపారావు, బొల్లు వెంకట సత్యనారాయణ, కానూరి సతీష్, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విలువలతో పాటు ఉద్యోగం క్రమశిక్షణ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రోత్సహిస్తాం

### -ప్రిన్సిపల్ వంగా వెంకటేశ్వరరావు

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా




ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఉన్నత విలువలతో కూడిన విద్యతో పాటు ఉద్యోగం, క్రమశిక్షణ, పలు సాంస్కృతిక కార్యక్రమంల్లో విద్యార్థులను ప్రోత్స హిస్తున్నట్లు ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వంగా, వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ నెల 10,11 తేదీలలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలో జరిగిన అథ్లెటిక్స్లో మా విద్యార్థులు హె డి. అమీనా డిస్కస్లో బంగారు పతకాన్ని, జి. నరేంద్ర సిద్ధు 110మీటర్స్ హార్డిల్స్ లో కాంస్య పతకాన్ని సాధించగా, సెట్వెల్ వారు నిర్వహించిన జిల్లా యువజనోత్సవా -ల్లో మా విద్యార్థులు పలు అంశాల్లో పోటీ చేసి కూచిపూడి నృత్యంలో బి. బృంద ప్రథమ బహుమతి, చిత్ర లేఖనంలో సి హేచ్. గాయిత్రి, ద్వితీయ బహుమతి, జానపద నృత్యం గ్రూపులో ఎ. కాంతి శ్రీ గ్రూపు ద్వితీయ బహుమతిని, వాయిద్యంలో ఎ కైలాష్ ప్రోత్సాహక బహుమతిని కైవసం చేసుకోగా, రాష్ట్రస్థాయి లో జరిగే యువజనోత్సవాల్లో పాల్గొనుటకు జానపద నృత్యం గ్రూపు వారు ఎంపికైనారని విజేతలను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా. నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రటరీ నల్లమిల్లి సుగుణారెడ్డి, ఆకడమిక్ డైరెక్టర్ బి వి ఈ ఎల్ నాయుడు అభినందించినట్లు (పిన్సిపాల్) వంగా వెంకటేశ్వరరావు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## యూనివర్సిటీ స్పోర్ట్స్ మీట్లో డిగ్రీ కళాశాల విద్యార్థికి వెండి పతకం



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలో జరిగిన స్పోర్ట్స్ మీట్ లో బుట్టాయగూడెం గవర్నమెంట్ డిగ్రీ కళాశాల విద్యార్థి జి. ఉదయ్ కిరణ్( బిఎ ఫస్ట్ ఇయర్ ) లాంగ్ జంప్, హై జంప్ లలో బుట్టాయిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరఫున పాల్గొని వెండి పతకం సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ డాక్టర్ పియువిఎన్. మనేంద్ర రావు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇవ్వడంతోపాటు శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. యూనివర్సిటీ స్థాయిలో కళాశాల పేరు నిలబెట్టిన విద్యార్థి ఉదయ్ కిరణ్ ని ప్రిన్సిపాల్ మహేం ద్రరావు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ప్రశంసించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ మర్రి వెంకటేశ్వరరావు, అధ్యాపకులు వై.సునీత, ఇన్చార్జ్ పిడి వి. శ్రీని వాస్, కె.. శ్రీను, డాక్టర్ కె. శాంతిబాబు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ నిరసన ర్యాలీ




ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

వైఎ స్సార్ పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ బుధవారం పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు నియోజకవర్గం వైస్సార్సీపీ ఆధ్వర్యంలో, పాలకొల్లు నియోజకవర్గంలో బారి నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాలకొల్లు తహసీల్దార్ కి మెమోరాండం అందించినారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ నాయకులు, గున్నం నాగబాబు , చెల్లం ఆనంద ప్రకాష్ , యడ్ల తాతాజీ , చిలువూరి కుమార దాతత్రేయ వర్మ , పట్టణ మండల అధ్యక్షులు, కోరాడ శ్రీనివాస్, ఉచ్చుల స్టాలిన్ , పెనుమస యేసు రాజు , కొర్రపాటి వీరాస్వామి ,ఎంపీపీ ఇనుకొండ ధనలక్ష్మి రవికుమార్, ఖండవల్లి వాసు, పెదపాటి పెద్దిరాజు,కర్రా జయ సరిత , మద్దా చంద్ర కళ ,జోగాడ ఉమామహేశ్వరరావు,వివిధ అనుభంద విభాగాల అధ్యక్షులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, రాష్ట్ర జిల్లా, మండల, గ్రామ, వార్డు నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్రంపాడు ఆదిత్య విద్యాసంస్థల విద్యార్థులకు వరించిన పలు పథకాలు

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యతోపాటు ఆటపాటల్లో కూడా రాణించే విధంగా ప్రోత్సహించాలని ఏలూరు ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వంగా వెంకటేశ్వరరావు అన్నారు. ఈనెల 10 ,11వ తేదీ ఆదికవి నన్నయ యూనివర్సిటీ ప్రజలు జరిగిన పోటీలలో కళాశాల విద్యార్థులు ఎండి అమీనా బంగారు పతకాన్ని, జి సురేంద్ర సిద్ధు కాన్సపతకాన్ని సాధించినట్లు ప్రిన్సిపల్ వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ వంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సెట్వెల్ వారు నిర్వహించిన జిల్లా యువజన ఉత్సవాల్లో కళాశాల విద్యార్థులు పలు ఆటలు పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. కూచిపూడి నృత్యంలో బి బృందా కి ప్రథమ బహుమతి, చిత్రలేఖనంలో సిహెచ్ గాయత్రి ద్వితీయ బహుమతి, జానపద నృత్య గ్రూపులో ఏ కాంతి శ్రీ గ్రూప్ లో ద్వితీయ బహుమతిని, వాయిద్యంలో కైలాష్ ప్రోత్సాహక బహుమతిని అందుకున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర స్థాయిలో జరిగే యువజన ఉత్సవాల్లో పాల్గొనుటకు జానపద గ్రూపు సభ్యులు ఎంపికైనట్లు తెలిపారు. కళాశాలలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లిమిల్లి శేషారెడ్డి, సుగుణ రెడ్డి ,అకాడమిక్ డైరెక్టర్ బి వి ఈ ఎల్ నాయుడు అభినందనలు తెలిపినట్లు కళాశాల ప్రిన్సిపల్ వివరించారు.



# వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహించే వైద్యులు, సిబ్బందిని సస్పెండ్ చేస్తా

- వైద్యుల పనితీరు మెరుగుపరచుకోకపోతే చర్యలు తప్పవు
- వైద్య సేవల్లో అలసత్వం వద్దు, ప్రసూతి, లేబర్ వార్డులలో సిసి కెమెరాలతో పటిష్ట నిఘా
- నూజివీడు ఏరియాను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా**

నిరుపేదల వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహించే వైద్యులు, వైద్య సిబ్బందిని సస్పెండ్ చేస్తానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. స్థానిక ఏరియా ఆసుపత్రిని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, ప్రతీ వార్డు, ప్రతీ వైద్య విభాగం ను పరిశీలించి, రోగులను ఆసుపత్రిలో సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లో ఓ. పి . విభాగంలో రోగులకు సక్రమంగా వైద్య సేవలందించక పోవడం, ఆసుపత్రిలో అపారిశుద్ధ్యం, సిసి కెమెరాలు సక్రమంగా పనిచేయకపోవడం, రోగుల రద్దీని నియంత్రించకపోవడం, ఎన్టీఆర్ వైద్య సేవ సిబ్బంది నిర్లక్ష్యం వంటి వాటిని పరిశీలించి ఆసుపత్రిలో సేవలు పర్యవేక్షించే వైద్యాధికారులపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్న ప్రభుత్వ ఆశయాల మేరకు వైద్య సిబ్బంది పనిచేయాలని, సుదూర ప్రాంతాల నుండి వచ్చే రోగులకు స్వాంతన చేకూరే విధంగా వైద్యులు చికిత్స అందించాలని, రోగులు ఎక్కువ సమయం వేచిఉండకుండా త్వరితగతిన చికిత్స అందించాలన్నారు. రోగులపట్ల సేవలోపం, విధుల పట్ల నిర్లప్తత ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. తాను ప్రభుత్వ ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తానని, ఎక్కడైనా వైద్య సిబ్బంది సేవాలోపం గుర్తిస్తే వెంటనే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటానన్నారు. ప్రసూతి, లేబర్ వార్డులలో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రిలో గడువు తీరిన మందులను, బయో మెడికల్ వెస్ట్ ను నిర్దేశించిన ప్రమాణాలతో నిర్మూలించాలన్నారు. ఆసుపత్రిలోని, పరిసరాలలో పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రత లేకపోవడం, ఓ. పి . నమోదు, ఎక్స్ రే, స్కానింగ్ విభాగాల వద్ద సరైన నియంత్రణ లేకపోవడం, వార్డులలో పరిశుభ్రత లేకపోవడం, వాహనాల పార్కింగ్ సక్రమంగా నిర్వహించకపోవడం, తదితర అంశాలపై ఆసుపత్రి నిర్వహణలో సరైన పర్యవేక్షణ లేకపోవడం, విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆసుపత్రి ఆర్. ఎం . ఓ ల నుండి వివరణలు తీసుకోవాలని కలెక్టర్ డిసిహెచ్ ఎస్ ని ఆదేశించారు.

**స్టోర్స్ లో వైద్య పరికరాలు, బెడ్స్ నిరుపయోగంగా ఉంచడంపై డిసిహెచ్ఎస్ పై కలెక్టర్ ఆగ్రహం**

రోగులకు అత్యున్నత వైద్య సేవలందించాలని ఆధునిక వైద్య పరికరాలు, ఆధునిక బెడ్స్ ను ఆసుపత్రికి ప్రభుత్వం సమకూరుస్తే వాటిని వినియోగించకుండా స్టోర్స్ లో నిరుపయోగంగా ఉంచడంపై కలెక్టర్ వెట్రిసెల్వి డిసిహెచ్ ఎస్ డా. పాల్ సతీష్, ఆసుపత్రి సూపరింటెండెంట్ పద్మజ లపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నూజివీడు ఏరియా ఆసుపత్రిని మళ్ళీ తనిఖీ చేస్తానని అప్పటికీ వైద్య సిబ్బంది తమ పనితీరును మెరుగుపరచుకోకపోతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టర్ వెంట నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిసిహెచ్ ఎస్ డా పాల్ సతీష్, ఆసుపత్రి ఆర్.ఎం. ఓ శ్రీనివాస్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబెర్ కామేష్, తహసీల్దారు, ప్రభృతులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామ్ బ్రాంచ్ ఆఫీసర్



**ప్రజా భూమి ప్రతినిధి–కుక్కునూరు**

కుక్కునూరు మండల కేంద్రంలో 2026 సంవత్సరం లో జరగబోయే కామన్ పరీక్షలకు పరీక్షా కేంద్రాలను ముందస్తుగా పరిశీలించిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్ బ్రాంచ్ ఏలూరు అధికారి ఆశ పరిశీలించారు ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షలకు ముందస్తుగా ఏర్పాట్లు పరిశీలించేందుకు స్థానిక కేజీబీవీ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో రెండు సెంటర్లను చూశారు విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని కామన్ పరీక్షలకు సిద్ధపడే విద్యార్థులకు మంచి విద్యా ప్రమాణాలు పెంపొందించాలని విద్యలో వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు అలాగే ప్రతి విద్యార్థికి అపార్ ఐడి క్రియేషన్ 100% పూర్తి చేయాలని తెలియజేశారు నోరు శాతం రాబోయే ఎస్ఎస్సి పదవ తరగతి పరీక్షలు యందు ఉత్తీర్ణత సాధించాలని విజయకేతనం మెటీరియల్ ద్వారా వెనకబడిన విద్యార్థుల ప్రత్యేక తరగతులు ద్వారా అందరు ఉత్తీర్ణత సాధించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం డిప్యూటీ డిఈఓ రామన్న దొర మండల విద్యాశాఖ అధికారులు కృష్ణ ప్రసాద్ గిరి భగవాన్ దాస్ జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం శ్రీనివాస్ కేజీబీవీ ఎస్ ఓ సుశీల పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరిస్తాం తహసీల్దార్



**ప్రజా భూమి ప్రతినిధి –కైకలూరు**

రైతులసమస్యలు పరిష్కరిస్తామని కైకలూరు తహసిల్దార్ ఆర్. రామకృష్ణ తెలిపారు మంగళవారం కైకలూరు మండలం, రాచపట్నం గ్రామ రెవిన్యూ పరిధిలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ పరిధిలోఎల్పీఎంలను విడదీయుటకు రైతుల నుంచి దరఖాస్తులు చేసుకోవాలని వాటిని పరిష్కరించటం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశమునకు డిప్యూటీ తాసిల్దార్ పి వనజాక్షి. ఆర్ ఐ వెంకటేశ్వరరావు, మండల సర్వేయర్, ఏదా రమేష్.. వీఆర్ఎ రమేష్ వీఆర్వో కృష్ణయ్య రైతులు తదితరులూ పాల్గొన్నరు.

### ద్వారక తిరుమల గుండుగోలను ప్రాంతాల్లో జరిగే
## రోడ్డు ప్రమాదాల ప్రదేశాలు గుర్తించిన అధికారులు

**ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా**



ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఏలూరు డిఎస్పి డి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు, గుండు గొలను నుండి ద్వారకా తిరుమల (లక్ష్మీనగర్) వరకు ఉన్న రహదారిపై తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అన్ని శాఖల అధికారులతో కూడిన సంయుక్త తనిఖీ బృందం పరిశీలన నిర్వహించినారు. భీమడోలు సీఐ యు. జె. విల్సన్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలో పాల్గొన్న అధికారులు ద్వారక తిరుమల ఎస్ఐ సుధీర్ బాబు. చేబ్రోలు ఎస్ఐ సూర్య భగవాన్, ద్వార కా విటల్ (మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్) మీరావాలి (ఆర్,బీ వర్క్ ఇన్స్పెక్టర్) డీటీఆర్బీ సిబ్బంది.

**ప్రమాదకర ప్రాంతాలు, నేషనల్ హైవేకు సిఫార్సులు**

ఈ బృందం రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే కింది ప్రాంతాలను గుర్తించి, అక్కడ తీసుకోవలసిన ముందస్తు చర్యలను గురించి గుర్తించిన ప్రాంతాలు గుండు గొలను, సీతంపేట అడ్డరోడ్డు, పోలసాన పల్లి, ఎం. నాగులపల్లి, గున్నంపల్లి, బుట్టాయి గూడెం, కప్పల గుంట మరియు లక్ష్మీనగర్ క్రాసింగ్‌లు గుర్తించారు. ఈ ప్రాంతాలలో ప్రమాదాలు తగ్గించడానికి తక్షణమే కింది ఏర్పాట్లు చేయవలసిందిగా నేషనల్ హైవే ( ఎన్ హెచ్) అధికారులకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. లైటింగ్ మరియు సైన్ బోర్డు లు ప్రమాద సూచనలు తెలిపే సైన్ బోర్డు లు మరియు రాత్రిపూట స్పష్టంగా కనిపించే కాషనరీ సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం ప్రమాదాలు తగ్గుతాయని ఈ సందర్భంగా అన్నారు. అంతేకాకుండా థర్మోప్లాస్టిక్ మార్కింగ్స్ రోడ్డుపై థర్మోప్లాస్టిక్ మార్కింగ్స్ వేయడం.

రంబుల్ స్ట్రిప్స్ వేగ నియంత్రణ కోసం రంబుల్ స్ట్రిప్స్‌ను ఏర్పాటు చేయటం జరుగుతుందని వివరించారు. క్యాట్ ఐస్ రహదారిపై స్పష్టత కోసం క్యాట్ ఐస్‌ను అమర్చడం. స్పీడ్ లిమిట్ బోర్డ్స్ వేగ పరిమితులను సూచించే బోర్డులను ఏర్పాటు చేయడం. ఈ సంయుక్త బృందం పూర్తి నివేదికను త్వరలో ఏలూరు జిల్లా ఎస్పీకి సమర్పించబోతున్నట్లు తెలిపారు.

## సామూహిక గృహప్రవేశాల్లో భాగంగా దేవరపల్లిలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇల్లు ఏర్పాటు చేయడమే లక్ష్యం.**



**ప్రజా భూమిప్రతినిధి– కొత్తపేట**

రావులపాలెం – పేద ప్రజలకు నిలువనీడనిచ్చే ఆవాసాలను కల్పించడానికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఇందుకోసమే ప్రధాని మోదీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఒకేసారి 3లక్షల గృహప్రవేశాల మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే రావులపాలెం మండలం దేవరపల్లిలో బుధవారం లబ్ధిదారులు కేతా లక్ష్మీ దుర్గ గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన ఆర్డీవో పి శ్రీకర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి దుస్తులు, స్వీట్లు అందజేసి గృహాలను ప్రారంభించారు. ఇళ్లు లేని అర్హులైన ప్రతీ ఒక్కరికీ గృహనిర్మాణం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు.

## గోదావరి జలాలను పంపింగ్ చేసే150హేచ్ పి మోటర్,డి ఈ, సిబ్బంది నిర్మించిన రూమ్ లను ప్రారంభించిన నగర కమిషనర్ ఎ భాను ప్రతాప్,నగర కో ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు

**ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా**



ఏలూరు నగర ప్రజలకు గోదావరి జలాలను పంపింగ్ చేసే 150 హెచ్ పి మోటర్ మరియు పంపులు చెరువులో నూతనంగా నిర్మించిన ఎలక్ట్రికల్ డి.ఈ మరియు స్టాఫ్ రూమ్ నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎం ఆర్ పెదబాబు,కమిషనర్ ఏ.భాను ప్రతాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఎం ఆర్ పెదబాబు మాట్లాడుతూ గడచిన వేసవి కాలంలో గోదావరి జలాలను పంపింగ్ చేసే 150 హెచ్పి మోటర్లు రెండు పాడై పోవడంతో అద్దె మోటర్లు ఉపయోగించడం జరిగిందన్నారు. దానికి తోడు గోదావరి జలాలు సరిగా రాకపోవడంతో నగర ప్రజలకు మంచినీళ్లు అందించడం కోసం చాలా ఇబ్బందులు పడ్డామన్నారు. శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఆదేశాలతో నూతనంగా 150 హెచ్పి మోటర్లు కొనుగోలుచేసి గతంలో ఒకటి ఒకటి ప్రారంభించామన్నారు. దీంతో పూర్తి స్థాయిలో మోటర్లు పనిచేస్తున్నాయని ఎస్ ఎ ఆర్ పెదబాబు తెలిపారు.

అంతేకా కుండా 20 హెచ్పి మోటర్లు 10 స్టాండ్ బైగా ఏర్పాటు చేశామన్నారు. గత వేసవి కాలంలో గోదావరి జలాల సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు ఏర్పడిన లీకేజ్ అప్పుడు తాత్కాలికంగా అదు పు చేశామని. త్వరలో పూర్తిస్థాయిలో లీకేజీ అరికట్టే పనులు ప్రారంభిస్తున్నామని కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు కమిషనర్ ఏ భాను ప్రతాప్ అన్నారు. వీరి వెంట మున్సిపల్ ఎం.ఈ సురేంద్రబాబు, ఎలక్ట్రికల్ డి ఈ నారాయణరావు, ఏఈలు పవన్,సాయి కార్పొరేటర్లు జిన్నూరు కనక నరసింహారావు, సబ్బన శ్రీనివాసరావు, దేవర కొండ శ్రీనివాసరావు,పాము శామ్యూల్ తదితరులు ఉన్నారు .

## ప్రజలకు మరింత సేరు అవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**మెడికల్ కాలశాల పైన అసత్య ప్రసారాలు మానుకోండి**

**పోలవరం శాసనసభ్యులు– బాలరాజు**



**ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి**

ప్రభుత్వ ఆసుపత్రులను మెడికల్ కాలేజీలుగా అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. ఆసుపత్రులను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడానికి ప్రైవేట్ సంస్థలకు లీజు విధానంలో ఇవ్వడం ద్వారా సేవల నాణ్యత పెరగడంతో పాటు పేదలకు మరింత చేరువ అవుతుందని చెప్పారు. ఇలాంటి ప్రజాహిత చర్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం నిరాధార ఆరోపణలు చేస్తూ ర్యాలీలు, ధర్నాలు నిర్వహించడం దురదృష్టకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ఈ ప్రయత్నాలను ప్రజలు గుర్తించాలని, అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రమేష్ రాజు సంతాప స్మరణ సభలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి




**ప్రజా భూమి ప్రతినిధి–కొత్తపేట**

కొత్తపేట – కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు మంగళవారం ఉదయం స్వర్గస్తులైన విషయం తెలిసినదే. అయితే ఈరోజు కొత్తపేటలో మాజీ అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు ఇంటి వద్ద రమేష్ రాజు సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి హాజరయ్యారు. ముఖ్య నాయకులతో కలిసి రమేష్ రాజు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రమేష్ రాజు మరణం నాకు మా కుటుంబానికి అలాగే మన పార్టీ కూడా తీరని లోటనీ అలాగే వాడపల్లి దేవస్థానం యొక్క బాధ్యతలు రెండుసార్లు అప్పగించినా ఒక్క మచ్చ కూడా లేకుండా పనిచేసి నాకు అలాగే పార్టీకి మంచి పేరు తీసుకొచ్చిన వ్యక్తి రమేష్ రాజు. ఈరోజు జరుగుతున్నటువంటి వాడపల్లిలో అన్నదాన మండపం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో రమేష్ రాజు చైర్మన్గా ఉండగా శంకుస్థాపన చేసింది అన్నారు. అనంతరం రమేష్ రాజు అకాల మరణానికి 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, మండల బూత్ మేనేజర్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల సొంత ఇంటి కల నెరవేరుస్తాం..

- ఎంపీ పుట్టా మహేష్ కుమార్
- రాష్ట్రంలో సొంత ఇల్లు లేని కుటుంబం ఉండకూడదనేని కూటమి ప్రభుత్వ లక్ష్యం.
- ఏలూరు పార్లమెంట్ పరిధిలో బుధవారం గృహ ప్రవేశాలు చేసిన అందరికీ శుభాకాంక్షలు.
- వచ్చే మార్చి నాటికి మరిన్ని గృహాలు పేదలకు అందిస్తాం.



**ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా**

బుధవారంనాడు రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారి చేతుల మీదుగా 3,00,192 పేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరటం ఎంతో సంతోషం కలిగించిందన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఇందులో భాగంగా ఏలూరు పార్లమెంట్ పరిధిలో సొంత ఇళ్లలోకి గృహ ప్రవేశాలు చేసుకున్న 14,349 మంది పేద కుటుంబాలకు మీడియా ద్వారా ఎంపీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. 2029 నాటికి రాష్ట్రంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2024 జూన్ నుండి ఇప్పటి వరకు 17 నెలల స్వల్పకాలంలోనే 3,00,192 ఇళ్లను నిర్మించి ఇవ్వటం ఒక రికార్డుగా చెప్పవచ్చునన్నారు. ఒక ఇల్లు అంటే కేవలం నాలుగు గోడల కట్టడం మాత్రమే కాదని, ఒక కుటుంబ భవిష్యత్తుకు భద్రత అన్నారు ఏలూరు ఎంపీ.. ప్రతి ఒక్కరికీ తిండి, గూడు, దుస్తులు అనే నినాదంతో పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ. పేదలకు తొలిసారి పక్కా ఇళ్లు నిర్మించిన వ్యక్తి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మన అన్న నందమూరి తారక రామారావు అనీ, ఆయన అడుగుజాడల్లోనే చంద్రబాబు, నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ నడుస్తోందన్నారు. అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు ఐదు రూపాయలకే భోజనం పెడుతున్నామని , అదేవిధంగా ప్రతి ఒక్కరికీ సొంత ఇల్లు ఏర్పాటు చేయాలనే ధ్యేయంతో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున పేదలకు గృహ నిర్మాణం జరుగుతోందని, వచ్చే ఉగాది నాటికి రాష్ట్రంలో మరో ఆరు లక్షల ఇళ్లు పేదలకు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తోందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

సొంతంగా ఇళ్లు నిర్మించుకునే పేదల కోసం గత ప్రభుత్వ హయాంలో, పట్టణ ప్రాంతాల్లో ఒక సెంటు గ్రామీణ ప్రాంతాలలో ఒకటిన్నర సెంటు స్థలం మాత్రమే ఇచ్చారనీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం ఇస్తోందన్నారు. అంతేకాకుండా పేదలకు ఇళ్లు కట్టుకోవడానికి 20 టన్నుల వరకు ఉచితంగా ఇసుక సరఫరా చేస్తుందని, బీసీ, ఎస్సీలకు 50,000, ఎస్టీలకు 75000, పివిటిజి లకు ఒక లక్ష రూపాయలు అదనపు ఆర్థిక సాయం అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అర్హులైన పేదలు ఎంత మంది ఉంటే అంత మందికీ సొంత ఇల్లు నిర్మించి ఇచ్చేందుకు తాను బాధ్యత తీసుకుంటానని ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు.

## ఆత్రేయపురం లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం




**ప్రజా భూమిప్రతినిధి– కొత్తపేట**

ఆత్రేయపురం గ్రామంలో కిమ్స్ హాస్పిటల్స్, మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్, అడాప్ట్ ఎ విలేజ్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించిరు. ఈ కార్యక్రమంలో కిమ్స్ అధినేత చైతన్య రాజు, యువ నాయకులు బండారు సంజీవ్, వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ముదునూరి రామభద్రాజు, గాదిరాజు ప్రసాదరాజు, వీరితో పాటు సంస్థల ప్రతినిధులు, డాక్టర్స్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డేల్ గేట్స్ తో చర్చించడానికి సలహాలు అందివ్వండి

**ప్రజా భూమి ప్రతినిధి–యు.కొత్తపల్లి**



పెట్టుబడులు ఆకర్షించేందుకు దేశ విదేశాల నుండి విశాఖపట్నం వస్తున్న డెల్గేట్స్ తో చర్చించడానికి సలహాలు సూచనలు అందివ్వాలని తూర్పుగోదావరి డెల్టా చైర్మన్ మొరాలశెట్టి సునీల్ కుమార్ బుధవారం కోరారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గం లో పెట్టుబడులు ఆకర్షించేందుకు విశాఖపట్నంలో ఈనెల 14,15 తేదీలలో జరగనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొనేందుకు ఆహ్వానమందుకున్న మురాల శెట్టి సునీల్ కుమార్ నియోజకవర్గంలో ఉన్న హైవే వెసులుబాటు, ఎస్ ఈ జెడ్ భూముల లభ్యత, సింగిల్ విండో అనుమతులు, సముద్ర తీరపు పర్యాటక రంగ అభివృద్ధి, ఎగుమతులకు అనువైన పోర్టు, ప్రసిద్ధిగాంచిన చేనేత వస్త్రాలు, సీ ఫుడ్, ప్రసక్తిగాంచిన దేవాలయాలు, ప్రధాన రైల్వే మార్గం నైపుణ్యం గల మాన్ పవర్, నీటి వనరులు, నియోజకవర్గంలో స్నేహపూర్విత వాతావరణం వంటి అంశాలపై చర్చించి వివిధ రంగాలకు సంబంధించి ఆహ్వానించేందుకు డెల్గేట్స్ తో చర్చించడానికి 9515366262 నెంబర్కు మెసేజ్ రూపంలో సలహాలు సూచనలు తెలపాలని ఆయన కోరారు.

ప్రజాభూమి



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే సాకే శైలజానాథ్

ప్రజాభూమి, పుట్లూరు

కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలి అనే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైయస్సార్ పార్టీ సింగనమల నియోజకవర్గం లో బుధవారం దర్గా నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ అనంతరం తాసిల్దార్ గారికి మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఉపసంహరించుకోవాలని మాజీ మంత్రి, డాక్టర్ సాకే శైలజనాథ్ వినతి పత్రం ఇవ్వడం జరిగి నది. ఈ సందర్భంగా సాకే శైలజనాథ్ మాట్లా డుతూ గత ప్రభుత్వం వైఎస్ఆర్సిపి ఎంతో ప్రతిష్టా త్మకంగా మెడికల్ కాలేజీలను ప్రారం భించడం జరిగిందని అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే మెడికల్ కాలే జీలను ప్రైవేటుపరం చేయాలనుకోవడం చాలా బాధాకరమని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన తెలిపారు . ఈ ర్యాలీకి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, జిల్లా



కార్యవర్గ సభ్యులు డి,పెద్దయ్య పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్ విభజన సందర్భంగా స్పెషల్ స్టేటస్ కింద మెడికల్ కాలేజీల నిర్మాణానికి 84 వేల40 కోట్ల రూపాయలు మొత్తం నిర్మాణం ఖర్చు గాను స్పెషల్ స్టేటస్ కింద కేంద్ర ప్రభుత్వం 60 శాతం,నిధులు ఇస్తున్నదని మిగుతానిధులు రాష్ట్ర ప్రభుత్వం 40%, భరాయించాల్సి వస్తుందని గత వైఎస్ఆర్ ప్రభుత్వం 1550 కోట్ల రూపాయలు నిధులు ఖర్చు చేసి మెడికల్ కాలేజీలో పనులు చేయడం జరిగాయి. 3000 కోట్లు ఖర్చు చేస్తే మెడికల్ కాలేజీలు పూర్తి అవుతాయి. ఈ మెడికల్ కాలేజీలు కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం 33 సంవత్సరాలు చేయాలని తీసుకున్న నిర్ణయం చాలా దారుణం అన్నారు. ఎందుకంటే సామాన్య మధ్యతరగతి పిల్లలు ప్రైవేట్ యజమాన్యం చెప్పే ఫీజులు కట్టలేక మెడికల్ చదువు కు దూరమవుతారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని మెడికల్ కాలేజీలు యధావిధిగా ప్రభుత్వం ద్వారానే మిగులు పనులు పూర్తి చేసి ప్రభుత్వం ద్వారానే మెడికల్ కాలేజీలు నడపాలని చెప్పి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం కూటమి ప్రభుత్వానికి మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ చేపట్టిన ర్యాలీలో భారత కమ్యూనిస్టు సిపిఐ పార్టీ మద్దతు తెలుపుతూ ర్యాలీలో పాల్గొనడం జరిగినది.





## తొండూరు జెడ్ పి హైస్కూల్ అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సమిష్టి సహకారం ..స్ఫూర్తిదాయక క్షణాలు!

ప్రజాభూమి తొండూరు :

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. తమ పాఠశాల పట్ల గల అభిమానం, కృతజ్ఞతలతో ముందుకు వచ్చిన వారు మానవతా విలువలకు నిదర్శనమయ్యారు.ఇటీవల నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా, 1994–1995 బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.50,000 చెక్కును, అలాగే 2003–2004 బ్యాచ్ విద్యార్థులు రూ.25,000 చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె.వి. సుబ్బారెడ్డి గారికి అందజేశారు.ఈ సందర్భంగా 1994–1995 బ్యాచ్‌కు చెందిన సుదర్శన్ రెడ్డి, ప్రస్తుతం సర్కిల్ ఇన్స్పెక్టర్ (సిఐ)గా విధులు నిర్వర్తిస్తున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా సన్మానించారు. విద్యార్థుల కృషి, నిబద్ధతకు ప్రతీకగా నిలిచిన సుదర్శన్ రెడ్డి పాఠశాల గర్వకారణమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, "ఈ పాఠశాలే నా జీవితానికి పునాది వేసింది. నా ఎదుగుదలకు గురువుల మార్గదర్శకతే కారణం" అని భావోద్వేగంగా తెలిపారు.పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాల అభివృద్ధి దిశగా ఒక సానుకూల వాతావరణం నెలకొన్నది. పాఠశాల అభివృద్ధి పట్ల చూపిన చిత్తశుద్ధి, సమిష్టి బాధ్యతా భావం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం.ఉపాధ్యాయ వర్గం పూర్వ విద్యార్థులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, సుదర్శన్ రెడ్డిని స్ఫూర్తిదాయక వ్యక్తిగా అభినందించింది.

## శ్రీ రంగనాథ ఆలయం అభివృద్ధికి సహకరించండి

### మొక్కలు నాటిన ఎండోమెంట్ అధికారి

ప్రజాభూమి,పులివెందుల రూరల్


పులివెందులలోని పురాతన శ్రీ రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహ క రించాలని ఆలయ ఈవో కొట్టే వెంకటరమణ పిలుపు నిచ్చా రు.పులివెందుల పట్టణం లోని పురాతన శ్రీ రంగనాథస్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం పులివెందుల ఆలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కొట్టే వెంకటరమణ మొక్కలు నాటారు. శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ రంగనాయకులు, ఆలయ సిబ్బంది ఆలమూరు రమేష్ పురుషోత్తములతో కలిసి ఆయన ఆల య ప్రాంగణంలో మొక్కలు నాటె కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందు ల శ్రీ రంగనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో ఆలయం ప్రాంగణంలోని పెద్ద ఎత్తున ఉన్నటువంటి మట్టిదిబ్బలను తొలగించడం జరిగిందన్నారు. అలాగే పిచ్చి మొక్కలను తొలగించడం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఆలయ ప్రాంగణంలో భూమి చదును కార్యక్రమాలు చేపట్టి పరిసరాలను పరిశు భ్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకున్నా మన్నారు. అలాగే పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు ,పులివెందుల మున్సిపల్ వైకాపా చైర్మన్ వైయస్ మనోహర రెడ్డి తదితరుల సహకారంతో శుభ్రత చర్యలు చేపట్టడం జరిగింద న్నారు. ఆలయ అభివృద్ధికి భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన వెల్లడించారు. ఆలయ అభివృద్ధికి పులివెందుల పట్టణానికి చెందిన శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయ కులు రాయల్, డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ చైర్మన్ రామిశెట్టి శివశంకర్ ,శ్రీ చైతన్య జూనియర్, డిగ్రీ కళాశాలల కరస్పాండెంట్ నారాయణరెడ్డి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి తగిన విధంగా కృషి చేయడం జరిగిందని చెప్పారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింద న్నారు. దాతలు మరింత మంది సహకరిస్తే ఆలయ అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.



## పట్టపగలే చోరీ .. తాళం పగలగొట్టి బంగారం ఆభరణాలు చోరీ

ప్రజాభూమి ఒంటిమిట్ట:

సిద్ధవటం మండల కేంద్రం పట్టపగలే చోరీ జరిగిన ఘటన స్థానికులను ఉలిక్కిపడేలా చేసింది. నలంద నగ రలో నివసిస్తున్న చాటగుంట రవి బాబు గృహంలో గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి బంగారు ఆభరణాలు అపహరించారు.బాధితుడు రవిబాబు తెలిపిన వివరాల ప్రకారం ..ఆయన భార్య సుకన్య అట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య కార్యక ర్తగా పనిచేస్తున్నారు. మంగళవారం ఉదయం ఉద్యోగ నిమిత్తం బయలుదేరగా, రవిబాబు తన ఫోటో స్టూడి యోకు వెళ్లేందుకు ఉదయం 9:15 గంటలకు ఇంటికి తాళం వేసి వెళ్లారు తరువాత మధ్యాహ్నం 12:40 గంటలకు కుమార్తె మానసను (9వ తరగతి విద్యార్థిని) భోజనార్థం ఇంటికి తీసుకువచ్చే సరికి, ఇంటి రెండవ తలుపు తాళం పగలగొట్టబడి, బీరువా తెరిచి ఉందని గుర్తించారు. బీరువాలో ఉంచిన 60 గ్రాముల విలువైన బంగారు ఆభరణాలు — తెల్ల రాళ్ల హారం, లక్ష్మీకాసుల దండ, డాలర్ చైన్‌లు, మాటీలు, ఉంగరాలు, కమ్మలు మొదలైనవి — దొంగలు అపహరించినట్లు తెలిపారు ఈ ఘటనపై రవిబాబు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు విచారణ ప్రారంభించిన మండల ఎస్సై మహ్మద్ రఫీ మాట్లాడుతూ, "బాధితుడి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశాం. దాదాపు 60 గ్రాముల బంగారం చోరీ జరిగినట్లు నిర్ధారించాం. దొంగలను గుర్తించి పట్టుకునే దిశగా దర్యాప్తు కొనసాగుతోంది" అని తెలిపారు ఇక, గత ఏడాది నుంచి సిద్ధవటం పరిసర గ్రామాలు — మాధవరం, పార్వతీపురం, ఎస్కే ఆర్ నగర్ తదితర ప్రాంతాల్లో రాత్రి వేళల్లో పలు గృహ చోరీలు జరిగిన నేపథ్యంలో, ఈసారి పట్టపగలే జరిగిన చోరీ స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రజలు తమ ఇళ్ల భద్రతపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.



## విద్యార్థులు సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలి

### -పూలకుంటలో ముగిసిన ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్యార్థులు సమాజం పట్ల అవగాహన పెంచుకుని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎస్ కళాశాల ప్రిన్సిపాళ్లు నాగేంద్ర కుమార్, జె.ఎస్.వి.ఎస్.ప్రసాద్ పేర్కొన్నారు. గత వారం రోజులుగా రూరల్ మండల పరిధిలోని పూలకుంటలో ఎస్ డి జి ఎస్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ కే. మంజునాథ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవ మూర్తి పాల్గొని మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాల్లో పాల్గొనడం వల్ల విద్యా ర్థులకు సమాజం పైన అవగాహన, నాయకత్వ లక్షణాలు, గ్రామీణ ప్రాంత ప్రజల జీవన విధానం, ఆర్థిక స్థితిగతులు అవగతమవుతాయన్నారు. అలాగే ఏడు రోజుల పాటు శిబిరంలో పాల్గొనడం వల్ల సోదర భావం, ఆప్యాయత, మంచి ప్రవర్తన, వినయ, విధేయత, క్రమశిక్షణను విద్యార్థులు అలవర్చుకుంటారని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నా విద్యార్థులు తమ ఎదుగుదలకు ఉపయోగించుకోలేక పోతున్నారని, ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తూ ఉత్తమ విద్యావంతులుగా ఎదిగి సమాధాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. సమయాన్ని వృధా చేయకుండా విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భావిభారత పౌరులుగా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజన్న, ఎన్సిసి లెఫ్ట్ నెంట్ ఫణీంద్ర, ఫిజికల్ డైరెక్టర్ హేమంత్ కుమార్, అధ్యాపకులు రాము తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరూ డ్రిప్ పరికరాలను సక్రమంగా వినియోగించాలి: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి



రైతులందరూ డ్రిప్ పరికరాలను సక్రమంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం గుత్తి మండలంలోని కరిడికొండ, ఊబిచెర్ల గ్రామాల్లోని చీనీ, బంతి పూల, దానిమ్మ తోటలను సందర్శించి, రైతులతో ముచ్చటించి, ఆయా ఉద్యాన పంటలలోని సాధక బాధలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులందరూ డ్రిప్ పరికరాలను సక్రమంగా వినియోగించాలని రైతులు డ్రిప్ ద్వారా నీటిలో కరిగే ఎరువులను వినియోగించేలా శిక్షణ ఇవ్వాలని ఏపిఎంఐపి పిడిని ఆదేశించారు. చీని పంటలో కొత్త రకాలను ప్రోత్సహించే కార్యక్రమాలు చేయాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, తహసీల్దార్ పుణ్యవతి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గుత్తి కోటలోని బ్రిటిష్ సమాధులను, దత్త మండలాల కలెక్టర్ మన్రో సమాధిని జిల్లా కలెక్టర్ సందర్శించారు. గుత్తి కోటకు రోడ్డు మార్గాన్ని మ్యాప్ ద్వారా పరిశీలించి తక్కువ ఖర్చుతో పురాతన కట్టడాలకు ఇబ్బంది కలగకుండా రోడ్డు వేసేలా ప్రణాళికను రూపొందించాలని పురావస్తు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆదినారాయణ రెడ్డి హద్దు మీరి ప్రవర్తిస్తే అదే రీతిలోనే బుద్ధి చెప్తాం

తమ అనుచర వర్గానికి జేబులు నింపడమే లక్ష్యంగా



కూటమి ప్రభుత్వ పాలన
ఆదినారాయణ రెడ్డి చౌకబారు మాటలు మానుకోవాలి
వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తమ అనుచర వర్గానికి జేబులు నింపడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని, ఆదినారాయణ రెడ్డి తన చవకబారు మాటలతో గడచిన 15 సంవత్సరాలు గా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి మంచి వాతావరణాన్ని భ్రష్టు ప్రశ్నిస్తున్నారని రాష్ట్ర వైకాపా ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందులలో బుధవారం వైకాపా నాయకుల ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా చేపట్టినటువంటి నిరసన ర్యాలీలో పాల్గొని కూటమి ప్రభుత్వ తీరుపై మండి పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదినారాయణ రెడ్డి హద్దుమీరి ప్రవర్తిస్తే అదే రీతిలోనే బుద్ధి చెప్తామని సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రజా సంక్షేమాన్ని ఆశించి మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి 8500 కోట్ల వ్యయంతో మెడికల్ కాలేజీల నిర్మాణానికి అడుగులు వేసి ఐదు వేల కోట్ల రూపాయలను చెల్లించడం జరిగిం దని కేవలం 3500 కోట్ల భారాన్ని భరించేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు రావడంలేదని వాటిని ప్రైవేటుపరం చేసి తమ అనునాయులకు దోచిపెట్టేందుకు ప్రయత్నించి పేద ప్రజలకు వైద్య విద్యను, వైద్యాన్ని దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. రెండు లక్షల 25 వేల కోట్ల అప్పులు చేసిన ప్రభుత్వానికి కష్టం కాదన్నారు, గడచిన 15 సంవత్సరాలుగా పులివెం దుల నియోజకవర్గం లో ప్రజలు స్వచ్ఛందంగా ఓటింగ్ లో పాల్గొని తమ కావాల్సిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారని అలాంటి వ్యవస్థను నారాయణరెడ్డి ప్రయత్నం చేస్తున్నారని తన ఉనికిని కాపాడుకునేందుకు ఆదినారాయణ రెడ్డి ఆరాటపడుతున్నారని ఆయన అన్నారు. పులివెం దులకు ఆయన పెద్దరికం అవసరం లేదని పరిధి దాటి నారాయణరెడ్డి ప్రవర్తిస్తే అదే రీతిలో సమా ధానం ఇచ్చేందుకు వైకాపా కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు.

## "క్షయ వ్యాధి పై పోరాటం — తొండూరులో ఉచిత పోషకాహార పంపిణీతో కొత్త ఆశా కిరణం!"

క్షయ వ్యాధిగ్రస్తులకు ఉచిత పోషకాహార సహాయం
ఆరోగ్య విభాగం సానుకూల కార్యక్రమం



ప్రజాభూమి తొండూరు:

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తొండూరు పరిధిలో డాక్టర్ అరిఫుల్లా గారి సమక్షంలో క్షయ వ్యాధిగ్రస్తులకు ఉచిత పోషకాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శశికళ రోగులకు వేరుశనగ పప్పు, కందిపప్పు, గోధుమపిండి, బెల్లం, రాగిపిండి వంటి దినుసులను ఉచితంగా అందజేశారు.డాక్టర్ అరిఫుల్లా మాట్లాడుతూ "క్షయ వ్యాధి మందులు సమర్థవంతంగా పనిచేయాలంటే మంచి పోషకాహారం చాలా అవసరం. మందులను క్రమం తప్పకుండా వాడటం, సమతుల్య ఆహారం తీసుకోవడం, బీడీ, సిగరెట్లు, మద్యపానం వంటి దుర్లవాట్లను దూరంగా ఉంచడం వలన త్వరగా కోలుకోవచ్చు," అని సూచించారు.రోగులందరూ ఈ ఉచిత పోషకాహార పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆరోగ్య అధికారి విజయ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య, టి.బి సూపర్వైజర్ నాగుల నాయక్, హెల్త్ సూపర్వైజర్ శశికళ తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ రవి చొరవతో ఎస్టీ వసతి గృహానికి స్థలం కేటాయింపు

### బీటెక్ రవికి కృతజ్ఞతలు తెలిపిన ఎస్టీ ట్రైబల్ సంఘం

ప్రజాభూమి,పులివెందుల రూరల్



పులివెందుల ఎస్టీ ట్రైబల్ హాస్టల్ నిర్మాణం కోసం స్థలం కేటాయింపు గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న విషయం విధితమే. బీటెక్ రవి చొరవతో హాస్టల్ స్థలం కేటా యింపుపై కీలక ముందడుగు పడింది.పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మారెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి (బీటెక్ రవి) విషయంపై తక్షణమే స్పందించి, రెవెన్యూ శాఖ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఎస్టీ హాస్టల్ గృహానికి స్థలం కేటాయించాలని కోరారు. రెవెన్యూ యంత్రాంగం తక్షణమే కదిలి, స్థల కేటాయింపు ప్రక్రియను ప్రారం భించారు.ఈ ప్రక్రియ త్వరగా పూర్తికానుండటంతో, ఎస్టీ విద్యార్థుల చిరకాల స్వప్నం నెరవేరబోతోందని చెప్పవ చ్చు.ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపిన బీటెక్ రవి కి కడప జిల్లా ఎస్టీ ట్రైబల్ సంఘం తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

ప్రజాభూమి,పులివెందుల రూరల్

పులివెందుల పట్టణంలోని నాగుల కట్ట సమీపంలో గురు స్వామి బంగారు అంగడి సుబ్బయ్య నివాసం లో బుధవారం అయ్యప్ప స్వామి పడి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురు స్వామి వెంకటరామిరెడ్డి, మహా పాదయాత్ర అంబకపల్లె గురు స్వామి శ్రీనివాసరెడ్డిలు అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 18 మెట్ల పడిపూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ పడిపూజ కార్యక్రమంలో అంబక పల్లె స్వాముల భజన బృందం భక్తి గీతాలు ఆలపించారు. స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప మాల ధరించిన భక్తులు స్వామివారిని వేడుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు అనంతరం భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు



## ఎస్టీయు జిల్లా కార్యవర్గసభ్యుల ఎన్నిక పట్ల హర్షం



ఎం.శేఖర్ బాబు,
జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు

ప్రజాభూమి పోరుమామిళ్ల :

ఇటీవల జరిగిన రాష్ట్రోపాధ్యాయ సంఘం 79వ జిల్లాకౌన్సిల్ సమావేశాలలో మండలానికి చెందిన ఉపాధ్యాయులు ఎం.శేఖర్ బాబు, ఎన్. శివారెడ్డి, కె.వి.సత్యనారాయణ,కస్తూరి శ్రీనివాసులు జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక కావడం పట్ల మండలశాఖ అధ్యక్ష,ప్రధాన,ఆర్థిక కార్యద ర్శులు ఎస్.వి.సత్యనారాయణ,ఎం.బాల రాజునాయక్,పి.గురు ప్రసాద్ లు హర్షం వ్యక్తం చేశారు. కలసపాడులో వారు మాట్లాడుతూ మండ లంలోని ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం కృషి చేస్తున్న ఎస్టీయు జిల్లా కార్యవర్గంలో ఎం.శేఖర్ బాబు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా, ఎన్.శివారెడ్డి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, కె.వి.సత్యనారాయణ జిల్లా ఆర్థిక కమిటీ సభ్యుడుగా, కస్తూరి శ్రీనివాసులు పోరుమామిళ్ల రీజనల్ ఆఫీసు ఇన్చార్జిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు.వీరితోపాటు జిల్లా కమిటీ సభ్యులుగా బి.ఎన్.వి.ప్రసాద్, మూల రామకృష్ణారెడ్డి, జి.రమణారెడ్డి ఎన్నిక కావడం జరిగిందని తెలిపారు. ఎన్నికైన నూతన బాధ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతలను నిర్వర్తించడానికి తమ శాయశక్తుల పనిచేసి మండలంలో ప్రభుత్వ విద్యారంగ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు ఉపాధ్యాయులు వారికి అభినందనలు తెలియజేశారు.



ఎన్.శివారెడ్డి,
జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి



కె.వి.సత్యనారాయణ,
జిల్లాఆర్థికకమిటీ సభ్యుడు



కస్తూరి శ్రీనివాసులు,రీజనల్ ఆఫీసు ఇంచార్జి

## పిఠాపురం తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం

**ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం**



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో స్థానిక మున్సిపల్ కళ్యాణ్ మండపం లో బుధవారం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అధ్యక్షతన పార్టీ ఆదేశాలు మేరకు పిఠాపురం నియోజకవర్గం టౌన్, మండల, క్లస్టర్స్, యూనిట్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్స్ మరియు అసెంబ్లీ అనుభంద కమిటి సభ్యులు, మండల టౌన్ అనుభంద కమిటి సభ్యులు, వార్డు మరియు గ్రామాల కమిటిల ప్రమాణ స్వీకారం మున్సిపల్ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు ఘటించి, తెలుగుదేశం పార్టీ ఆశయాలకు, పవిత్ర లక్ష్యాలకు కట్టుబడి వుంటూ, పార్టీ సభ్యునిగా క్రమశిక్షణతో, ప్రజాసేవాభావంతో మనసా వాచా కర్మేణా నిరంతరం పాటుబడుతూ, నిస్వార్థంగా, అవినీతి-అక్రమాలకు పాల్పడకుండా, దీక్షాదక్షతలతో, అంకితభావంతో తెలుగుదేశం ప్రతిష్టను, ప్రతిపత్తిని పరిరక్షించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తూ, పార్టీ మరియు ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, నిత్య చైతన్యంతో పార్టీకి ఉజ్వల భవిష్యత్తు కల్పించేందుకై నా వంతు కర్తవ్యాన్ని, విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించగలనని ప్రమాణం చేసారూ.ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సొంత ఇంటి కల నిజం చేస్తాం

**77 మందికి గృహ మంజూరు పత్రాలు అందజేసిన మంత్రి సుభాష్**

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి**



పేదవారి కలల సాకారం సొంత ఇంటికల నిజం చేసేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం మంత్రి క్యాంపు కార్యాలయంలో పీఎం ఏవై అర్బన్ పథకం కింద 77 మందికి గృహ మంజూరు పత్రాలు మంత్రి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఆర్డీవో అఖిల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ 2029 నాటికి గృహాలు లేని వారు ఉండకూడదనే ఉద్దేశంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి అన్నారు. గృహ నిర్మాణానికి గాను రూ. 2.50 లక్షలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తాయన్నారు. గృహ మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి, మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, హౌసింగ్ పీడీ ఎంవి నరసింహారావు, ఈ ఈ వెంకటరమణ, డి ఈ రాంబాబు, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, ఉపాధ్యక్షులు చందమామ వాసు, గరికపాటి సూర్యనారాయణ, మేడిశెట్టి సూర్యనారాయణ, కట్ట నాగేశ్వరరావు, కంచుమర్తి బాబురావు, నారపురెడ్డి బలరాం, ఏలూరు ఏసుదాసు, దిగుమతి వీరబాబు, బళ్ళ శివ, అల్లం శ్రీను, బరకాటి రాంబాబు, పొ నగల చంటి, పుల్లల దత్తాత్రేయ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అందెశ్రీ కి నివాళులు అర్పించిన శ్రీ విజేత చిన్నారులు

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



కవి, రచయిత, వాగ్గేయకారుడు అందెశ్రీ మృతికి సంతాపం ప్రకటిస్తూ శ్రీ విజేత హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు డా జె వి ప్రమోద్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ విజేత చిన్నారులు అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ ఇంచార్జ్ కె కరుణ మాట్లాడుతూ ప్రజా కవిగా ప్రకృతి కవి గా అందెశ్రీ ప్రసిద్ధి చెందారని, తెలంగాణ రాష్ట్ర గీతంగా అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ గీతం ఎంపిక కావడం గర్వించదగిన విషయం అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు

**వంగా గీత**

**ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం**



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం పట్టణంలో వైఎస్ఆర్సిపి మాజీ ఎంపీ వంగ గీత విశ్వనాథ్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం మాజీ ఎంపీ వంగా గీత మాట్లాడుతూ పేద, బడుగు బలహీనవర్గాల విద్యార్థులు డాక్టర్ కావాలన్న కలను దూరం చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎంపీ వంగా గీత విశ్వనాథ్ అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ... నిరసన తెలియజేస్తూ.పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు వంగా గీత విశ్వనాథ్ ఆధ్వర్యంలో పిఠాపురం పట్టణంలో. ప్రైవేట్ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం శాంతియుత నిరసన ర్యాలీని భారీగా చేపట్టారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి పాదయాత్రగా బయలుదేరి కోట గుమ్మం సెంటర్, మున్సిపల్ కార్యాలయం, చర్చిసెంటర్, స్టేట్ బ్యాంకు రోడ్, వన్ వే రోడ్, బంగారమ్మ తల్లి రావిచెట్టు సెంటర్ మీదుగా తిరిగి పాదా కార్యాలయానికి చేరుకుని పాదా కార్యాలయంలో ఏపీడీ నూతన మాధవి కి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వంగా గీతా విశ్వనాథ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు డాక్టర్ విద్యను దూరం చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడం తగదని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసే తీరుకు నిరసనగా.... పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.డాక్టర్ కావాలన్నది పేద విద్యార్థుల కల, అటువంటి కలను నిజం చేసేందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలను రాష్ట్రానికి తీసుకు వచ్చారని, అందులో ఐదు కాలేజీలను ప్రారంభించడం జరిగిందన్నారు. పేద విద్యార్థులు డాక్టర్ కావాలన్న కలను నిజం చేసే మెడికల్ కాలేజీలను పిపిపి పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేయడం సరైన పద్ధతి కాదని, 66 సంవత్సరాల లీజు పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కట్టబెట్టడం అంటే 66 సంవత్సరాలు పాటు పేద విద్యార్థులను డాక్టర్లు కాకుండా అడ్డుకోవడమేనని ఆరోపించారు. కూటమి ప్రభుత్వ చేపట్టే ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అందరికి ఇల్లు కూటమి ప్రభుత్వం లక్ష్యం



**ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్**

**నూతన గృహాలు ప్రారంభోత్సవం చేసిన బోరగం శ్రీనివాస్**

**ప్రజాభూమి ప్రతినిధి, పోలవరం**

రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ "అందరికీ ఇల్లు" పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన మూడు లక్షల ఇళ్ల గృహప్రవేశ మహోత్సవంలో భాగంగా పోలవరం మండలం ప్రగడపల్లి గ్రామంలో ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ , ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ ప్రధాన మంత్రి జనజాతీయ వికాస్ మిషన్ పథకంలో నూతన గృహాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఒక కల అని దానిని సాకారం చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే సంకల్పంతో "అందరికీ ఇల్లు" పథకాన్ని అమలు చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సకాలంలో గృహ నిర్మాణాల బిల్లులు చెల్లిస్తుందని, త్వరలో నూతన గృహాలు కూడా విడుదల చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగడపల్లి సర్పంచ్ కలుం బాపిరాజు, హౌసింగ్ అధికారులు, కొత్తూరు నీటి సంఘం ప్రెసిడెంట్ పాదం ప్రసాద్, కూటమి నాయకులు పోతుల శ్రీను, నల్లా రాంబాబు, మామిడిపల్లి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ఎంపిడిఓ కి ఉత్తమ ప్రశంసా పత్రం..

**ప్రజాభూమి ప్రతినిధి, పోలవరం**



రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన మంథా తుఫాను సమయంలో పోలవరం మండలంలో అంకితభావంతో కూడిన సేవలు అందించినందుకు, నాయకత్వం లక్షణం , సంసిద్ధత , సహాయక చర్యలలో అవిశ్రాంత కృషి ని సవాళ్ళతో కూడిన సమయంలో పౌరుల భద్రత మరియు శ్రేయస్సును నిర్ధారించడంలో నిబద్ధత, సమర్థవంతమైన మరియు అత్యున్నత ప్రమాణాల ప్రజా సేవను ప్రదర్శించినందుకు పోలవరం ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందజేశారు..ఈ సందర్భంగా ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబు కు కార్యాలయం సిబ్బంది,పలు శాఖల అధికారులు,ప్రజలు అభినందనలు తెలిపారు..

## శ్రీ క్షీరా రాముడి సన్నిధిలో హై కోర్ట్ జడ్జి మల్లికార్జునరావు

**ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు**



శ్రీ క్షీరరామలింగేశ్వర స్వామి వారి ఆలయమునకు ఈరోజు సాయంత్రం ఏడు గంటలకు ఏపీ హై కోర్ట్ జడ్జి టీ . మల్లికార్జునరావు దంపతులు వచ్చి శ్రీ స్వామివారిని దర్శించేసుకుని తీర్థ, ప్రసాదములు స్వీకరించి ఉన్నారు. వారికి శ్రీ స్వామివారి ఫోటో మరియు ప్రసాదములు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు, దేవస్థానం చైర్మన్, మీసాల రామచంద్ర రావు అందజేసియున్నారు.

## చిట్టచివరిని లబ్ధిదారుని వరకు లబ్ధిని చేకూర్చాలి

**ఎంపీ హరీష్ మాధుర్**

**అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి.**



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన కల్పించి చిట్ట చివరి లబ్ధిదారుని వరకు లబ్ధిని చేకూర్చడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాల ద్వారా వసతులను మెరుగు పరిచేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని స్థానిక ఎంపీ, (దిశ) జిల్లా అభి వృద్ధి , సమన్వ య, పర్యవేక్షణ కమిటీ చైర్మన్ హరీష్ మాధుర్ సూచించారు. బుధవారం దిశ కమిటీ మూడవ జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం కలెక్టరేట్ లో దిశ చైర్మన్, ఎంపీ జి హరీష్ మాధుర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా సంయుక్త కలెక్టర్ దిశ కమిటీ మెంబర్ చైర్మన్ టి నిశాంతి, రాజ్య సభ పిల్లి సుభాష్ చంద్ర బోస్, ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు, శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వర రావు, బండారు సత్యానం దరావులు పాల్గొని డ్వామా, గృహ నిర్మాణ సంస్థ, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, వ్యవసాయ, ఉద్యాన, విద్యా శాఖ, రహదారులు భవనాలు రైల్వే, హాండ్ లూమ్స్, టెక్స్టైల్స్, వైద్య ఆరోగ్య, నైపుణ్య అభివృద్ధి ఫుడ్ ప్రాసెసింగ్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, జల జీవన్ మిషన్, జాతీయ ఆరోగ్య మిషన్, ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవల ప్మెంట్ సర్వీసెస్, పీ ఎం జి ఎస్ వై రోడ్లు , బిఎస్ఎన్ ఎల్ రైల్వే ప్రాజెక్టులు సమగ్ర శిక్ష, సీఎం సూర్య ఘర్ , స్వచ్ఛ భారత్ మిషన్ కింద ప్రాజెక్టుల పురోగతిపై ప్రస్తావించారు.మరీ ముఖ్యంగా జిల్లాలో వెనుకబడిన శాఖల అధికారులు పనితీరు మెరుగుపరుచు కొని ఆశించిన పురోగతిని సాధించాలని దిశ చైర్మన్ ఎంపీ జి హరీష్ మాదర్ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి కేంద్ర ప్రభుత్వ పథకాల అమలును, జిల్లా అభివృద్ధి కార్యక్రమాల అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అభివృద్ధిలో జిల్లా ప్రథమ స్థానంలో నిలవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలు తీరు, సమన్వయం, పర్యవేక్షణకు దిశ కమిటీని ఏర్పాటు చేశామని జిల్లా జాయింట్ కలెక్టర్ సభకు వివరించారు. అనంతరం నిర్దేశించిన ఎజెండాలోని ప్రధానాంశాలపై సమీక్షించారు జె సి మాట్లాడుతూ జిల్లా దిశ కమిటీ సమావేశం ద్వారా జిల్లా సంక్షేమ అభివృద్ధికి కృషి సల్పాలని గౌరవ దిశ కమిటీ సభ్యులకు వివిధ శాఖల అధికారులకు సూచించారు. అధ్యక్షులు సభ్యులు సూచించిన అంశాలపై అధికా రులు మరింత దృష్టి పెట్టి, మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాను అభ్యుదయ పదంలో నడిపించేందుకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అనుగుణంగా ప్రత్యేకమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి ప్రజా ప్రతినిధులకు కూడా ఆ యొక్క వివరాలను సమర్పించిన యెడల కేంద్ర ఉన్నతాధి కారులతో సంప్ర దింపులు జరిపి నిధులు తీసుకు రావడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు.ప్రభుత్వం ఖర్చు చేస్తున్న ప్రతి రూపాయి ప్రజలకు చేరాలని , దిశ కమిటీ అధ్యక్షులు సూచిం చారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలను విజయవంతం చేయాలన్నారు.అధికారుల నివేదికల ఆధారంగా, సమస్యాత్మక అంశాలు గుర్తించి వాటి పరిష్కారానికి తగిన సూచనలు ఇచ్చారు. జిల్లా ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లాలో అసంపూర్తి పనులు చాలా ఉన్నాయన్నారు. నేషనల్ హైవే పనులు వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రైల్వే ప్రాజెక్ట్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా అన్ని రంగాలలో సుస్థిరాభివృద్ధి చెందే విధంగా ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయం తో ఎటువంటి సమన్వయ గ్యాప్ల కు తావు లేకుండా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే మాధవి జిల్లా పరిషత్ సీఈవో వివిఎస్ లక్ష్మణ రావు స్థానిక ప్రజాప్రతిని ధులు జిల్లా స్థాయి అధికా రులు పాల్గొన్నారు.

## దెందులూరు నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేద్దాం

**దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**

**ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి**



తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కృషి, పట్టుదల, త్యాగం ఎంతో గొప్పవని, వారి సంక్షేమానికి, తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, కార్యకర్తలే తెలుగుదేశం పార్టీలో నాయకులకు తొలి ప్రాధాన్యతని, నూతన కమిటీల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీని దెందులూరు నియోజకవర్గ పరిధిలో క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ఐకమత్యంగా కృషి చేద్దామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ టిడిపి శ్రేణులకు సూచించారు.తెలుగుదేశం పార్టీ దెందులూరు నియోజకవర్గ నూతన కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అధ్యక్షతన బుధవారం పండగ వాతావరణంలో కార్యకర్తల కోలాహలం నడుమ ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది.దెందులూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మండల స్థాయి, క్లస్టర్ స్థాయి, యూనిట్ స్థాయి, గ్రామస్థాయి, బూత్ స్థాయి నూతన కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం పెదవేగి మండలం దుగ్గిరాలలోని జీకే కన్వెన్షన్ హాల్లో బుధవారం అత్యంత ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నియోజకవర్గ పరిశీలకులు చెన్నుపాటి గాంధీ తో కలిసి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నూతన కమిటీలతో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.. అనంతరం "మా తెలుగుతల్లి" గీతాన్ని ఆలపించి , నూతన కమిటీల నియామక సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ "నిస్వార్ధ ప్రజా సేవకు, క్రమశిక్షణకు మారుపేరు మన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అని , నరకాసురుడి వంటి పాలనను ఎదుర్కొని కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చూపిన పట్టుదల, కృషి, త్యాగం ఎంతో గొప్పవనీ, పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , యువ నాయకులు, జాతీయ ప్రధాన కార్యదర్శి , మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ ప్రజల అభిమానాలను చూరకొంటూ మరింత బరోపేతంగా ముందుకు సాగుతుందని, తెలుగుదేశం పార్టీ తమ ప్రతి కార్యకర్తకు అన్ని విధాల అండగా నిలుస్తుందనీ, పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన వారికి తగిన గుర్తింపు అందించడంతోపాటు, వారికి జీవిత బీమా కల్పించి ఏదైనా దుర్ఘటన జరిగితే కార్యకర్త కుటుంబానికి సైతం తెలుగుదేశం పార్టీ అన్ని విధాల అండగా నిలుస్తుందని, తనకు తొలినాటి నుంచి కూడా అండగా నిలిచి ప్రోత్సహించి తనను ముందుకు నడిపిస్తున్న దెందులూరు నియోజకవర్గ కార్యకర్తలకు తాను జీవితాంతం రుణపడి ఉంటానని, రాబోయే రోజుల్లో సైతం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కూటమిలో భాగస్వామ్యమైన జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ అందరూ కూడా ఐకమత్యంగా కృషిచేసి దెందులూరు నియోజకవర్గం అభివృద్ధి తో పాటు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని సూచించారు... దెందులూరు నియోజకవర్గం పరిధిలోని 85 గ్రామాల్లో సైతం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఐకమత్యంగా పనిచేస్తూ పార్టీ బరులోపేతానికి కృషి చేస్తూ సమైక్యతను చాటి చెప్పాలని సూచించారు.. అదేవిధంగా గతంలో అవినీతి అక్రమాలతో ప్రజలతో తిరస్కరించబడిన వైసీపీ నాయకులకు కూటమినీ విమర్శించే ఎటువంటి అవకాశం లేకపోవడంతో కోటి సంతకాల సేకరణ పేరుతో ప్రజలను మళ్లీ తప్పు దోవ పట్టించాలని చూస్తున్నారని, కానీ ప్రజలకు మీడియా, సోషల్ మీడియా, పత్రికలు వంటి సాధనాల ద్వారా వాస్తవాలు ప్రజలు ఆల్రెడీ గ్రహించారని, రాబోయే రోజుల్లో వైసీపీని మరింతగా భూస్థాపితం చేస్తారని తెలిపారు. గత ఐదేళ్ల వైసిపి కాలంలో రోడ్లన్నీ అధ్వానంగా తయారయ్యాయని , కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్ల నిర్మాణాలు మరమ్మత్తు పనులను ప్రాతిపదికన పూర్తి చేసుకుంటూ వస్తున్నామని త్వరలోనే మరిన్ని చోట్ల రోడ్ల మరమ్మత్తులు నిర్మాణాలు కూడా చేపట్టి ప్రజలకు స్థానిక సమస్యలు కూడా త్వరితగతిన పరిష్కరిస్తామని ఆయన తెలియజేశారు.నియోజకవర్గ పరిశీలకులు చెన్నుపాటి గాంధీ మాట్లాడుతూ "పార్టీకి మొదటి నుంచి జెండా మోసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, కష్టపడి పనిచేసి నియోజకవర్గంలో చింతమనేని ప్రభాకర్ నాయకత్వంలో నియోజకవర్గ మరియు రాష్ట్ర అభివృద్ధికి పేద ప్రజల సంక్షేమానికి మరింతగా కృషి చేయాలని సూచించారు.. దెందులూరు నియోజకవర్గంలో మరోసారి సైతం పసుపు జెండా ఎగరాలని ,ఎమ్మెల్యేగా చింతమనేని ప్రభాకర్ విజయం కొనసాగాలని కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు, మండల పార్టీల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జీలు, గ్రామ పార్టీల అధ్యక్షులు, భూత్ ఇన్చార్జులు తో పాటు ఆయా కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాలో న్యూమోనియా కారణంగా మరణాలు సంభవించకూడదు

**పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో ప్రత్యేక స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహించాలి**

**-జిల్లా కలెక్టర్**

**ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి**



జిల్లాలో న్యూమోనియా వ్యాధి కారణంగా ఎటువంటి మరణాలు సంభవించకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో బుధవారం సాయంత్రం న్యూమోనియా వ్యాధి నియంత్రణపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో న్యూమోనియా వ్యాధి నిర్మూలనపై అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, న్యూమోనియా ని సమాజం నుండి తరిమివేయాలన్నారు. . న్యూమోనియా వ్యాధిపై సచివాలయ పరిధిలో సర్వే నిర్వహించాలని, ముఖ్యంగా జిల్లాలోని ప్రతీ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహించాలన్నారు. న్యూమోనియా వ్యాధి లక్షణాలపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ఈ సందర్భంగా న్యూమోనియా వ్యాధి నివారణపై ముద్రించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి.జె. అమృతం, జిల్లా వైద్యసేవల సమన్వయాధికారి డా. పాల్ సతీష్, డి.ఆర్. డి. ఏ ., పీడీ ఆర్. విజయరాజు, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, ఐ సి డి ఎస్ పీడీ శారద, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయ సంస్థ భవనాన్ని ఆకస్మికంగా తనఖీ చేసిన జాయింట్ కలెక్టర్:డా. అభిషేక్ గౌడ


**ప్రజాభూమి ఏలూరు.**



జిల్లా గ్రందాయాల సంస్థ భవనాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. అభిషేక్ గౌడ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. గ్రంథాలయ భవన%శీ%శిథిలావస్థ లో ఉన్నదని తెలిసి పరిస్థితులను అధ్యయనం చేసి త్వరలో గ్రంథాలయ నిర్వహణకు అనుకూలమైన వసతి అంశాన్ని జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. . అలాగే స్థానిక సంస్థల నుండి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న గ్రంథాలయ సెస్ కూడా జమ అయ్యేవిధంగా తగు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని వివిధ విభాగాలను పరిశీలించి, వివిధ కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థిని విద్యార్థులను కలిసి కొంతసేపు సంభాషించారు. ఈ సందర్భంగా వారు గ్రంథాలయ సేవలను విస్తృత పరిచే విషయంలో విద్యార్థిని, విద్యార్థులకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు.ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎమ్. శేఖర్ బాబు,సిబ్బంది ఎల్.వెంకటేశ్వరరావు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ప్రజా ఉద్యమ ర్యాలీ

**ప్రజాభూమి, ధర్మవరం**



ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకంగా వైసీపీ ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని కేతిరెడ్డి కార్యాలయం వద్ద నుండి కాలేజ్ సర్కిల్, కళా జతి సర్కిల్, ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ధర్మవరంలోని వైసీపీ ప్రజా ఉద్యమం నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో 2019%-%24 ప్రభుత్వం స్థాపించిన కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ల వల్ల పేదలు, మధ్యతరగతి ప్రజలు లబ్ధి పొందుతారని వేలాదిమంది పేద విద్యార్థులు డాక్టర్లు గా నిలుస్తారని దురుద్దేశంతో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. గత వైయస్సార్ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా 17 ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణం చేపట్టగా అందులో పది పూర్తి కావడం జరిగిందని తెలిపారు. కొన్ని చోట్ల మెడికల్ కళాశాలలో ప్రారంభం కావడం జరిగిందన్నారు. ఇందుకోసం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రూ.8,480 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మెడికల్ కళాశాలల నిర్మాణాలు పూర్తిచేసి పేద మధ్యతరగతి ప్రజలకు వైద్యం ఉచితంగా లభించే విధంగా చర్యలు తీసుకోవడం మాని ప్రైవేట్ వ్యక్తులకు మెడికల్ కళాశాలలో అప్పజెప్పి తన పబ్బం గడుపుకోవాలని చూసిందన్నారు. రాష్ట్ర చరిత్రలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో చేపట్టిన అద్భుతమైన కార్యక్రమాన్ని నీరు కార్చటమే ఈ ప్రభుత్వము లక్ష్యమని విమర్శించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవోకి కేతిరెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అమీర్ భాష. వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జి పురుషోత్తం రెడ్డి, ధర్మవరం నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు పిఎంజెడ్ సాదిక్ భాషా, షేక్ ఫయాజ్, వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసులు రెడ్డి, నాయకులు చందమూరు నారాయణరెడ్డి, గడ్డం కుళ్లాయప్ప, జిలాన్ బాష. జయరాం రెడ్డి, చాంద్ బాషా, పి నాగరాజు, బాలిరెడ్డి, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుగూళ్లు రాక వెలవెల బోయిన మార్కెట్

**–చరిత్రలో తొలిసారి**

**–ప్రోత్సాహకాల కోసం ఆగ్రహించిన రైతులు**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



తమది రైతుల ప్రభుత్వం, రైతుల సంక్షేమం మా లక్ష్యం అంటూ అధికారంలో ఉన్న ప్రతి రాజకీయ పార్టీ నేతలు చెప్పే మాటలు. హిందూపురం పట్టుగూళ్ల మార్కెట్ చరిత్రలోనే తొలిసారిగా ఒక్క కిలో గూళ్ళు కూడా రాకపోవడం గమనార్హం. 2019 నుంచి ఇప్పటి వరకు పట్టు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలను ఇప్పటి వరకు విడుదల చేయలేదు. ప్రోత్సాహకాలను విడుదల చేయాలని పదుల సార్లు ప్రభుత్వ పెద్దలను కలిసినా ప్రయోజనం దక్కలేదు. దీంతో పటుపై రైతు సంఘం ఆధ్వర్యంలో పట్టు రైతులు రాష్ట్రంలోనే అతి పెద్ద పట్టుగూళ్ల మార్కెట్ గా ప్రసిద్ధిగాంచిన హిందూపురం మార్కెటు రైతులు బుధవారం ఒక్క లాటు సైతం పట్టుగూళ్లు తీసుకు రాకపోవడంతో మార్కెట్ బోసిపోయింది. ఈ విషయం తెలుసుకున్న పట్టు రైతు సంఘం నాయకులు జయరామిరెడ్డి, సిద్ధారెడ్డి, చైతన్య గంగిరెడ్డి తదితరులు ప్రభుత్వం తీవ్ర అగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో వ్యవసాయ ఉత్పత్తుల ధరలు అమాంతంగా పెరగడంతో రైతులు తక్కువ పెట్టుబడి ఉండే పట్టు సాగుకు ఎక్కువ మక్కువ చూపుతున్నారు. దీంతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లాలో వేరుశెనగ, మొక్క జొన్న ప్రధాన పంటలు. అయితే ప్రత్యామ్నాయ పంట ఏదైనా ఉందంటే అది పట్టు అని చెప్పవచ్చు. మరీ ముఖ్యంగా హిందూపురం పార్లమెంట్ పరిధిలోని 7 నియోజక వర్గాల్లో ఎక్కువగా పట్టు సాగు జరుగుతోంది. అయితే గత కొన్ని సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల పట్టు జారింది. రాష్ట్ర ప్రభుత్వం 2019 నుండి ప్రోత్సాహకాలు విడుదల కాక పోవడంతో పట్టుగూళ్ల మార్కెట్ బంద్ చేసి నిరవధిక దీక్షలు చేపట్టారు. అయినప్పటికి ప్రభుత్వం పట్టు రైతుల అవేదనను అర్థం చేసుకోలేదు. ప్రోత్సాహకాలను విడుదల చేయలేదు. దీంతో ఇక్కడ పండించిన పట్టును రైతులు కర్నాటక రాష్ట్రానికి తీసుకెళ్లి విక్రయిస్తున్నారు. దీంతో మార్కెట్ చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా మార్కెట్ కు ఒక్క లాటు సైతం పట్టు రాలేదు. దీంతో దీనిపై ఆధారపడిన రీలర్లు, ఇదే పనిని నమ్ముకుని జీవనం చేస్తున్న వేలాది కుటుంబాలకు ఉపాధి లేకుండా పోయింది. హిందూపురం పట్టుగూళ్ళ మార్కెట్ కు ప్రతిరోజు 12 నుండి 15 టన్నుల పట్టుగూళ్లు వస్తున్నాయి. రోజుకు రూ.40 నుంచి రూ.50 లక్షల వరకు లావాదేవీలు జరుగుతున్నాయి. దీంతో ప్రభుత్వానికి గత సంవత్సరం రూ.1.27 కోట్లు ఆదాయం వచ్చింది. ఈ సంవత్సరం ఎప్రిల్ నుంచి అక్టోబర్ వరకు రూ.95 లక్షలు ఆదాయం వచ్చింది. దీనికి ప్రతిఫలంగా రైతులు పండిన పంటకు ప్రభుత్వం ప్రోత్సహక %శీ%గా సిబికి రూ.10. బైవోల్టిన్ కు రూ.50 అందిస్తుంది. అయితే తెలంగాణలో బైవోల్టిన్ రూ.75 ప్రోత్సాహకంగా ఇస్తున్నారు. ఇది కూడా ఇక్కడ సరిగా ఇవ్వడం లేదు. రైతులకు ప్రోత్సాహకం క్రింద కేజికు సిబికి రూ.150, బైవోల్టిన్ రూ.200 ప్రభుత్వం అందిస్తే రైతులకు కాస్తా ఉపసమనం లభిస్తుందని పట్టు రైతు సంఘం నాయకులు, పట్టు రైతులు అంటున్నారు. అదే విధంగా రీలర్లుకు ఒక కేజి పట్టుదారం తయారు చేసి విక్రయిస్తే దానికి ప్రోత్సాహకం క్రింద రూ.130 ఇస్తున్నారు. అయితే ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మిషన్ రీలర్లకు కేజీకి రూ.130 నుండి 200ల వరకు, చర్కా రీలర్లకు రూ.35 నుండి 100లకు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. రీలర్లు ఎక్కువ శాతం ముస్లీం మైనార్టీలకు చెందిన వారు వున్నారని, అందరికి మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రీలింగ్ యూనిట్లు, ట్విస్టింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవడానికి రాయితీ రుణాలు ఇవ్వాలని. సోలార్ సిస్టమ్ ద్వారా మా యూనిట్లకు బాయిలర్, యూనిట్లకు విద్యుత్ సర ఫరా కల్పించాలని, ప్రస్తుతం బాయిలర్ల కు కట్టెలు వాడుతున్నారు, ఇవి దొరక్క చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టు రైతులతో పాటు రీలర్ల సమస్యలు పరిష్కరిస్తే పట్టుకు పూర్వ వైభవం వస్తోంది.





**రూ.80 కోట్ల మేర నిలచిన ప్రోత్సాహకాలు**

రాష్ట్ర వ్యాప్తంగా ఆరు పట్టు గూళ్ల మార్కెట్లు ఉన్నాయి. దీంతో హనుమాన్ జంక్షన్ లో మరొకటి ఉంది. మొత్తం 7 పట్టు గూళ్ల మార్కెట్లు ఉన్నాయి. ఇందులో హిందూపురంతో పాటు పలమనేరు మార్కెట్లు పెద్దవి. దీంతో పాటు అనంతపురం జిల్లాలో కదిరి, ధర్మవరం, చిత్తూరు జిల్లాలో కుప్పం, మదనపల్లి మార్కెట్లు ఉన్నాయి. ఈ మార్కెట్లో పట్టుగూళ్లు విక్రయించిన పట్టు రైతులకు ఒక కేజి బైవొల్టిన్ పట్టుగూళ్లకు విక్రయిస్తే రైతుకు రూ.50, సిబికు రూ.10 ప్రోత్సాహకం ఇస్తుంది. దీంతో పాటు రీలర్లకు ఒక కేజి దారం తీసి విక్రయిస్తే వారికి రూ.150 ప్రోత్సాహకం ఇస్తుంది. ప్రభుత్వం పట్టు రైతులకు ఇవ్వాల్సిన ప్రోత్సహకాలు 2019 ఆగష్టు నుండి ఇప్పటి వరకు విడుదల చేయలేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఒక్క హిందూపురం పట్టు గూళ్ల మార్కెట్లోనే దాదాపు రూ.40కోట్లు, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.80 కోట్లు పట్టు రైతులకు, రీలర్లకు ప్రోత్సాహకాలు రావాల్సి ఉంది.

**పట్టు రైతులను పట్టించుకోని ప్రభుత్వం**

రైతు ప్రభుత్వం అని చెప్పుకునే టిడిపి ప్రభుత్వం పట్టు రైతులను ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. స్వర్గీయ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పట్టు రైతులను ప్రోత్సహించడానికి పట్టు గూళ్ల మార్కెట్ను ఏర్పాటు చేసి అన్ని విధాలా అదుకున్నారు. అనంతరం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులు పంట సాగుకు షెడ్డు నిర్మాణం కోసం రూ.2 నుంచి 4లక్షల వరకు అర్థిక సహాయం చేశారు. దీంతో పాటు 75 శాతం సబ్సిడితో క్రిమి సంహారక మందులైన బ్లీచింగ్ పౌడర్, సున్నం, విజేత ఇతర మందులు, పరికరాలైన డ్రిప్, స్పింకర్లు, ప్లాస్టిక్ చంద్రికలు, పవర్ స్ప్రేయర్లు ఇతర పరికారాలు ఇచ్చి ప్రోత్సహించారు. అయితే గత వైసిపి ప్రభుత్వం, ప్రస్తుత టిడిపి ప్రభుత్వం రెండు వీటితో పాటు ఇచ్చే ప్రోత్సాహకాలను ఇవ్వకుండా పట్టు రైతులను నిర్లక్ష్యం చేశారు.

**చరిత్రలో ఎప్పుడూ లేదు**

**–పట్టు రైతు సంఘం నాయకులు**

హిందూపురం పట్టుగూళ్ల మార్కెట్ చరిత్రలో గూళ్లు రాకపోవడం ఇదే తొలిసారి. ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు పట్టు రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఒక్క గూడు సైతం రాలేదు. దీనికి ప్రధాన కారణం రైతులకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలు ఇవ్వక పోవడం. ఇప్పటి వరకు బకాయి ఉన్న ప్రోత్సాహకాలు, రైతులకు అవసరమైన పరికరాలు, క్రిమి సంహారాక మందులు, షెడ్డు నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని, రైతులకు అందిస్తున్న ప్రోత్సాహకాలను పెంచాలి లేనిపక్షంలో అన్ని సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాం. ఇదే విధంగా జరిగితే రోడ్డున పడుతాం–ముస్తఫా రీలర్ల అసోసియేషన్ కార్యదర్శి పట్టుగూళ్ల మార్కెట్ నమ్ముకుని 160 మంది పట్టు రీలర్లు, దాదాపు 300 మంది చర్కా రీలర్లు జీవనం చేస్తున్నాం. మాతో పాటు ఇదే వృత్తిని నమ్ముకుని దాదాపు 1000 కుటుంబాల వరకు జీవనం చేస్తున్నాయి. సకాలంలో పట్టుగూళ్లు లభించకపోతే అందరికీ ఉపాధి లేక కుటుంబాలు రోడ్డున పడాల్సి వస్తుంది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని రైతులతో పాటు రీలర్లకు బకాయి ఉన్న ప్రోత్సాహకాలను విడుదల చేయాలి.

**ప్రతి నెల వివరాలు అందిస్తున్నాం** – హంపయ్య మార్కెట్ అధికారి హిందూపురం మార్కెట్ పట్టును విక్రయించిన రైతుల వివరాలను ఏరోజుకు అదే రోజు పూర్తి వివరాలను ప్రభుత్వానికి నివేదికలను అందజేస్తాం. దీంతో పాటు ప్రోత్సాహకాలను విడుదల చేయాలని అధికారులను కోరుతున్నాము. 2019 నుంచి బకాయిలు రావాల్సి ఉంది.

## రైతులందరూ డ్రిప్ పరికరాలను సక్రమంగా వినియోగించాలి

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి**



రైతులందరూ డ్రిప్ పరికరాలను సక్రమంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం గుత్తి మండలంలోని కరిడికొండ, ఊబిచెర్ల గ్రామాల్లోని చీనీ, బంతి పూల, దానిమ్మ తోటలను సందర్శించి, రైతులతో ముచ్చటించి, ఆయా ఉద్యాన పంటలలోని సాధక బాధలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులందరూ డ్రిప్ పరికరాలను సక్రమంగా వినియోగించాలని రైతులు డ్రిప్ ద్వారా నీటిలో కరిగే ఎరువులను వినియోగించేలా శిక్షణ ఇవ్వాలని ఏపిఎంఐపి పిడిని ఆదేశించారు. చీని పంటలో కొత్త రకాలను ప్రోత్సహించే కార్యక్రమాలు చేయాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, తహసీల్దార్ పుణ్యవతి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గుత్తి కోటలోని బ్రిటిష్ సమాధులను, దత్త మండలాల కలెక్టర్ మన్రో సమాధిని జిల్లా కలెక్టర్ సందర్శించారు. గుత్తి కోటకు రోడ్డు మార్గాన్ని మ్యాప్ ద్వారా పరిశీలించి తక్కువ ఖర్చుతో పురాతన కట్టడాలకు ఇబ్బంది కలగకుండా రోడ్డు వేసేలా ప్రణాళికను రూపొందించాలని పురావస్తు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిలో గుంతలతో ఇబ్బందులు

**మలకవేముల క్రాస్ వద్ద ప్రజల ధర్నా**

**ప్రజాభూమి, ముదిగుబ్బ**



శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండల పరిధిలోని మలకవేముల క్రాస్ వద్ద జాతీయ రహదారి 42 రోడ్డు పరిస్థితి ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. గత కొద్ది రోజులుగా రోడ్డు గుంతల మయంగా మారడంతో వాహనదారులు ప్రమాదాల భయంతో సతమతమవుతున్నారు. మీడియాలో వార్త రావడం, స్థానిక ప్రజల పునరావృత ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులు ఇటీవల రోడ్డులోని గుంతలకు మట్టి, కంకర పౌడర్ వేయడం జరిగింది. అక్కడ తారు రోడ్డు వేయకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. వాహనాల రాకపోకలతో దుమ్ము, ధూళి ఎగసిపడుతూ సమీప ఇళ్లలోకివెళ్లి ప్రజలను తీవ్రంగా వేధిస్తోంది. దుమ్ము ధూళి కారణంగా చిన్నపిల్లలు, పెద్దలు డస్ట్ అలర్జీ, శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నట్లు స్థానిక మహిళలు ప్రసన్నలక్ష్మి, షహీనా, హరిత, జయమ్మలు ఈ సమస్య తో బాధను వ్యక్తపరుస్తూ ఆవేదన చెందారు. “సుమారు 10 రోజులుగా దుమ్ములోనే ఊపిరి పీలుస్తున్నాం. పిల్లలు ఇళ్లలో ఉండలేకపోతున్నారు. అధికారులు చెప్పినా తారు రోడ్డు ఎప్పుడొస్తుందో తెలియడం లేదు” అని వారు వాపోయారు. ఈ సమస్యపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు రోడ్డుపైకి వచ్చి ధర్నా చేపట్టారు. హైవేపై వాహనాల రాకపోకలు కొద్ది సేపు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానిక నాయకులు బండి మల్లికార్జున, శివ, మాదాసు గంగాధర్, ఈశ్వరప్ప సంఘటన స్థలానికి చేరుకుని ప్రజలకు నచ్చజెప్పి ధర్నాను విరమింపజేశారు. తారు రోడ్డు పనులు తక్షణమే ప్రారంభించాలనీ, లేకపోతే తరువాత పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రజలు హెచ్చరించారు.

## యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి

**చదువుతో పాటు సామాజిక బాధ్యత కూడా అలవర్చుకోవాలి**

**యువజన ఉత్సవాల్లో విద్యార్థిని విద్యార్థులకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పిలుపు**

**ప్రజాభూమి, అనంతపురము ప్రత్యేక ప్రతినిధి**




యువత స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని, కేవలం చదువు మాత్రమే కాకుండా సామాజిక బాధ్యతతో ఉంటూ యువత ప్రతి ఒక్కరూ అనేక రంగాల్లో రాణించాలని అనంతపురము ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువజన సర్వీసుల శాఖ–ఆన్ సెట్, (అనంతపురం), ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం అనంతపురం నగరంలోని ప్రభుత్వ కళాశాల –ఆర్ట్స్ కళాశాలలో జిల్లా స్థాయి యువజనోత్సవాలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురము పార్లమెంట్ సభ్యులు అంబికా జి. లక్ష్మినారాయణ హాజరై యువ దినోత్సవాలను ప్రారంభించారు. ఎంపీతో పాటు ఆన్ సెట్, ముఖ్య కార్యనిర్వహణఅధికారి ఎన్. రవిశంకర్ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సహదేవుడు, సెంట్రల్ యూనివర్సిటీ ఫాకల్టీ డా.ఓ.ప్రణతి, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాటి జీవన్ కుమార్, కె.జయ మారుతి, ఎస్సార్ ఎడ్యూకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్ పాల్గొని స్వామీ వివేకానంద చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, యువత చదువుతో పాటు ఇతర రంగాలలో కూడా రాణించాలని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వర్తిస్తూ యువత అభిరుద్ధి కోసం కృషి చేస్తునారని పేర్కొన్నారు. యువజన సర్వీసుల శాఖ వారు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి అనంతపురం జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని పేర్కొన్నారు. పోటీలలో గెలుపోటములు సహజమని ఎవరు కూడా ఓడిపోయామన్న నిరాశ చెందకుండా ముందుకు వెళ్లి ఇలాంటి అనేక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని దిశా నిర్దేశం చేశారు. ఆన్ సెట్ ముఖ్య కార్యనిర్వహణాధికారి యన్.రవి శంకర్ రెడ్డి మాట్లాడుతూ, జానపద నృత్యాలు, జానపద గేయాలు, స్టోరీ రైటింగ్, పోయం రైటింగ్, డిక్లమేషన్, పెయింటింగ్, సైన్స్ మేళా వంటి పోటీల్లో గెలుపొందిన యువతీయువకులను రాష్ట్రస్థాయికి పంపించడం జరుగుతుందన్నారు.

**విజేతలకు సర్టిఫికెట్లు ప్రదానం**

జానపద నృత్యంలో మొదటి బహుమతి అజయ్ కుమార్, జానపద గేయంలో మొదటి బహుమతి సాయిపల్లవి, డిక్లమేషన్ మొదటి బహుమతి దీపశ్రీ, చిత్రలేఖనం పోటీల్లో మొదటి బహుమతి సాయి ప్రమీద, కవితలు పోటీలలో మొదటి బహుమతి వెంకట సాయి, కథలు పోటీలలో మొదటి బహుమతి బి. తేజస్వి గెలుపొందారు. సైన్ మేళా లో అభిషేక్ రాణించారు. వివిధ పోటీల్లో విజేతలైన యువతీ యువకులకు ముఖ్య అతిథి, ఇతర అతిథులు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో జి.యల్ ఎన్. ప్రసాద్, ఆన్ సెట్ మేనేజర్ సి. శ్రీనివాసులు, సిబ్బంది అన్వర్ బాషా, బావుద్దీన్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం. విష్ణు ప్రియ, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సభ్యులు అంబరీష్, పి.ఇందు, మహేంద్ర, యశస్విని మరియు యువతీ యువకులు పాల్గొన్నారు.

## రిషి విద్యాలయ పాఠశాలలో థింక్ గ్యాస్ చిత్రలేఖన పోటీ

**ప్రజా భూమి, ధర్మవరం**



ధర్మవరం పట్టణంలోని రిషి విద్యాలయ పాఠశాలలో చిత్రలేఖన పోటీ థింక్ గ్యాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి థింక్ గ్యాస్ అసిస్టెంట్ మేనేజర్ రామ్ కిరణ్ విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు ఉపాధ్యాయులకు నిర్వహించిన పోటీలో వైస్ ప్రిన్సిపల్ కళ్యాణి టీచర్లు ఉమాదేవి, రాధా, జోమిష, కుమారి బహుమతులు పొందారు ప్రాథమిక విభాగంలో నాలుగవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు శబ్ద ప్రథమ బహుమతి, సవిత్రూ ద్వితీయ బహుమతి నితిన్ విజయ్ తృతీయ విభక్తి తృతీయ, ప్రథమ బహుమతి సవిత్రూ ద్వితీయ బహుమతినీ, నితిన్ విజయ్ తృతీయ బహుమతులు గెలుచుకున్నారు ఉన్నత విభాగంలో ప్రథమ బహుమతిని తీక్షన్, ద్వితీయ బహుమతిని తేజ ప్రకాష్ గెలుపొందారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కరన్ స్వరూప సింగ్ విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రతిబింబిస్తూ పర్యావరణం ప్రకృతి సౌందర్యం స్వచ్ఛమైన జీవన విధానం గురించి విద్యార్థులు వేసిన చిత్రలేఖనములు చూపించి దాని ప్రాముఖ్యతను చెప్పి వారిని అభినందించారు డీన్ భాస్కర్ మాట్లాడుతూ.. ఈ పోటీలు ద్వారా సృజనాత్మకత పాటు పర్యావరణ పరిరక్షణ పరిరక్షణ పై అవగాహన పెరిగిందని చెప్పారు. సి ఎ ఓ రవీంద్ర విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.వో రంగారెడ్డి పాల్గొన్నారు

## హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలి

**–పేదలందరికి ఇంటి పట్టాలను మంజూరు చేయాలి**

**–సిపిఎం జిల్లా నాయకులు ప్రవీణ్ కుమార్**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



రాష్ట్ర అత్యున్నత న్యాయ స్థానం ఇచ్చిన ఉత్తర్వులను అధికారులు అమలు చేసి, సిపిఎం కాలనీలో గుడిసెలను వేసుకున్న ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలను మంజూరు చేయాలని సిపిఎం జిల్లా నాయకులు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. హిందూపురం పట్టణ సమీపంలోని సిపిఎం ఆధ్వర్యంలో కొల్లకుంట సమీపంలో సొంతిల్లు లేని నిరుపేదలు ఇంటి స్థలాలు కేటాయించాలని భూ పోరాటం ద్వారా గుడిసెల ను ఏర్పాటు చేసుకున్నారు. ఆ స్థలాల్లో ఇంటి పట్టాలను మంజూరు చేయించాలని కోరుతూ వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలను చేయడంతో పాటు స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇంటి ముందు ఆందోళన చేసి బాలయ్య పిఎలకు సైతం సమస్యను వివరించారు. అయినప్పటికి సొంతిల్లు లేని వారికి అధికారులు ఇంటి పట్టాలను మంజూరు చేయలేదు. బుధవారం హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం తహ సిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ప్రవీణ్ కుమార్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణలు మాట్లాడుతూ, పట్టణంలోని అంబేద్కర్ నగర్, రహమత్ పురం, ఇందిరమ్మ కాలనీ, శాంతినగర్ తదితర ప్రాంతాలకు చెందిన నిలువ నీడ లేని నిరుపేదలు వారి సొంతింటి కలను నెరవేర్చాలని కోరుతూ నచివాలయాలు, రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. అయినప్పటికీ ఏ ఒక్కరికి జానెడు ఇంటి స్థలాన్ని మాత్రం ప్రభుత్వం కేటాయించలేదన్నారు. ప్రభుత్వం కేటాయించకపోవడంతో సిపిఎం ఆధ్వర్యంలో భూ పోరాటం చేసి కొల్లకుంట సమీపంలో ప్రభుత్వ భూమిలో దాదాపు 400 మంది వారి వద్ద ఉన్న బంగారాన్ని అమ్ముకుని, అది చాలక పోతే అప్పులు చేసి మరి గుడిసెలను వేసుకోవడం జరిగిందన్నారు. వేసుకున్న గుడిసెలకు పట్టాలు మంజూరు చేయాల్సిన అధికారులు ఇవ్వకుండా ఆ సమయంలో అర్థరాత్రి అని కూడా చూడకుండా పోలీసులను అడ్డుపెట్టుకుని గుడిసెలను కూల్చారన్నారు. దీంతో హైకోర్టును ఆశ్రయించగా న్యాయస్థానం ఆయా విషయాలను పరిశీలన చేసిన న్యాయస్థానం నాలుగు నెలల లోపల ఇంటి పట్టాలతో పాటు అ అందరికి ఇళ్లను ముంజూరు చేయాలని అధికారులకు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, అయితే ఇప్పటి వరకు హైకోర్టు ఉత్వర్వులను అధికారులు పాటించక పోవడం శోచనీయమన్నారు. అర్హత ఉన్న పేదలందరికీ ఇంటి స్థలం, ఇళ్లు మంజూరు చేసేంతవరకు పోరాటాల కొనసాగిస్తామన్నారు. అనంతర డిప్యూటీ తహసీల్దార్ హారతికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల స్థలాల పోరాట కమిటీ సభ్యులు జ్యోతి, సరస్వతి, సునీత, అంజలి, నా రాయణప్ప, నరసింహ, రామాంజనేయులు, పద్మక్క, రత్నమ్మ, శశికళ, గంగమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

## పేదవాడి ఇంటి కల సాకారం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ఎంపీ హరీష్ బాలయోగి**

**ప్రజాభూమి ప్రతినిధి అమలాపురం**



ప్రతీ పేదవాడి ఇంటి కల సాకారం చేయడమే తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ప్రభుత్వ లక్ష్యమని అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి అన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 ద్వారా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా లక్షల గృహ ప్రవేశాలతో లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేవని చెప్పారు. ఇందులో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 8869 గృహ ప్రవేశాలు జరిగాయన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన అందరికీ ఇళ్లు హామీ మేరకు 17 నెలల్లో ఈ మూడు లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేసినట్టు వివరించారు. అలాగే రూరల్ ఏరియాలలో సొంత గృహం కోసం ఎదురు చూస్తున్న వారికి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 945 గృహాలకు భూమి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**“మోదీ కల, చంద్రబాబు చిత్తశుద్ధి – పేదల ఇంటి కల సాకారం”**

**“ధర్మవరం చేనేత రంగానికి 40 కోట్లతో నూతన క్లస్టర్ –22 వేల మందికి ఉపాధి”..**

**మంత్రి సత్యకుమార్ యాదవ్**

**ప్రజా భూమి, ధర్మవరం**



పేదల గృహ కలలను సాకారం చేయాలన్న ప్రభుత్వ సంకల్పానికి మరో నిదర్శనంగా బుధవారం ధర్మవరం పట్టణంలోని సీఎన్‌బీ ఫంక్షన్ హాల్ సమీపంలోని శివాలయం వద్ద ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నిర్మించబడుతున్న బెనిఫిషరీ లెడ్ కన్స్ట్రక్షన్ (బి ఎల్ సి) గృహాలకు భూమి పూజా మరియు నూతనంగా నిర్మించిన గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తో కలసి లబ్ధిదారులకు గృహ పత్రాలను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భారీ స్థాయి గృహాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం పట్టణంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమం పేదల జీవితాల్లో వెలుగుని నింపింది. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ .. “ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఒక పేద కుటుంబం కూడా ఇల్లు లేకుండా ఉండకూడదు అనే మహత్తర లక్ష్యంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన ప్రారంభమైంది. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా దాదాపు నాలుగు కోట్ల ఇళ్లను పూర్తి చేశారు. రెండో విడతలో మరో మూడు కోట్ల ఇళ్లను నిర్మించాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ధర్మవరం పట్టణంలో పి ఎం ఏ వై (పి ఎల్ సి) కింద 945 గృహాలకు భూమి పూజ జరగగా, 19 మంది లబ్ధిదారులు ఇప్పటికే తమ ఇళ్లను నిర్మించుకున్నారు. ప్రతి లబ్ధిదారునికి కేంద్ర ప్రభుత్వం రూ.1,50,000 మరియు రాష్ట్ర ప్రభుత్వం రూ.1,00,000 అందజేస్తోంది. అదనంగా, బీసీ, ఎస్సీ లబ్ధిదారులకు రూ.50,000 మరియు ఎస్టీ లబ్ధిదారులకు రూ.75,000 అదనపు ఆర్థిక సాయం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోంది. లబ్ధిదారులు కూడా తమ సంపాదనలో కొంత భాగం కలిపి ఒక గౌరవప్రదమైన ఇల్లు నిర్మించుకుంటున్నారు,” అని తెలిపారు. అలాగే “2014 నుండి 2019 వరకు ఎన్డీఏ ప్రభుత్వం దాదాపు 11 లక్షల ఇళ్లు మంజూరు చేసింది. అందులో 3.5 లక్షల ఇళ్లు పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయగా, మిగతా ఇళ్లను వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఒక్కింటినీ పూర్తి చేయకుండా పునాదుల వరకే ఆపేసింది. కొన్నింటికి కేవలం రంగులు వేసి పేదలను మోసం చేసింది. అంతేకాకుండా దేశంలో ఎక్కడా లేని విధంగా 21.50 లక్షల ఇళ్లను కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు కేటాయిస్తే, అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ‘మాకు ఇళ్ల అవసరం లేదు’ అంటూ రెండు లక్షల ఇళ్లను తిరస్కరించారు. చేనేత రంగానికి పెద్ద బహుమతి %–% 40 కోట్లతో చేనేత క్లస్టర్‌కు క్లస్టర్ను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. “కేంద్ర ప్రభుత్వం ధర్మవరం పట్టణానికి 40 కోట్ల రూపాయలతో చేనేత క్లస్టర్‌ను మంజూరు చేసింది. గతంలో దీనికి తగిన స్థలం లభించక ఆలస్యం అయింది. కానీ పట్టణంలోనే ఈ క్లస్టర్ ఏర్పాటు చేస్తే 22,000 మందికి ఉపాధి కలుగుతుంది. ఇందుకోసం మార్కెట్ యార్డ్ స్థలాన్ని వినియోగించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చన్నాయుడు ని కోరాం. ఆయన సానుకూలంగా స్పందించారు. ఇప్పుడు పేపర్‌వర్క్ పూర్తయి, క్యాబినెట్ ఆమోదం పొందింది. కేంద్ర ప్రభుత్వం నుంచి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కూడా లభించింది. త్వరలో కొత్త కమిటీ వచ్చి స్థలాన్ని పరిశీలించి, నిర్మాణానికి మంజూరు ఇస్తుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా ఈ ప్రాజెక్ట్‌పై సమీక్షిస్తూ ‘ఈ క్లస్టర్ ఒక మోడల్‌గా ఉండాలి, డిజైన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ట్రైనింగ్, మార్కెటింగ్ సదుపాయాలు అన్ని బాగా ఉండేలా చూడాలి’ అని స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చారు,” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేష్, మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణమ్మ, డి.ఈ వెంకటేశు లు, ఏ.ఈ చిరంజీవి, హౌసింగ్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు కూటమి కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మంచిని చూడండి

**కులం, మతం, ప్రాంతం వద్దు**
**2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిల్లు**
**వచ్చే ఉగాది రోజున 5.90 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తాం**
**ఇల్లు లేని పేదల గుర్తింపు ప్రక్రియ డిసెంబర్ 1వ తేదీ నాటికి పూర్తి**
**ఇళ్ల నిర్మాణం నిమిత్తం ముస్లింలకు అదనంగా రూ. 50 వేలు**
**గత పాలకులు ఇళ్లను రద్దు చేశారు... బిల్లులు పెండింగ్ పెట్టారు**
**అన్నమయ్య జిల్లా, దేవగుడిపల్లె ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు**
**రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల గృహప్రవేశాలు... వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం**
**దేవగుడిపల్లిలో లబ్ధిదారులతో కలిసి సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి**

**ప్రజాభూమి ప్రతినిధి,రాయచోటి**



2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వచ్చే ఉగాది రోజున మరో 5.90 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తామని ప్రకటించారు. అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో బుధవారం జరిగిన సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్లను దేవగుడిపల్లె సభా ప్రాంగణం నుంచే వర్చువల్ గా ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి స్వయంగా ఇంటి తాళాలు అందజేశారు. సొంత స్థలాలున్న పలువురికి ఇళ్లు నిర్మించుకునేందుకు అనుమతి పత్రాలు అందజేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "మంగళవారం నాడు కనిగిరిలో ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభించాం. ఆ మరుసటి రోజే పేదలకు ఇళ్లు ఇవ్వడం ఆనందంగా ఉంది. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. ఇల్లంటే కేవలం నాలుగు గోడలు కాదు... ఒక కుటుంబానికి గౌరవం, సంతోషం, భద్రత, భరోసా. 1984లో ఎన్టీఆర్ దేశంలోనే మొదటిసారిగా పక్కా ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించడంతో అడుగడుగునా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయినా అధికారంలోకి వచ్చిన 17 నెలల్లో 3 లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేశాం. పీఎంఏవై బీఎల్సీ కింద 2,28,034 ఇళ్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద 65,292 ఇళ్లు, పీఎంఏవై జన్మన్ కింద 6,866 ఇళ్లు మొత్తం కలిపి 3,00,192 ఇళ్లు నిర్మించాం."అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**గత ప్రభుత్వం పేదల సొంతింటి కలను కూల్చేసింది**

'2014-2019 మధ్య రూ.16 వేల కోట్ల వ్యయంతో 8 లక్షల ఇళ్లు పూర్తి చేశాం. గత ప్రభుత్వం పేదల సొంతింటి కలను చిదిమేసింది. 4.73 లక్షల ఇళ్లు రద్దు చేయడమే కాకుండా... 2.73 లక్షల మంది లబ్ధిదారులకు చెల్లించాల్సిన రూ.900 కోట్లు బకాయిలు పెట్టింది. ఆ బకాయిలను చెల్లించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. గత పాలకులు గృహ నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేశారు. నివాస యోగ్యం కాని చోట్ల పేదలకు స్థలాలు ఇచ్చారు... ఇళ్లు నిర్మించకుండా వదిలేశారు. ఇళ్ల స్థలాల స్కీం పేరుతో స్కాం చేశారు. చదును చేసే పేరుతో అవినీతికి పాల్పడ్డారు. చివరకు ఇసుకలోనూ కోట్లు దోచుకున్నారు. ఐదేళ్లలో కేంద్రం డబ్బులిచ్చినా రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా అభివృద్ధిని అడ్డుకున్నారు. ఇది పేదల ప్రభుత్వం. పేదలకు న్యాయం చేయడం కోసం అనునిత్యం పని చేస్తున్నాం. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం ఇచ్చే డబ్బే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇస్తోంది. పట్టణ ప్రాంతాల్లో రూ.2.50 లక్షలు, గ్రామీణ ప్రాంతంలో రూ.2 లక్షలు ఆర్థిక సాయం చేస్తోంది. దీనికి అదనంగా ఎస్సీ, బీసీలకు రూ.50,000, ఎస్టీలకు రూ.75,000, పీవీటీజీలకు రూ.1,00,000 చొప్పున ఇస్తున్నాం. ఇకపై ముస్లింలకు కూడా రూ. 50 వేలు అదనంగా అందజేస్తాం. దాదాపు 6 లక్షల మంది ఇళ్లు కట్టుకునే స్థోమత లేక నిలిపేశారు. వీటిని పూర్తి చేసేందుకు మేం సహకరిస్తాం. ఈ నిర్ణయంతో 3.73 లక్షల మంది బీసీలకు, 1.57 ఎస్సీలకు, 46 వేల మంది ఎస్టీలకు, 22 వేల మంది గిరిజనులకు మేలు జరుగుతుంది. ఈ అదనపు సాయం వల్ల ప్రభుత్వానికి రూ.3,220 కోట్ల ఖర్చువుతుంది. ఇంటి నిర్మాణాలు చేపట్టడంతోపాటు... తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, రోడ్లు, గ్యాస్ కనెక్షన్, సోలార్ విద్యుత్, ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటాం."అని ముఖ్యమంత్రి తెలిపారు.

**అన్ని వర్గాలకు న్యాయం చేస్తాం**

"సుస్థిర ప్రభుత్వంతోనే సుపరిపాలన, అభివృద్ధి సాధ్యం. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామిక వేత్త తయారు కావాలి. డ్వాక్రా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారుచేస్తాం. రూ. 50 వేల కోట్ల బ్యాంకు రుణాలు తీసుకున్న పొదుపు మహిళలు సకాలంలో చెల్లిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంటిపైనే కరెంటు తయారు చేసుకునేలా సోలార్ ఏర్పాట్లు చేస్తాం. ఒకప్పుడు పొలంలో పంటలు పండేవి. ఇప్పుడు కరెంటు ఉత్పత్తి చేసే పరిస్థితి వచ్చింది. గత ప్రభుత్వం తాగునీటి పథకాలను కూడా నిర్వీర్యం చేసింది. జల్ జీవన్ మిషన్ ద్వారా కేంద్రం ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు ఇవ్వాలని నిర్ణయించింది. గత ప్రభుత్వం పులివెందులకు కూడా నీరివ్వలేదు. త్వరలో పులివెందులకూ తాగునీరు అందిస్తాం. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ అమలు చేశాం. మహిళలకు దీపం పథకం కింద ఉచితగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. అర్హులకు పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. రైతులకు మూడు విడతలుగా ఆర్థిక సాయం అందించేలా అన్నదాత సుఖీభవ పథకాన్నీ అమలు చేస్తున్నాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 మందిని ఉపాధ్యాయులుగా భర్తీ చేశాం. వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగం, పెట్టుబడులు అనే మాట వినపడలేదు. నాడు పారిశ్రామికవేత్తలు పారిపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 17 నెలల కాలంలో రూ. 10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఒప్పందాలను కుదుర్చుకున్నాం. విశాఖ సీఐఐ సదస్సులో మరో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకుంటాం. 20 లక్షల మందికి ఉద్యోగాల కల్పన హామీకి కట్టుబడి ఉన్నాం. ఐదేళ్లలో కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేకపోయారు. కూటమి ప్రభుత్వం రాగానే రూ.500 కోట్లు విడుదల చేసి రోడ్లన్నీ మరమ్మతులు చేస్తున్నాం. ప్రజలు కూడా తమ ఆలోచన విధానాన్ని మార్చుకోవాలి. కులం, మతం, ప్రాంతం అని చూడకుండా... మంచి చేసే వారిని ఆశీర్వదించాలి."అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**నదుల అనుసంధానంతో కరువుకు చెక్**

"నదుల అనుసంధానం నా జీవిత ఆశయం. గంగా-కావేరి అనుసంధానం జరిగితే దేశంలో కరువు అనే మాట వినపడదు. సాగునీటి ప్రాజెక్టులను నేను ఎన్నడూ నిర్లక్ష్యం చేయలేదు. కరువు రహిత రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తాం. ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో తాగు, సాగు నీటి కొరత లేకుండా అన్నిచర్యలు తీసుకుంటున్నాం. వెనిగల్లు ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండింది. మరో రూ.22 కోట్లు ఇస్తే మరిన్ని చెరువులకు నీరు అందే అవకాశం ఉండటంతో వెంటనే మంజూరు చేస్తున్నాం. వచ్చే ఏడాదికి శ్రీనివాసపురం రిజర్వాయర్ పూర్తి చేస్తాం. ఇక్కడ నుంచి చిత్తూరుకు హంద్రీనీవా నీరు మళ్లిస్తాం. అలాగే మొదటి ఫేజ్ లో నల్లమల సాగర్ ద్వారా వెలుగొండకు నీళ్లు తెస్తాం. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నాం. 2029 నాటికి స్వర్ణాంధ్ర సాకారం దిశగా అడుగులు వేస్తున్నాం."అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొలుసు పార్థసారథి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో పరమేశ్వరుడు కి అత్యంత ప్రీతిపాత్రమైనఉసిరి చెట్టు వద్ద వన సమారాధన నిర్వహించడం అదృష్టం.

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా**

**ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు**



పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలోని మచ్చా రాజు గారి పొలంలో నిర్వహించిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్యప్రభ రాజా బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పరమేశ్వరునికి అత్యంత ప్రీతిపాత్రమైన పవిత్ర కార్తీక మాసంలో ఉసిరి చెట్టు వద్ద వన సమారాధన నిర్వహించడం స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించడం ద్వారా భగవంతుని ఆశీస్సులు పొందడం మన అందరికీ ఒక అపూర్వమైన అదృష్టం అని అన్నారు.

# కోట రోడ్లు గుంతల మయం.. గుండెల్లో భయం!

**ప్రమాదకరంగా గ్రామీణ రహదారులు**
**రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు**
**పట్టించుకోని అధికారులు**
**తరచూ ప్రమాదాలతో ఆసుపత్రి పాలవుతున్న జనం**
**కోటలోని ఎక్స్‌ట్రా మార్ట్ సమీపంలో డేంజర్ జోన్ గా పంట కాలువ కల్వర్టర్**
**కోట గ్రామ పంచాయతీ వద్ద రోడ్డు క్రింద పగిలిన అండర్ డ్రైనేజీ పైపు లైన్**
**కోటలో కొక్కుపాడు రోడ్డు ఎస్.ఏ.ఎల్.సి చర్చి ముందు భారీ గుంతలు**
**నిద్రావస్థలో ఆర్ అండ్ బి ఇరిగేషన్, కోట గ్రామ పంచాయతీ**
**ప్రమాదంలో ప్రజల ప్రాణాలు పోతే ఎవరూ బాధ్యత వహించాలి**
**ఆగిపోయిన పల్ల మాల - తుపిలిపాలెం సెంట్రల్ గవర్నమెంట్ డబుల్ రోడ్డు నిర్మాణ పనులు**
**కోట ఆర్టీసీ నుండి క్రాస్ రోడ్డు వరకు పూర్తి కానీ రోడ్డు పనులు**
**ఆర్టీసీ నుండి గోపాల్ రెడ్డి విగ్రహం వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తి**
**గోపాల్ రెడ్డి విగ్రహం నుండి క్రాస్ రోడ్డు వరకు తారు రోడ్డు సింగల్ లేయర్**
**బిల్లులు లేక రోడ్డు నిర్మాణం ఆపేసిన కాంట్రాక్టర్**

**ప్రజాభూమి ప్రతినిధి - కోట**



తిరుపతి జిల్లా కోట మండలంలోని ప్రధాన రహదారులన్నీ గుంతలమయమై అధ్వానంగా మారాయి. దీంతో వాహన చోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం వర్షా కాలం కావడంతో ప్రయాణం మరింత ఇబ్బందికరంగా మారింది. కోటలోని గోపాల్ రెడ్డి విగ్రహం నుండి క్రాస్ రోడ్డు వరకు దాదా రాయి గుంట నుండి కొత్త పట్నం వరకు విద్యానగర్ నుండి గూడలి వరకు దాదా రాయి గుంట నుండి కోటమ్మ తల్లి దేవస్థానం వరకు ఉన్న ప్రధాన మార్గల్లో పరిస్థితి దారుణంగా ఉంది. అను నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటుండడం గమనార్హం. ఇకనైనా ప్రభుత్వ అధికారులు, పాలకులు పట్టించుకొని రోడ్డు బాగుచేయాలని గ్రామీణులు వేడుకుంటున్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలకు ఆయువు పట్టుగాలాంటి రహదారులు దారుణంగా మారాయి. ప్రధాన రహదారులు రాళ్లుతేలి, గుంతలమయమైపోయాయి. అత్యంత ప్రమాదకర పరిస్థితిల్లో వాహనదారులు ప్రయాణిస్తున్నారు.

**నరకానికి నకళ్లుగా మారిన పల్లె దారుల్లో ఒళ్లు హూనమవ్వాల్సిందే**

కోట మండలంలో ప్రదాన రహదారులన్నీ ఇదే పరిస్థితి. పట్టించుకొనే వారు లేక..బాగు చేసే పాలకులు చవిచూడక..రోడ్డు కష్టాలు కొనసాగక తప్పవని గ్రామీణుల్లో నైరాశ్యం నెలకొంది.

**ప్రధాన మార్గాలన్నీ గుంతలమయం**

కోట మండలంలోని ప్రధాన మార్గాలన్నీ గుంతలమయమైపోయాయి. కోట లోని ఎక్స్‌ట్రా మార్ట్ వద్ద నున్న పంట కాలువ కల్వటర్ డేంజర్ జోన్ లో ఉంది. కోట గ్రామ పంచాయతీ వద్ద నున్న అండ ర్ డ్రైనేజీ పైపు లైన్ పగిలి ప్రమాదకరం గా మారింది. విద్యానగర్ గాంధీ బొమ్మ నుండి నుంచి గూడలి వరకు దాదా రాయి గుంట నుండి కోటమ్మ తల్లి దేవస్థానం, దాదా రాయి గుంట నుండి కొత్త పట్నం వరక వెళ్లే రహ దారిలో సుమారు 20 గ్రామాలకు పైగా ఉన్నాయి. ఇవి మరమ్మతులకు నోచుకోక పూర్తిగా గుంతలు ఏర్పడి పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. పల్లమాల నుండి తుపిలి పాళెం వరకు సెంట్రల్ గవర్నమెంట్ డబుల్ రోడ్డు అపి వేయడంతో ఈ దుస్థితి నెలకొన్నాయి.



**రోడ్డును బాగు చేయించాలి. కోట పట్టణ ప్రజలు**

కోటలోని ఎక్స్‌ట్రా మార్ట్ వద్ద కొన్ని ప్రమాదాలు త్రుటిలో తప్పి పోయాయి. దాదా రాయి గుంట వద్ద ఎదురుగా వస్తున్న వాహనం కనపడకపో వడంతో వాహనాలు అదుపుతప్పి ముల్లపదలకి వెళ్లే పోయి త్రుటిలో ప్రమాదాలు తప్పాయి. ఇన్ని ప్రమాదాలు జరుగుతున్నా..నాయకులు, అధికారులు తెలిసి తెలియనట్లు వెళుతుండడం ఏంటో అర్థం కాలేదు. ఇకనైనా అధికారులు స్పందించి గుంతలు పూడ్చి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని కోట మండలం మరియు పట్టణ ప్రజలు వేడుకుంటున్నారు.

## పేద ప్రజల సొంతింటి కలను నిజం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం మూడు లక్షల ఇండ్లు పంపిణీ...

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా**

**ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు**



పేద ప్రజల సొంత ఇంటి కలను నిజం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం మూడు లక్షల ఇండ్లు పంపిణీ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించింది. కార్యక్రమంలో భాగంగా ప్రతిపాడులో ఎమ్మెల్యే సత్యప్రభ ఒక కుటుంబం గృహప్రవేశ వేడుకలో పాల్గొని, రిబ్బన్ కట్ చేసి, లబ్ధిదారులకు నూతన గృహాల తాళాలు అందజేశారు.

ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ప్రతి పేదవాడికీ సొంత ఇంటి కల ఉంటుందని ఆ కలను సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందని తెలిపారు. పేదల సంక్షేమం సామాజిక న్యాయం ఆర్థిక స్థిరత్వం అనే ప్రధాన లక్ష్యాలతో కూటమి ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు.

2019 నుండి 2024 వరకూ అధికారం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న వైస్సార్సీపీ ప్రభుత్వము పేదలకు ఇండ్లు పేరిట అవినీతికి పాల్పడిందన్నారు. 2014లో టిడిపి ప్రభుత్వం నిర్మించిన ఇండ్లు సైతం పేదలకు ఇవ్వకుండా ఎన్నో ఇబ్బందులు కలిగించింది అన్నారు.కూటమి ప్రభుత్వం పారదర్శకతతో, నిస్వార్థ సేవా ధోరణితో ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటోందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యువతలో నైపుణ్యాభి వృద్ధి పరిశ్రమలతో అనుసంధానం లక్ష్యం

**విద్యతో పాటు నైపుణ్య శిక్షణ భవిష్యత్‌కు బలమైన పునాది**
**- కలెక్టర్ కీర్తి చేకూరి**

**ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**



తూర్పుగోదావరి జిల్లా స్థాయిలో యువత కు నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగావకాశాల విస్తరణ దిశగా సమగ్ర చర్యలు చేపడుతున్నామని, అందులో భాగంగా మేధో మధనం నేపథ్యంలో సమావేశం నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన బ్రెయిన్‌స్టార్మింగ్ సెషన్ లో ఉపకులపతి ఎస్. ప్రసన్న, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి. మునిరత్నం నాయుడు, నైపుణ్య శిక్షణ, వికాస, ఇంటర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు, పాఠశాల విద్యాశాఖాధికారి, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ అకాడమిక్ విద్యతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ కలిపి అమలు చేసినప్పుడే యువతకు ఉద్యోగావకాశాలు పెరుగు తాయని తెలిపారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఒక స్కిల్ హబ్ ఏర్పాటు జరుగుతోందని, వీటి ద్వారా నిరుద్యోగ యువత కు శిక్షణ తరగతులు నిర్వహించి వారిలో నైపుణ్యం పెంచే విధంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. డిగ్రీ, పీజీ విద్యార్థులకు సాంకేతిక, భాషా, అకౌంటింగ్, టూరిజం, మొబైల్ యాప్ డెవలప్‌మెంట్, నర్సరీ మేనేజ్‌మెంట్ వంటి శిక్షణలు అందించే చొరవ చూపాలని పేర్కొన్నారు. రాజమహేంద్రవరం కేంద్రంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ స్థాపించబడిందని, దీని ద్వారా వన్ ఫ్యామిలీ వన్ ఇంట్రెప్రెనేర్ లక్ష్యంతో ఐదు జిల్లాల స్టార్టప్స్ ద్వారా ఆర్థిక, సాంకేతిక సహకారం అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 88 కంపెనీలతో ఎం ఓ యు లు చేసుకున్నామని వివరించారు.యువతలో ఉన్న గ్యాప్‌లను గుర్తించి అవసరమైన శిక్షణ అందిస్తే స్థానికంగా మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించవచ్చు అని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. సి ఎస్ ఆర్ విధానం లో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే క్రమంలో ఆయా కార్పొరేట్ సంస్థలతో సమన్వయం చేసుకోవాలన్నారు.

## గుడాలి గ్రామంలో ప్రభాకర్ దంపతులు తీవ్ర ఆందోళన

**ప్రజాభూమి ప్రతినిధి - కోట**



తిరుపతి జిల్లా గూడలి గ్రామంలో ఎస్.సి కాలని వద్ద ఆరూరు ప్రభాకర్ అనే వ్యకి గత కొన్ని సంవత్సరాలుగా తన సొంత ఇంటి స్థలం నందు సొంత ఇంటినీ నిర్మించుకుని నివాసం ఉంటున్నారు. కొంత మంది తమ ఇంటికి వెళ్లేందుకు దారి లేకుండా అద్దగించుకోవడం జరిగిందన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ..ఈ విషయమై కోట మండల తహసిల్దార్ కు, పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందనీ తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు అధికారుల సమాచారం మేరకు ఆక్రమణ దారులు అడ్డగించిన దారి 3 ఎకరాల 70 సెంట్లు గ్రామ కంఠం పరిధిలోకి వస్తుందని తెలియడంతో సంభందిత అధికారులు సంఘటనా చేరుకుని ఆక్రమణ దారులు ఏర్పాటు చేసిన సరిహద్దు రాళ్ళను తొలగించే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో ఇరువర్గాల వారికి వాగ్వాదం చోటు చేసుకోవడంతో అధికారుల సమస్యను సామరస్యంగా పరిష్కరించి సరిహద్దు రాళ్ళను తొలగించారు. విజయవాడలో ఉద్యోగం చేస్తూ కష్టపడి డబ్బులు సేకరించి కట్టుకున్న ఇంటికి దారి లేకుండా చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఊరంతా కలిసి కొంత మంది ప్రముఖులు దారిని అడ్డుకుని రాళ్ళు, చెత్త చెదారం, రాళ్లు వేసి ఇబ్బంది పెట్టుతున్నారని ఎవరైనా ఈ దారిలో వెళ్లే హక్కు లేదని దీన్ని అడ్డుకుంటే చంపేస్తామని వేదిరిస్తున్నారు. సర్వే నెంబర్ 174లో 3 ఎకరాల 70 సెంట్ల భూమి గ్రామ కంఠంలో ఉంది. అని ప్రభాకర్ ఆక్రోశం వ్యక్తం చేశారు. శ్రీను, సుజాతమ్మ, ఆమలూరు.చెంచయ్య, మంగమ్మలు మొదలైనవారు కలిసి బెదిరిరస్తున్నారు. మేము 100 నుండి 200 మంది ఉన్నాము. మిమ్మల్ని మీ ఇళ్ళు ఎక్కడ ఉంటుందో చూస్తాం అంటూ దుర్మార్గాలు చేస్తున్నారాని ఆవేదన చెందారు. ప్రభాకర్ భార్య, ఇద్దరు పిల్లలు, తండ్రి కలిసి భయ బ్రాంతులుకిలోనై రోజు బ్రతకాల్సి వస్తుంది అని బాధ పడుతున్నారు. ముఖ్యంగా 13 సంవత్సరాలుగా మెంటల్ డిసార్డర్‌తో బాధపడుతున్న కుమారుడికి రాయల్ ట్రీట్‌మెంట్ చేయించుకుంటున్నారని లక్షలు ఖర్చు చేసినా బెదిరింపులతో కుటుంబం భయంలో ఉందని పోలీస్ స్టేషన్‌లో పట్టించుకోవడం లేదని తెలియజేశారు. ఎంఆర్ఓ కింద 174 సెక్షన్‌లో ఫిర్యాదు చేశామని కానీ ఎలాంటి వేసిన చర్యలు లేవు అని తెలిపారు, ప్రభాకర్ మీడియాకు సమాచారం ఇవ్వడం జరిగింది తెలియజేశారు. ఎమ్మార్వో జోక్యం చేసుకొని విఆర్ఓ, కోట మండల పోలీసులు చొరవతో వేసిన రాళ్లు, తొలిగించారు. చెత్త, వెంటనే తీయిచడం జరిగిందిఅని తెలియజేశారు. ఎవ్వరైన ఈ ధారిని అడ్డగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం చెప్పడం జరిగింది తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు..

## మీ డబ్బు-మీ హక్కు' అవగాహన కార్యక్రమం

**తిరుపతి జిల్లాలో రూ.86.31 కోట్లు క్లెయిమ్ చేయని నిధులు**
**జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఎల్డీఎం గుంటూరు రవికుమార్**

**ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్**

లావాదేవీలు జరగని బ్యాంకు ఖాతాల్లో ఉన్న సొమ్మును తిరిగి పొందే అవకాశం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కల్పించింది. ఇందుకోసం 'మీ డబ్బు - మీ హక్కు' అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఈ నెల 14 వ తేదీన తిరుచానూరు నందు గల ఇండియన్ బ్యాంకు నందు నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలో ఇలాంటి 5,14,468 ఖాతాల్లో మొత్తం రూ.86.31 కోట్లు క్లెయిమ్ చేయని నిధులుగా ఉన్నట్లు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీ గుంటూరు రవి కుమార్ తెలిపారు. వీటిలో వ్యక్తిగత ఖాతాల్లో రూ.60.20 కోట్లు, వివిధ సంస్థలకు చెందిన 30,400 ఖాతాల్లో రూ.20.83 కోట్లు, అలాగే కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ శాఖల 5,764 ఖాతాల్లో రూ.5.28 కోట్ల నిల్వలు ఉన్నాయని వివరించారు. ఖాతాదారుల మరణం, చిరునామా మార్పు, లేదా నామినీ వివరాలు తప్పుగా ఉండటం వంటి కారణాలతో ఈ ఖాతాలు నిర్జీవంగా మారాయి. పదేళ్లకుపైగా లావాదేవీలు లేని ఖాతాల్లోని సొమ్మును తిరిగి ఇచ్చే ప్రక్రియను ఆర్‌బీఐ ప్రత్యేకంగా ప్రారంభించింది. ఖాతాదారులు లేదా వారి నామినీలు తమ సంబంధిత బ్యాంకు శాఖను సంప్రదించి, సరైన ధ్రువపత్రాలు సమర్పించి, ఈ-కేవైసీ పూర్తి చేయాలి. తద్వారా క్లెయిమ్ చేయని నిధులను తిరిగి పొందవచ్చని లీడ్ బ్యాంక్ మేనేజర్ తెలిపారు. ప్రతి అర్హుడు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, సొమ్మును తిరిగి పొందాలని జిల్లా లీడ్ బ్యాంక్ అధికారీ తెలిపారు

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కి ఘనస్వాగతం పలికిన బిజెపి నాయకులు

**ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి**



తిరుపతికి విచ్చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ స్థానిక రైల్వే స్టేషన్లో ఘనస్వాగతం పలికిన బిజెపి నాయకులు. బుధవారం తిరుపతి పర్యటనకి విచ్చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ను తిరుపతి రైల్వే స్టేషన్ నందు భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి స్వాగతం తెలియజేసి, అనంతరం శేష వస్త్రంతో సత్కరించడం జరిగింది.

## పోస్టర్లు ప్రారంభించిన జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి

**ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ కాకినాడ**



కాకినాడ జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు నవంబర్, 14 ,2025 అనే పోస్టర్స్ ఇనగ్రేషన్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి గారు మాట్లాడుతూ బాలలకు వారికి ఉన్న ప్రతి హక్కును వారు పొందేలా మనం అందరం కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు బాలల హక్కుల దినోత్సవానికి పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.హెచ్. లక్ష్మి డి సి పి ఓ సి.హెచ్. వెంకట్రావు పి ఓ ఐ సి శ్రీనివాస్ చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ (క్రాఫ్) డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ బి.కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ ఐడిఏ ఆధ్వర్యాన ప్రపంచ న్యుమోనియా దినోత్సవం

**ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ**



సాయి చెస్ట్ ఆసుపత్రి లో కాకినాడ ఐడిఏ సభ్యుల చే ప్రపంచ న్యుమోనియా దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రముఖ ఊపిరి తిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ శేషగిరిరావు చే న్యుమోనియా వ్యాధి గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. శ్వాశకోస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు . కాకినాడ ఐడిఏ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 12న ప్రపంచ న్యుమోనియా దినోత్సవాన్ని జరుపుకుంటారని?న్యుమోనియా గురించి ప్రజల్లో అవగాహన పెంచడం నివారించదగిన జాగ్రత్తలు చెప్పడం చేస్తారని తెలిపారు. న్యుమోనియాను నివారించడానికి ముఖ్యంగా?న్యుమోనియాకు వ్యతిరేకంగా టీకా తీసుకోవడం చేతులను తరచుగా సబ్బుతో కడుక్కోవడం పోషకాహారం తీసుకోవడం పొగతాగడం మానేయడం ?కాలుష్య కారకాలు విషపూరిత పొగలకు గురికాకుండా ఉండాలని సూచించారు. డాక్టర్ శేషగిరిరావు మాట్లాడుతూ న్యుమోనియా అనేది ఊపిరితిత్తులకు వచ్చే ఒక రకమైన ఇన్ఫెక్షన్ అని అన్నారు. ఇది ఊపిరితిత్తులలోని గాలి సంచులను ప్రభావితం చేస్తుందని?ఈ ఇన్ఫెక్షన్ కారణంగా గాలి సంచులు ద్రవంతో లేదా చీముతో నిండిపోతాయన్నారు. ఇది శ్వాస తీసుకోవడం లో చాలా ఇబ్బందిని కలిగిస్తోందని అన్నారు.